




www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక








Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..

హైదరాబాద్ | 16 సోమవారం | జూన్, 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 272

Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Medak, Nizamabad, Krishna, Guntur, Easrt Godavari, West Godavari, Prakasam, Nellore, Srikakulam, Vizianagaram, Visakhapatanam, Kurnool, Chittoor, Kadapa, and Anantapur


పక్షంలోగా
## స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్



2

గోదావరిలో నీటమునిగి
## ఐదుగురి మృతి



2

స్మార్ట్ సిటీ పేరుతో
## ఛీటింగ్
- రూ.2,700 కోట్ల మోసం
- 70 వేల మంది బాధితులు



2

పిలిస్తే బీజేపీలోకి
## చిరంజీవి
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి



2

తెలంగాణ
## మహిళలకు భారీ శుభవార్త



2

ప్రభుత్వ పాఠశాలల్లో
## డిజిటల్ బోధన
ఎన్జీవో సంస్థలతో విద్యాశాఖ ఒప్పందం



2


## ఉపరితల ద్రోణి ప్రభావం..
5
- తెలంగాణలో 5రోజులు వానలు



# హైదరాబాద్‌లో ఒలింపిక్స్

- మేటి క్రికెటర్ కుమారుడు ప్రముఖ జర్నలిస్టు రాజ్‌దీప్ సర్దేశాయ్ అంచనా
- ఇక్కడికి వచ్చిన ప్రతిసారీ దేశపు ఫ్యూచర్ సిటీగా మారుతుందనే నమ్మకముంది
- కీడా మౌలిక సదుపాయాలు, కావాల్సినంత ల్యాండ్ బ్యాంక్, పవర్‌ఫుల్ సర్వీస్ సెక్టార్,
- మల్టీ కల్చర్ ఒలింపిక్స్ 2036కు వేదికగా మారుస్తుంది
- రాజ్‌దీప్ సర్దేశాయ్ ఎవరో కాదు.. ప్రముఖ క్రికెటర్ దిలీప్ సర్దేశాయ్ కుమారుడు

2



**న్యూదిల్లీ-నవభూమిబ్యూరో**

ఒలింపిక్స్... 200 దేశాల ఆటగాళ్లు పాల్గొనే మహా క్రీడా సంగ్రామం.. క్రికెట్‌లోనో, ఫుట్‌బాల్‌లోనో ప్రపంచ కప్‌లు నిర్వహించవచ్చు.. కామన్వెల్త్ క్రీడలకో, ఆసియా గేమ్స్‌కో ఆతిథ్యం ఇవ్వొచ్చు. కానీ, ఒలింపిక్స్‌ను నిర్వహించడం అంటే చిన్న దేశాల బడ్జెట్ కూడా సరిపోదు. అందుకే ఈ గేమ్స్ ఏ దేశానికి పడితే ఆ దేశానికి ఇవ్వరు.. అంతెందుకు? ప్రపంచంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న చైనాకు 2008లో కాని ఒలింపిక్స్ భాగ్యం దక్కలేదు. ఇక మన దేశానికి అంటారా...? ఇప్పట్లో కష్టమే అనిచెప్పాలి. కొన్నాళ్లుగా చూస్తే కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం సైతం ఒలింపిక్స్ నిర్వహణ అనే మాటను పదేపదే చెబుతోంది. దీనికోసం పోటీ పడుతూ బిడ్ వేయాలని కూడా నిర్ణయించింది. ఈ లెక్కనచూస్తే ఒలింపిక్స్ నిర్వహణ భాగ్యం దగ్గర్లోనే ఉందని అనిపిస్తోంది.కాగా, 2028 ఒలింపిక్స్‌కు అమెరికాలోని లాస్ ఏంజెలెస్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఇందులోనే టి20 క్రికెట్‌ను కూడా తిరిగి ప్రవేశపెడుతున్నారు. 2032 ఒలింపిక్స్‌ను ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్ నగరం నిర్వహించనుంది. కనీసం 8 ఏళ్ల ముందే భవిష్యత్ ఒలింపిక్స్ నిర్వహణ అనేది ఖరారు అవుతుంది. 2036 ఒలింపిక్స్ ఎక్కడ? ఇక మిగిలింది.. 2036 ఒలింపిక్స్ ఎక్కడ అనే ప్రశ్న. దీనికోసం ఇప్పటికే ఇండియా (అహ్మదాబాద్), ఇండోనేసియా (నుసాంతరా), తుర్కియే (ఇస్తాంబుల్), చిలీ (శాంటియాగో) దేశాలు ఆతిథ్యానికి బిడ్‌లు సమర్పించాయి. ఒకవేళ మన బిడ్ నెగ్గితే అహ్మదాబాద్‌లో 2036 ఒలింపిక్స్ జరుగుతాయని భావించాలి. కానీ, ప్రముఖ జర్నలిస్టు రాజ్‌దీప్ సర్దేశాయ్ మాత్రం తన బెస్ట్ చాయిస్ హైదరాబాద్ అని అంటున్నారు. ఈ నగరానికి వచ్చిన ప్రతిసారీ భారత దేశపు ఫ్యూచర్ సిటీగా మారుతుందనే నమ్మకం కలుగుతోందని కొనియాడారు. క్రీడా మౌలిక సదుపాయాలు, కావాల్సినంత ల్యాండ్ బ్యాంక్,

# ఏపీకి కేంద్రం గుడ్ న్యూస్..

- ఏపీలో వారందరికీ వడ్డీలేని రుణాలు!
- ఏపీ సీఎం చంద్రబాబుతో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ భేటీ
- వివిధ వ్యవసాయ రంగాలపై కీలక చర్చలు
- పొగాకు రైతులకు ఊరట.. ?150 కోట్లు కేంద్రానికి విజ్ఞప్తి
- పొగాకు బోర్డు ద్వారా కొనుగోళ్లకు నిధుల కేటాయింపుపై దృష్టి
- వడ్డీలేని విద్యా రుణాల గడువు మరో 5 ఏళ్లు పెంపు
- పొగాకు రైతుల పిల్లలకు కేంద్రం తీపి కబురు

2



**అమరావతి-నవభూమి ప్రతినిధి**

కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ ఆంధ్రప్రదేశ్ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో సమావేశమయ్యారు. పొగాకు కొనుగోళ్లకు రూ.150 కోట్లు కేటాయించాలని చంద్రబాబు కోరారు. పామాయిల్ దిగుమతి సుంకం తగ్గింపుపై పునరాలోచన చేయాలని, ఆక్వా

# కూలిన వంతెన

- పుణెలో విషాదం: వంతెన కూలి నదిలో 7పర్యాటకులు
- ఇంద్రాయణి నదిపై ఉన్న పాత వంతెన ఒక్కసారిగా కుప్పకూలింది
- విరిగిన బ్రిడ్జి.. నదిలో బుసకొట్టిన ప్రాణాలు
- ఘటన సమయంలో వంతెనపై సుమారు 125 మంది పర్యాటకులు
- ఏడు మంది భక్తులు దుర్మరణం.. పలువురు గల్లంతు
- ఇప్పటివరకు ఆరుగురిని రక్షించిన రెస్క్యూ బృందాలు
- వరద ప్రవాహం సహాయక చర్యలకు అడ్డంకి
- భారీ వర్షాల వల్ల నదిలో నీటి స్థాయి ప్రమాదకరంగా పెరిగింది
- గాలింపు చర్యల్లో ఎన్డీఆర్ఎఫ్, ఫైర్ సిబ్బంది, స్థానికులు

2



**పుణె-నవభూమి బ్యూరో**

మహారాష్ట్రలోని పుణెలో ఇంద్రాయణి నదిపై ఉన్న పాత వంతెన కూలిపోవడంతో ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు మృతి చెందగా, ఆరుగురిని రక్షించారు. అనేక మంది మంది గల్లంతయ్యారు, వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వంతెనపై పరిమితికి మించి పర్యాటకులు ఉండటం, పాత వంతెన కావటం, భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహం పెరగడం ప్రమాదానికి కారణమని అధికారులు భావిస్తున్నారు.మహా రాష్ట్రలోని పుణెలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. నదిపై ఉన్న పాత వంతెన ఒక్కసారిగా కుప్పకూలటంతో.. దానిపై ఉన్న పర్యాటకులు నదిలో పడిపోయారు. ఈ ఘటనలో ఇద్దరు చనిపోగా, మరో ఆరుగురు గాయపడ్డారు. పలువురు గల్లంతు కాగా.. వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పుణెలోని మావల్ తాలూకా కుందమాల ప్రాంతంలో ఉన్న ఇంద్రాయణి నది వద్ద ఈ ప్రమాదం జరిగింది. ఇంద్రాయణి నది మీద ఏర్పాటు చేసిన పాత ఇనుప వంతెన ఆదివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో కూలిపోయింది. దీంతో వంతెన మీద ఉన్న పలువురు సందర్శకులు నదిలో పడిపోయారు.ఈ ప్రాంతానికి సందర్శకులు ఎక్కువగా వస్తుంటారు. అది కూడా వీకెండ్ కావటంతో ఆదివారం రద్దీ మరింత పెరిగింది. వంతెన కూలిపోయిన సమయంలో బ్రిడ్జి మీద 125 మంది వరకూ పర్యాటకులు ఉన్నట్లు తెలిసింది.దీనికి తోడు గత కొన్నిరోజులుగా ఈ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో ఇంద్రాయణి నదిలో వరద ప్రవాహం పెరిగింది. సహాయక చర్యలకు ఇది ఆటంకం కలిగిస్తున్నట్లు అధికారులు చెప్తున్నారు.మరోవైపు ఇంద్రాయణి నదిలో వరద ప్రవాహం అధికంగా ఉండటంతో 20 నుంచి 25 మంది పర్యాటకులు నదిలో కొట్టుకుపోయినట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకూ ఇద్దరు చనిపోయినట్లు అధికారులు తెలిపారు. గల్లంతైన వారి కోసం ముమ్మరంగా గాలిస్తున్నట్లు వెల్లడించారు.నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, ఫైర్ బ్రిగేడ్, పోలీసులు, స్థానికులు కలిసి గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకూ ఆరుగురిని రక్షించి.. చికిత్స కోసం ఆస్పత్రులకు తరలించారు. వంతెన శిథిలాల కింద, నీటి అడుగున 10-15 మంది వరకు చిక్కుకుని ఉండొచ్చని భావిస్తున్నారు. మరోవైపు వంతెన కూలిన ఘటనలో 32 మందికి గాయాలైనట్లు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ వెల్లడించారు. వీరిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు. ఘటనాస్థలిలో అత్యవసర బృందాలను ఏర్పాటు చేశామని.. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షి స్తున్నట్లు తెలిపారు. చనిపోయిన వారి కుటుంబా లకు ప్రగాఢ సానుభూతి తెలియజే శారు.మరోవైపు పాత వంతెన కావటం. పరిమితికి మించి పర్యాటకులు వంతెన మీదకు ఎక్కటంతోనే వంతెన కూలిపోయినట్లు భావిస్తు న్నారు. ఆదివారం కావటంతో సందర్శకుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు చెప్తున్నారు. వంతెన కూలిపోవటానికి గల కారణాలపై ఉన్నతాధికారులు కూడా దర్యాప్తు జరపనున్నట్లు తెలిసింది.

# ఆదిలాబాద్ డీసీసీబీ డైరెక్టర్ కిడ్నాప్!

- అర్ధరాత్రి ఆయన కారులోనే అపహరణ
- రూ.3 కోట్లు డిమాండ్ చేసిన కిడ్నాపర్లు
- తూప్రాన్ వద్ద తప్పించుకున్న హరీశ్
- నిర్మల్ జిల్లాలో తీవ్ర కలకలం



**మామడ-నవభూమి:** బీఆర్ఎస్ నేత, ఆదిలాబాద్ జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్(డీసీసీబీ) చిక్యాల హరీశ్ కుమార్‌ను నలుగురు వ్యక్తులు కిడ్నాప్ చేశారు. ఆదివారం తెల్లవారు జామున రెండు గంటల సమయంలో నిర్మల్ జిల్లా మామడ మండలం పొన్కల్‌లో ఈ ఘటన జరిగింది. హరీశ్ కుమార్ నిర్మల్ జిల్లా మామడ మాజీ ఎంపీపీ కూడా. హరీశ్ కుమార్ వద్ద గతంలో కారు డ్రైవర్‌గా పనిచేసిన వ్యక్తే ఈ కిడ్నాపకు సూత్రధారిగా అనుమానిస్తున్నారు. హైదరాబాద్ నుంచి పిలుపించుకున్న మరో ముగ్గురు వ్యక్తులతో కలిసి ఆ వ్యక్తి.. హరీశ్‌కుమార్ నివాసానికి వెళ్లి నిద్రపోతున్న ఆయననులేపి, బెదిరించి బలవంతంగా అతని కారులోనే ఎక్కించుకుని హైదరాబాద్ వైపు తీసుకెళ్లారు.

ఈ సమయంలో వారు రూ.3 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో హరీశ్ కుమార్ తన సన్నిహితులకు ఫోన్ చేసి కొంత నగదు కావాలని కోరినట్లు సమాచారం. అయితే, హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు తూప్రాన్ టోల్ ప్లాజా వద్ద ఆగిన సమయంలో హరీశ్ కుమార్ చాకచక్యంగా కిడ్నాపర్ల చెర నుంచి తప్పించుకున్నారు. అక్కడి నుంచి నేరుగా తూప్రాన్ పోలీసస్టేషన్ వెళ్లి జరిగిన ఘటన గురించి పోలీసులకు తెలిపారు. కాగా, ఈ ఘటన నిర్మల్ జిల్లాలో తీవ్ర కలకలం రేపుతోంది. కిడ్నాప్ జరిగిన మాట నిజమేనని తాను ప్రస్తుతం క్షేమంగా ఉన్నానని, ఎవరూ ఆందోళన చెందవద్దని హరీశ్ కుమార్ తమ సన్నిహితులకు ఫోన్ చేసి చెప్పారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని మామడ ఎస్సై అశోక్ తెలిపారు.

## మరో హెలికాప్టర్ ప్రమాదం
5
ఏడుగురి ప్రాణాలు బలి

# తెలంగాణలో టీడీపీ గొంతుక





- తెలంగాణలో టీడీపీ విస్తరణకు చంద్రబాబు యత్నాలు
- తెలంగాణాలో టీడీపీ తన రాజకీయ వాటాను తేల్చుకునే ప్రయత్నం
- తెలంగాణాలో టీడీపీకి పట్టుంది..కేడర్ అలాగే ఉన్నారు
- ఉమ్మడి ఖమ్మం,వరంగల్,నల్లగొండ జిల్లాల్లో గట్టి పట్టు
- రాజకీయ సంక్షోభం టీడీపీ అనివార్యతకు సూచన

2

**హైదరాబాద్-నవభూమి బ్యూరో**

తెలంగాణాలో టీడీపీ బిగ్ సౌండ్... సై అంటున్న చంద్రబాబు ! తెలుగుదేశం పార్టీ తన రాజకీయ విస్తరణను మరింతగా పెంచుకునే ప్రయత్నం చేస్తోందా అంటే అవును అనే జవాబు వస్తోంది. తెలుగుదేశం పార్టీ తన రాజకీయ విస్తరణను మరింతగా పెంచుకునే ప్రయత్నం చేస్తోందా అంటే అవును అనే జవాబు వస్తోంది. తెలంగాణాలో తెలుగుదేశం పార్టీ తన రాజకీయ వాటాను తేల్చుకోవాలని చూస్తోంది. నిజానికి తెలుగుదేశం పార్టీ పుట్టిందే తెలంగాణా గడ్డ మీద. అక్కడ నుంచే ఇంతింతై వటుడింతై అన్నట్లుగా పార్టీ పెరిగింది, ఎదిగింది. జాతీయ స్థాయిలో కూడా తన ఉనికిని బలంగా చాటుకుంది. అలాంటి తెలుగుదేశం పార్టీ కొన్ని రాజకీయ ప్రాంతీయ సమీకరణల వల్ల తెలంగాణా రాజకీయ తెర మీద కొంతకాలం నుంచి దూరంగా ఉంటోంది. అంత మాత్రం చేత తెలుగుదేశం ఆశలు తీరిపోయాయని అర్థం కాదు అని అంటున్నారు. ఈ రోజుకు చూస్తే కూడా తెలంగాణాలో టీడీపీకి పట్టు ఉంది. బలమైన నాయకులు లేకపోవచ్చు కానీ క్యాడర్ ఇంకా చాలా చోట్ల ఉన్నారు. ముఖ్యంగా చూస్తే కొన్ని కీలక జిల్లాలలో టీడీపీకి బలం ఉంది. అలా సంస్థాగతంగా వేళ్ళూనుకున్న టీడీపీని ఉమ్మడి ఏపీ విభజన కొంత ఇబ్బంది పెట్టింది అని చెప్పాల్సి ఉంది. అయినా సరే 2014 ఎన్నికల్లో చూస్తే కనుక టీడీపీ మొత్తం అసెంబ్లీలో 119 సీట్లకు గానూ 19 సీట్లను గెలుచుకుంది. ఇది చాలా పెద్ద నంబర్ కిందనే లెక్క. టోటల్ అసెంబ్లీలో 15 శాతం కంటే ఎక్కువ అని కూడా చెప్పాలి. అయితే 2018 నాటికి టీడీపీ బలం బాగా తగ్గింది. ఆ తరువాత టీడీపీ ఏపీలో కూడా ఓటమి పాలు కావడం జగన్ ఏపీలో అధికారంలోకి రావడం చంద్రబాబు మీద టీడీపీ మీద ఆయన తన రాజకీయ వ్యూహాలను బలంగా అమలు చేయడంతో వాటిని తట్టుకునే క్రమంలో టీడీపీ పూర్తి స్థాయిలో ఏపీ మీదనే దృష్టి సారించాల్సిన అనివార్య పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ కారణం చేతనే 2023లో తెలంగాణాలో జరిగిన ఎన్నికల్లో టీడీపీ పోటీ చేయలేక దూరంగా ఉండిపోయింది. అయితే 2024లో ఏపీలో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. ఏడాది

# నేడు కేటీఆర్ విచారణ



- తెలంగాణలో సంచలనం రేపిన ఫార్ములా ఈ రేసింగ్ కేసులో కీలక మలుపు
- నేడు ఏసీబీ విచారణకు హాజరు కానున్న కేటీఆర్
- జనవరి 9న ఇదే కేసులో కేటీఆర్‌ను విచారించిన ఏసీబీ

2

**హైదరాబాద్-నవభూమి బ్యూరో**


తెలంగాణలో సంచలనం రేపిన ఫార్ములా ఈ రేసింగ్ కేసులో కీలక మలుపు చోటు చేసుకోబోతుంది. ఈ కేసుకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే.తారక రామారావు (కేటీఆర్) ఈరోజు (జూన్ 15) ఏసీబీ విచారణకు హాజరు కాబోతున్నారు. ఉదయం 9 గంటలకు ఆయన తెలంగాణ భవన్‌కు చేరుకొని.. అక్కడి నుంచి 10 గంటలకు ఏసీబీ కార్యాలయానికి వెళ్లనున్నారు. ఓ వైపు కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో హాజరవ్వగా.. కేటీఆర్ ఈ కార్ రేస్ కేసు విషయంలో విచారణకు హాజరు అవుతుండడం తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారుతోంది.

ఈ కేసులో మొదటిసారిగా ఈ ఏడాది జనవరి 9న కేటీఆర్‌ను ఏసీబీ అధికారులు సుమారు ఆరున్నర గంటలపాటు ప్రశ్నించారు. అనంతరం మే 26న మరోసారి నోటీసులు ఇచ్చారు. అయితే అప్పటికి కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉండటంతో ఆయన హాజరు కాలేకపోయారు. దాంతో విచారణకు విదేశీ పర్యటన తర్వాత హాజరవుతానని తెలియజేయగా.. ఇప్పుడు మూడోసారి విచారణకు పిలుస్తూ నోటీసులు జారీ చేశారు.

**ఏసీబీ ప్రశ్నించనున్న కీలక అంశాలు..**

ఫార్ములా ఈ రేసుకు కేబినెట్ అనుమతి లేకుండానే

## నవ వార్త



## ఎల్బీనగర్‌లో దారుణం.. ఇద్దరు సజీవ దహనం..



**హైదరాబాద్-నవభూమి:**ఎల్బీనగర్ లో దారుణంజరిగింది. విద్యుత్ తీగలు తెగిపడి ఫుట్‌పాత్‌పై నిద్రపోతున్న ఇద్దరు అక్కడికక్కడే సజీవ దహనంఅయ్యారు. 11కేవీ విద్యుత్ తీగలు తెగిపడడంతో ఈ ప్రమాదం జరిగింది. ఆ సమయంలో ఓ ఆలయం వద్ద నిద్రపోతున్న ఇద్దరిపై కరెంట్ తీగలు పడ్డాయి. మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులు, విద్యుత్ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన ప్రదేశానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఓ వీధి కుక్క సయితం మృతి చెందింది. జరిగిన ప్రమాదానికి సంబంధించి విద్యుత్ అధికారులు ఎలక్ట్రికల్ లైన్‌ను పరిశీలిస్తున్నారు. ఆ సమయంలో విద్యుత్ అధికారులు కరెంట్ నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. హై టెన్షన్ కరెంట్ వైర్ బీడింగ్ తెగిపోవడంతో ఘటన జరిగినట్లు ప్రాథమిక సమాచారం. ఫుట్‌పాత్‌పై పడుకున్న వ్యక్తుల వివరాలు తెలియాల్సి ఉంది. వారు బిక్షాటన చేసుకునే వారిగా తెలియవచ్చింది. ఇద్దరి మృత దేహాలు పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించిన ఎల్బీనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పిలిస్తే బీజేపీలోకి చిరంజీవి..

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలనం!

**హైదరాబాద్-నవభూమి:** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బిజెపి ఆహ్వానిస్తే చిరంజీవి పార్టీలోకి వస్తారంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ లో వ్యాఖ్యానించారు బిజెపిలోకి ఎవరైనా వస్తారంటే పిలిచేందుకు తాము కూడా సిద్ధంగా ఉన్నామని ఆయన వ్యాఖ్యలు చేశారు. తన మాట కాదనకుండా పిలవగానే చిరంజీవి వస్తారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. చిరంజీవిపై కిషన్ రెడ్డి వ్యాఖ్యలు బిజెపికి అనేకమంది సినీ ప్రముఖులకు సంబంధాలున్నాయని బిజెపిలో చేరిన ఎంతోమంది సినీ ప్రముఖులు మంత్రులు కూడా అయ్యారని కొంతమంది పార్టీకోసం ప్రచారం చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఇక తాజాగా కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రెండు తెలుగు రాష్ట్రాలలో ఆసక్తికర చర్చకు కారణంగా మారాయి.ఇక తెలంగాణ రాష్ట్ర రాజకీయాలపై మాట్లాడిన ఆయన రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ను టార్గెట్ చేసిన కిషన్ రెడ్డి బిజెపిలో తర్వాత అధ్యక్షుడు ఎవరో బీఆర్ఎస్ వాళ్ళు చెప్పగలరా అంటూ ప్రశ్నించిన కిషన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో తర్వాత అధ్యక్షుడు ఎవరో అందరికీ తెలుసు అంటూ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో డైనింగ్ టేబుల్ నిర్ణయాలు ఉంటాయని, కానీ బిజెపిలో ఆ విధంగా ఉండవని ఆయన వెల్లడించారు. బిజెపి అధ్యక్ష పదవికి పోటీ చేయాలంటే రెండుసార్లు క్రియాశీల సభ్యులుగా ఉండాలని పేర్కొన్నారు. రాజకీయాలపై అనేకమార్లు తేల్చి చెప్పిన చిరంజీవి ఈటెల రాజేందర్ ఎమ్మెల్యేగా, ఎంపీగా గెలిచారని అందువల్ల ఆయనకు నిబంధన వర్తించదని స్పష్టం చేశారు. ఇక తెలంగాణ రాష్ట్రంలో అనేక అంశాల పైన మాట్లాడిన ఆయన చిరంజీవి బిజెపిలోకి వస్తాడని చేసిన వ్యాఖ్యలు మాత్రం పెను దుమారాన్ని సృష్టించాయి. అయితే ఇప్పటికే అనేకమార్లు చిరంజీవిని రాజకీయాల్లోకి తీసుకురావాలని పలు ప్రముఖ రాజకీయ నేతలు ప్రస్తావన తెచ్చినప్పటికీ చిరంజీవి తనకు అటువంటి ఆలోచన లేదని తేల్చి చెప్పారు. 2 గతంలోనూ చిరంజీవి రాజకీయాలపై చర్చ అయినప్పటికీ మళ్లీ చిరంజీవిని రాజకీయాల్లోకి ఆహ్వానిస్తూ ప్రకటనలు రావడం రాజకీయ వర్గాలలో చర్చనీయాంశంగా మారింది. గతంలో జగన్ చిరంజీవిని తన ఇంటికి పిలిచి, భోజనం స్వయంగా వడ్డించి ఆతిథ్యం ఇచ్చిన తర్వాత ఆయనకు రాజ్యసభ సీట్ ఇస్తున్నట్టుగా పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. కానీ చిరంజీవి అటువంటిదేమీ లేదని తేల్చి చెప్పారు. ఇక బిజెపి నుంచి కూడా రాజ్యసభ సీటు ఇస్తారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. %ూశ్రీంశీ =ఝుం% తెలంగాణ మహిళలకు భారీ శుభవార్త! త్వరలోనే వాళ్ళ ఖాతాల్లో డబ్బులు! చిరంజీవి బీజేపీలోకి పిలిస్తే వస్తారన్న కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందిస్తారా? ఇప్పుడు కిషన్ రెడ్డి బిజెపిలోకి తాను పిలిస్తే చిరంజీవి వస్తారని చెబుతున్నారు. కానీ చిరంజీవి రాజకీయాల పట్ల ఆసక్తిని ఏమాత్రం కనబరచడం లేదు. ఏది ఏమైనా ఎవరికి వారు చిరంజీవి రాజకీయాల పైన అప్పుడప్పుడు కాస్త మసాలా యాడ్ చేయడం మాత్రం ప్రధానంగా కనిపిస్తుంది. తాజాగా కిషన్ రెడ్డి వ్యాఖ్యలతో చిరంజీవి ఏమంటారు అనేది వేచి చూడాల్సిందే.

## నేడు కేటీఆర్ విచారణ

**(1వపేజీ తరువాయి)**నిధుల విడుదల సచివాలయ బిజినెస్ రూల్స్ ఉల్లంఘనప్రభుత్వ నిధులను డైవర్ట్ చేసిన ఆరోపణలుపలు కంపెనీలతో నిబంధనలకు విరుద్ధంగా ఒప్పందాలు, అడ్వాన్స్ చెల్లింపులపై కూడా అడిగే అవకాశముందని సమాచారం.
ఇక ఇప్పటికే ఈ కేసులో పలువురు అధికారులను ఏసీబీ విచారించింది. వారిలో మాజీ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డి ఉన్నారు. అలాగే ఫార్ములా ఈ-ఆపరేషన్స్ సంస్థ ప్రతినిధులను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రశ్నించారు. కేటీఆర్ విచారణకు హాజరవుతుండటంతో బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఏసీబీ కార్యాలయం వద్దకు చేరుకునే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు ముందస్తుగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ కు కు సైతం నిబంధనలు విధించి.. ఏసీబీ కార్యాలయం పరిసరాల్లో సీసీ టీవీలతో పర్యవేక్షణను పెంచారు.మరోవైపు కేటీఆర్ విచారణ అనంతరం ఏసీబీ ఈ కేసులో చార్జిషీట్ దాఖలు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే అధికారులు సేకరించిన ఆధారాలు, ఫైళ్ల ఆధారంగా కేసును సమగ్రంగా సిద్ధం చేస్తున్నారు. ఈ విచారణతో దర్యాప్తు చివరి దశలోకి అడుగుపెట్టనుంది.

## ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ బోధన..

**హైదరాబాద్-నవభూమి:**జూన్ 12 నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు పున: ప్రారంభం అయ్యాయి. ఈ మేరకు విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ పలు సంచలన నిర్ణయాలు తీసుకుంటోంది. ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్ కేజీ, యూకేజీ, ప్రీ ప్రైమరీ క్లాసులు ప్రారంభించింది. ఈ విద్యా సంవత్సరం నుంచే ఈ విధానం అమలు కానుంది. అంతేకాక తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది కొత్తగా 571 పాఠశాలలు నిర్మించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.అయితే తాజాగా మరో సంచలన ఒప్పందం చేసుకుంది రాష్ట్ర ప్రభుత్వం. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధనా సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో విశేష సేవలు అందిస్తున్న వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన 6 ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో ఇకనుంచి అధునాతన ఎడ్ టెక్?సదుపాయాలు అందనున్నాయి.ఈ మేరకు వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న స్వచ్ఛంద సంస్థలతో రాష్ట్ర విద్యా శాఖ అధికారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో అవగాహన ఒప్పందాలు చేసుకున్నారు. రోహిణి నందన్ నీలేకని నేతృత్వంలోని ఎక్ స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్‌పాండే అధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్‌దార్‌నిర్వహిస్తున్న పైజమ్ పౌండేషన్, సఫీనా హుస్సేన్ అధ్వర్యంలోని ఎడ్యుకేట్ గర్ల్స్ లాంటి పేరొందిన సంస్థలతో విద్యా శాఖ ఒప్పందం కుదుర్చుకుంది.

## అమ్మఒడి రూ. 26 వేల కోట్లు ఎగ్గొట్టిన జగన్

**అమరావతి-నవభూమి::** జగన్ లక్షలాది మంది విద్యార్థులకు అమ్మ ఒడి పథకం నిధులు రూ.26వేల కోట్లు ఎగనామం పెట్టారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి విమర్శించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం నిజాయితీగా ఇచ్చిన హామీ ప్రకారం ఒక ఇంట్లో ఎంత మంది పిల్లలు బడికి వెళుతుంటే వారందరికీ తల్లికి వందనం నిధులు తల్లుల ఖాతాలో జమ చేస్తుంటే వైసీపీ నాయకులు అసత్య ప్రచారం చేస్తూ, ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు.

## తెలంగాణ మహిళలకు భారీ శుభవార్త



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను వేగంగా అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, సర్పంచ్ ఎన్నికలకు ముందే మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం అందించే కీలక పథకాన్ని ప్రారంభించేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇది ప్రభుత్వ ప్రధాన హామీలలో ఒకటైన మహాలక్ష్మి పథకంలో భాగంగా రాబోయే ఉప పథకం. ఈ నిర్ణయం రాష్ట్రంలోని లక్షలాది మంది మహిళలకు గణనీయమైన ఆర్థిక భరోసాను కల్పించడంతో పాటు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి అదనపు బలాన్ని చేకూర్చనుంది.మహాలక్ష్మి పథకం విస్తరణ..
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తమ ఆరు గ్యారెంటీలను అమలు చేయడం ప్రారంభించింది. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ( 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్) వంటి పథకాలు అమల్లో ఉన్నాయి. ఇందిరమ్మ ఇళ్ల పథకం కూడా ప్రారంభమై.. పలువురు లబ్ధిదారులకు మొదటి విడత నిధులు క్ఙూడా అందాయి. ఇప్పుడు మహిళలకు ఆర్థిక సాయం కింద నెలకు రూ.2,500 అందించే పథకం అమలుపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ పథకం ద్వారా అర్హులైన మహిళలకు సంవత్సరానికి రూ.30,000 వారి బ్యాంకు ఖాతాల్లో జమ కానున్నాయి.
ఈ పథకానికి సంబంధించిన విధివిధానాలను అధికారులు ముమ్మరంగా రూపొందిస్తున్నారు. 55 ఏళ్ల లోపు మహిళలను ప్రధాన లబ్ధిదారులుగా ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. తెల్ల రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకుని, ప్రభుత్వ పింఛను (వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పింఛను వంటివి) పొందని కుటుంబాల్లోని మహిళలకే ఈ సహాయం అందించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇది ప్రభుత్వ హామీల అమలులో పారదర్శకతను, సామాజిక న్యాయాన్ని పాటిస్తుందని స్పష్టం చేస్తుంది. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గతంలో పలు సందర్భాల్లో ముఖ్యమంత్రి త్వరలోనే మహిళలకు ఈ తీపి కబురు తెలియజేస్తారని పేర్కొన్నారు.. ఇది మహిళల్లో ఈ పథకంపై ఆశలను పెంచింది.

**స్థానిక ఎన్నికల వ్యూహం..**

మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం పథకం అమలు స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు జరగడం వెనుక బలమైన రాజకీయ వ్యూహం ఉంది. జూలై నెలాఖరున సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల కాబోతుందని.. ఈ అంశంపై క్యాబినెట్‌లో చర్చించి ఎన్నికల తేదీపై స్పష్టత ఇస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తొలుత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, ఆ తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈలోపే మహిళలకు ఆర్థిక భరోసా కింద డబ్బులను జమ చేయడం ద్వారా, ప్రభుత్వం ఎన్నికల హామీలను నిలబెట్టుకుంటుందని ప్రజలకు స్పష్టమైన సందేశం ఇవ్వాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం రైతులకు రైతు భరోసా నిధులు జమ చేసే పనిలో ప్రభుత్వం నిమగ్నమై ఉంది. రెండు మూడు రోజుల్లో దీనికి సంబంధించి స్పష్టత వచ్చే అవకాశం ఉందని, వానాకాలం సీజన్‌కు సంబంధించి రైతు భరోసా నిధులు ఈ నెలాఖరులోగా జమ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఈ రెండు ముఖ్యమైన పథకాలను స్థానిక ఎన్నికలకు ముందే అమలు చేయడం ద్వారా.. కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయిలో తన పట్టును మరింత బలోపేతం చేసుకోవాలని, ప్రజల్లో తమపై విశ్వాసాన్ని పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎన్నికల హామీలను నెరవేర్చడం ద్వారా ప్రజల మద్దతును కూడగట్టుకుని, గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు తమ ప్రభావాన్ని విస్తరించాలని కాంగ్రెస్ నాయకత్వం ప్రయత్నిస్తోంది.

## స్మార్ట్ సిటీ పేరుతో రూ.2,700 కోట్ల మోసం..70 వేల మంది బాధితులు



**అహ్మదాబాద్-నవభూమి:** ఇద్దరు వ్యక్తులు కలిసి ఒకటి కాదు రెండు కాదు, ఏకంగా రూ.2,676 కోట్ల మేర స్కాం చేశారు. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా దాదాపు 70,000 మందిని మోసం చేశారు. సుభాష్ బిజారిణియా, రణవీర్ బిజారిణియా అనే ఇద్దరు సోదరులు గుజరాత్‌లో అభివృద్ధి చెందుతున్న ప్రతిష్టాత్మక ధోలేరా స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్ పేరుతో అనేక మంది నుంచి రూ.2,676 కోట్ల మేరకు నిధులను వసూలు చేసినట్టు తెలుస్తోంది. ఇది గృహ నిర్మాణం పేరుతో నిర్వహించబడిన మోసంగా వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

**మోసపు పద్ధతులు**

సుభాష్ బిజారిణియా, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగి, 2014లో ధోలా సిటీలో భూమి కొనుగోలు చేశారు. తరువాత, ఆయన సోదరుడు రణవీర్ బిజారిణియా కూడా అదే ప్రాంతంలో భూమి కొన్నారు. 2021లో ఈ ఇద్దరు కలిసి అనే కంపెనీని అహ్మదాబాద్‌లో నమోదు చేసుకున్నారు. ఈ కంపెనీ ధోలా స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లో 1300 భాగంగా ఉందని, దాన్ని ప్రపంచ స్థాయి నగరంగా అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు.

**కోట్లలో దందా**

ఆ క్రమంలో వారు పెట్టుబడిదారులకు భూములు, ఫ్లాట్లు కొనుగోలు చేసిన వారికి ల్యాప్‌టాప్‌లు, బైక్‌లు, కార్ల వంటి రివార్డులు, కమిషన్లు వస్తాయని పేర్కొన్నారు. వారు పెట్టుబడిదారులను మరింత ప్రోత్సహించడానికి ప్రత్యేక ఐడీల ద్వారా రిఫరల్ స్కీమ్‌లను కూడా అమలు చేశారు. ఈ మోసంలో సలీమ్ ఖాన్, సమీర్, దతార్ సింగ్, రక్షపాల్, ఓంపాల్, సంవర్మాల్ వంటి వ్యక్తులు కూడా కీలక పాత్ర పోషించారు. వీరు రాజస్థాన్‌లో వేలాది మంది ఏజెంట్లను నియమించి రూ.1,500 కోట్ల వరకు తీసుకున్నట్లు తెలుస్తోంది.
వారు సేకరించిన నిధులతో 1,300 బిగ్హా భూమి, గోవాలో 25 రిసార్టులు, రాజస్థాన్‌లో గ్రానైట్, మార్బుల్ మైన్లు, జైపూర్‌లో హోటల్, అహ్మదాబాద్‌లో ఫ్లాట్లు, ఆడీ, బీఎండబ్ల్యూ వంటి విలాసవంతమైన కార్లను కొనుగోలు చేశారు. మిగతా నిధులను 27 షెల్ కంపెనీలకు బదిలీ చేశారు. విషయం తెలిసిన రాజస్థాన్ పోలీసుల దాదాపు 100 కేసులు నమోదు చేశారు. ఈ కేసులపై విచారణ కొనసాగుతోంది. ఇటీవల, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ 24 చోట్ల దాడులు నిర్వహించి, రూ.2.03 కోట్ల నగదు స్వాధీనం చేసుకుంది. 10 బ్యాంక్ ఖాతాలను ఫ్రీజ్ చేసింది. కంపెనీ డైరెక్టర్లు సుభాష్, రణవీర్ బిజారిణియాలను అరెస్టు చేశారు.

**పెట్టుబడిదారుల భవిష్యత్తు**

రాజస్థాన్ పోలీసులు అధికారులు ఈ మోసంలో నష్టపోయిన పెట్టుబడిదారులకు న్యాయం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. బడ్స్‌యాక్ట్ 2019 ప్రకారం, కంపెనీ ఆస్తులను సీజ్ చేసి, పెట్టుబడిదారులకు తిరిగి చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని భావిస్తున్నారు.

## గోదావరిలో నీటమునిగి ఐదుగురి మృతి

- ◆ పుణ్యస్నానానికి వెళ్లి ఐదుగురు యువకులు గోదావరిలో మునిగి మృతి
- ◆ మృతులంతా హైదరాబాద్ చింతల్‌కు చెందిన ఒకే కుటుంబ సభ్యులు
- ◆ నీటి లోతుపై అవగాహన లేకపోవడమే ప్రమాదానికి కారణం
- ◆ మంత్రి పొన్నం ప్రభాకర్ దిగ్భ్రాంతి, అధికారులకు కీలక ఆదేశాలు


**నిర్మల్-వభూమి:** తెలంగాణలోని నిర్మల్ జిల్లాలో ఆదివారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన బాసరలో గోదావరి నదిలో పుణ్యస్నానానికి వెళ్లిన ఐదుగురు యువకులు నీట మునిగి ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో బాసరలో తీవ్ర విషాద ఛాయలు అలుము కున్నాయి. మృతులంతా హైదరాబాద్‌లోని చింతల్ ప్రాంతానికి చెందిన ఒకే కుటుంబ సభ్యులు కావడం గమనార్హం.
పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రాజస్థాన్‌కు చెందిన ఒక కుటుంబం హైదరాబాద్‌లో స్థిరపడింది. ఈ కుటుంబంలోని మొత్తం 18 మంది సభ్యులు ఆదివారం బాసరలోని సరస్వతీ అమ్మవారి దర్శనం కోసం, అలాగే గోదావరి నదిలో పుణ్యస్నానం ఆచరించేందుకు వచ్చారు. ఆలయ దర్శనానికి ముందు, సంప్రదాయం ప్రకారం నదిలో స్నానం చేసేందుకు వెళ్లారు. ఈ క్రమంలో ఐదుగురు యువకులు నదిలోకి దిగి, నీటి ప్రవాహంలో లోపలికి వెళ్లారు. నీటి లోతుపై సరైన అంచనా లేకపోవడంతో వారు ఒక్కసారిగా మునిగిపోవడం ప్రారంభించారు.
నది ఒడ్డున ఉన్న కుటుంబ సభ్యులు ఇది గమనించి కేకలు వేశారు. స్థానికులు వెంటనే స్పందించి వారిని కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు, నిపుణులైన ఈతగాళ్ల సహాయంతో నదిలో గాలింపు చర్యలు చేపట్టి ఐదుగురి మృతదేహాలను వెలికితీశారు. ఇటీవల ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా గోదావరి నదిలో నీటి ప్రవాహం పెరిగిందని అధికారులు తెలిపారు.
మృతులను రాకేశ్, వినోద్, మదన్, రుతిక్, భరత్‌లుగా గుర్తించారు. వీరంతా 20 ఏళ్ల లోపు వయస్సు వారే కావడం మరింత ఆవేదనకు గురిచేస్తోంది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం భైంసా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.
గోదావరి ఘాట్ వద్ద తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు తక్షణమే తగిన భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

- ◆ తెలంగాణలో ఈ నెలాఖరులోగా స్థానిక ఎన్నికల షెడ్యూల్
- ◆ మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు, తర్వాత సర్పంచ్, మున్సిపల్ ఎన్నికలు
- ◆ సోమవారం కేబినెట్ భేటీలో ఎన్నికల నిర్వహణపై చర్చ

**ఖమ్మం-నవభూమిబ్యూరో**

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఈ నెలాఖరులోగా షెడ్యూల్ వెలువడనుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం ఖమ్మంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయం వెల్లడించారు. సోమవారం జరగనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో స్థానిక ఎన్నికల అంశంపై చర్చించి తుది నిర్ణయం తీసుకుంటారని ఆయన పేర్కొన్నారు.మొదటి దశలో మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాలు (ఎంపీటీసీ), జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవ ర్గాల (జెడ్పీటీసీ)కు ఎన్నిక లు నిర్వహిస్తామని మంత్రి వివరించారు. ఆ తర్వాత సర్పంచ్ పదవులకు, అనంతరం పురపాలక సంఘాలకు ఎన్నికలు జరుగుతా యని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు కేవలం 15 రోజుల సమ యం మాత్రమే మిగిలి ఉందని



చెబుతూ, అధి కార కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎన్ని కల సమరా నికి సిద్ధం కావాలని శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చా రు. గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్న అభ్య ర్థులనే పార్టీ బరిలోకి దించుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. గత 16-17 నెలలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత స్థానిక నాయకులపై ఉందని మంత్రి గుర్తుచేశారు.అంతేకాకుండా, 'రైతు భరోసా' కింద ఆర్థిక సహాయం, సన్న రకం వరి ధాన్యానికి బోనస్ వారంలోగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

## మరో హెలికాప్టర్ ప్రమాదం

**(1వపేజీ తరువాయి)**అందింది. మరణించిన వారిలో హెలికాప్టర్ పైలెట్ కూడా ఉన్నట్లు చెబుతున్నారు. ఈ తెల్లవారు జామున ఈ దుర్ఘటన సంభవించింది. తెల్లవారు జామున 5 గంటలకు ఉత్తరాఖండ్ ఎయిర్ పోర్ట్ నుంచి ఈ హెలికాప్టర్ కేదార్ నాథ్ కు బయలుదేరింది. 5:20 నిమిషాల సమయంలో మార్గమధ్యలో రుద్రప్రయాగ జిల్లా గుప్తకాశీ- గౌరీకుండ్ వద్ద ప్రమాదానికి గురైంది. గౌరీకుండ్ సమీపంలో పర్వతాలపై కుప్పకూలింది. ఈ ఘటనలో హెలికాప్టర్ లో ప్రయాణిస్తోన్న ఆరుమంది భక్తులు, పైలెట్ దుర్మరణం పాలయ్యారు. మృతుల్లో రెండు సంవత్సరాల చిన్నారి కూడా ఉన్నారు. మహారాష్ట్రకు చెందిన రాజ్ కుమార్ జైస్వాల్, శ్రద్ధా జైస్వాల్, వారి రెండేళ్ల కుమారుడు కాశీ జైస్వాల్ గా గుర్తించారు. ఉత్తరాఖండ్ కు చెందిన పవన్ నేగి, ఉత్తర్ ప్రదేశ్ కు చెందిన విక్రమ్ సింగ్ రావత్ ఉన్నారు. హెలికాప్టర్ కేప్టెన్ రాజీవ్ మరణించిన వారిలో ఉన్నారు. రావత్.. బద్రినాథ్- కేదార్ నాథ్ టెంపుల్ కమిటీ ఉద్యోగిగా చెబుతున్నారు.

## కేంద్రం గుడ్ న్యూస్..


**(1వపేజీ తరువాయి)**ఎగుమతులపై అమెరికా సుంకాల గురించి చర్చించాలని విజ్ఞప్తి చేశారు. మామిడి గుజ్జుపై జీఎస్టీని తగ్గించాలని కోరారు. గుంటూరులో పొగాకు బోర్డు అధికారులతో పీయూష్ గోయల్ సమావేశమై, రైతుల సమస్యలపై చర్చించారు. పొగాకు రైతుల పిల్లల చదువుల కోసం వడ్డీ లేని రుణాల గడువును పెంచాలని నిర్ణయించారు.ఆంధ్రప్రదేశ్‌లోని పొగాకు రైతులకు కేంద్రం శుభవార్త వినిపించింది. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ .. ఆదివారం ఏపీలో పర్యటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పీయూష్ గోయల్ భేటీ అయ్యారు. ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు, ఆక్వా ఎగుమతులు, మ్యాంగో పల్ప్ మీద జీఎస్టీ తగ్గింపు, పామాయిల్‌పై దిగుమతి సుంకం తగ్గింపు వంటి అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు.పొగాకు బోర్డు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో పొగాకు కొనుగోళ్ల కోసం రూ.150 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. పొగాకు ధరలు తగ్గిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే రూ.300 కోట్లతో 20 మిలియన్ కేజీలు కొనుగోలు చేస్తున్నట్టు కేంద్ర మంత్రికి చంద్రబాబు వివరించారు. ఇందులో రూ. 150 కోట్లు పొగాకు బోర్డు భరించేలా చూడాలని కోరారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఏడు చోట్ల పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్ వంటి అంశాలను పొగాకు బోర్డు ద్వారా నియంత్రించాలని కోరిన చంద్రబాబు.. ఆ మేరకు చట్టసవరణ చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. పామాయిల్ దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించడం వల్ల ఏపీలోని పామాయిల్ రైతులకు సరైన ధర రావడం లేదన్న చంద్రబాబు.. వారు నష్టపోతారని కేంద్ర మంత్రికి వివరించారు. ఈ నేపథ్యంలో పామాయిల్ దిగుమతి సుంకం తగ్గింపుపై మరోసారి ఆలోచన చేయాలని కోరారు.
ఆక్వా ఎగుమతులపై అమెరికా విధించిన సుంకాల విషయంలో అగ్రరాజ్యంతో చర్చలు జరపాలని.. అమెరికా 27 శాతం సుంకాల విధింపుతో ఏపీలోని 8 లక్షల మంది ఆక్వా రైతులు ఇబ్బందులు పడుతున్నారని పీయూష్ గోయల్‌కు వివరించారు.అలాగే మ్యాంగో పల్ప్ మీద జీఎస్టీని 12 నుంచి 5 శాతానికి తగ్గించాలని చంద్రబాబు పీయూష్ గోయల్‌ను కోరారు.మరోవైపు చంద్రబాబుతో భేటీ తర్వాత పీయూష్ గోయల్ గుంటూరుకు వెళ్లారు. గుంటూరు పొగాకు బోర్డు కార్యాలయంలో ఎన్ఐసీడీసీ, అధికారులతో భేటీ అయ్యారు. పరిమితికి మించి పొగాకు పండించటంతోనే సమస్య ఏర్పడిందని పీయూష్ గోయల్ అభిప్రాయపడ్డారు. మరోవైపు పొగాకు బోర్డు ద్వారా పొగాకు రైతుల పిల్లల ఉన్నత చదువుల కోసం వడ్డీ లేని రుణాలు అందిస్తున్నారు. ఈ రుణాల కాలపరిమితిని మరో ఐదేళ్లు పెంచాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

## హైదరాబాద్‌లో ఒలింపిక్స్

**(1వపేజీ తరువాయి)**పవర్‌ఫుల్ సర్వీస్ సెక్టార్, మల్టీ కల్చర్ నేపథ్యంలో హైదరాబాద్‌ను 2036 ఒలింపిక్స్‌కు తన ఫేవరెట్‌గా చెబుతున్నారు రాజ్‌దీప్. ఇప్పటికే దేశ బ్యాడ్మింటన్ రాజధానిగా హైదరాబాద్ ఎదిగిందని.. మీరు కాదంటారా? అంటూ ట్వీట్ చేశారు. కాగా, రాజ్‌దీప్ సర్దేశాయ్ ఎవరో కాదు.. ప్రముఖ క్రికెటర్ దిలీప్ సర్దేశాయ్ కుమారుడు. భారత తొలితరం ఓపెనర్ అయిన దిలీప్ దేశానికి 30 టెస్టుల్లో ప్రాతినిధ్యం వహించి 2001 పరుగులు చేశారు. 5 సెంచరీలు, 9 అర్ధ సెంచరీలు సాధించారు. 1961 నుంచి 1972 వరకు దేశానికి ఆడారు. అన్నిటికి మించి 1971లో వెస్టిండీస్ టూర్‌లో దిలీప్ అద్భుతంగా ఆడారు. అరివీర భయంకర వెస్టిండీస్ పేసర్లను ఎదుర్కొంటూ ఆ సిరీస్‌లో ఏకంగా 5 టెస్టుల్లో 642 పరుగులు చేశారు. వీటిలో ఒక డబుల్ సెంచరీ, రెండు సెంచరీలు ఉండడం విశేషం. ఈ సిరీస్‌ను భారత్ నెగ్గి..విదేశాల్లో తొలి టెస్టు సిరీస్ విజయాన్ని అందుకుంది. దిలీప్ 1971 వెస్టిండీస్ టూర్‌లో ఆడిన వీరోచిత ఇన్నింగ్స్‌లు.. అతడితో పాటు ఆడిన ఓ కుర్రాడికి చాలా గొప్ప గుండె ధైర్యాన్ని ఇచ్చాయి. ఆ తర్వాత ఆ కుర్రాడు టెస్టుల్లో 10 వేల పరుగులు చేసిన తొలి క్రికెటర్ అయ్యాడు. అతడే భారత బ్యాటింగ్ గ్రేట్ సునీల్ గవాస్కర్.

## తెలంగాణలో టీడీపీ గొంతుక

**(1వపేజీ తరువాయి)**పాలన ముగిసింది. ఇపుడు అత్యంత బలంగా ఏపీలో టీడీపీ ఉంది. దాంతో పాటు నాలుగవ సారి చంద్రబాబు సీఎం కావడం అన్నది తెలంగాణా తెలుగుదేశం రాజకీయాల మీద గట్టిగానే ప్రభావం చూపిస్తోంది అని అంటున్నారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ చూపు ఇపుడు తెలంగాణాలో రాజకీయంగా బలపడే అంశం మీద ఉందని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే తెలుగు దేశం పార్టీ తెలంగాణ గడ్డపై పుట్టింది. హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ నుండి మా పార్టీ ప్రారంభమైంది. తెలుగు దేశం తెలుగు సమాజం ఎక్కడ ఉన్నా వారికి అండగా నిలుస్తుంది. రాబోయే తెలంగాణ ఎన్నికల్లో తెలుగుదేశం పోటీ చేస్తుందని నేను నిశ్చయంగా ధృవీకరించగలను అని బాబు ఇటీవల పాడ్‌కాస్ట్‌లో ధృవీకరించారు. దాంతో టీడీపీ తెలంగాణా ఎన్నికల్లో పోటీ చేస్తుంది అన్నది ధృవీకరణ అయిపోయింది. మరో వైపు చూస్తే కనుక తెలంగాణా రాజకీయం త్రిముఖ పోరులో సాగుతోంది. అధికార కాంగ్రెస్ విపక్షంలో బీఆర్ఎస్ అలాగే బీజేపీ ఉన్నాయి. ఇక తెలుగుదేశం ఎంట్రీ ఇస్తే ఏ విధంగా తన పాత్ర పోషిస్తుంది అన్న చర్చ కూడా ఉంది. తెలుగుదేశం పార్టీకి ఏపీలో బీజేపీతో జనసేనతో పొత్తు ఉంది. మూడు పార్టీలు కలసి కూటమిగా ఏర్పడి ఎన్డీయే ప్రభుత్వాన్ని ఏపీలో తీసుకుని వచ్చాయి. దాంతో 2028 ఎన్నికల నాటికి తెలంగాణాలోనూ ఎన్డీయే కూటమి ఏర్పడే అవకాశాలను కూడా ఎవరూ కొట్టిపారేయడం లేదు అని అంటున్నారు. అదే సమయంలో టీడీపీకి తెలంగాణలో రాజకీయంగా చూస్తే కనుక పరిస్థితులు మళ్ళీ సానుకూలంగా కనిపిస్తున్నాయని అంటున్నారు అయితే సరైన నాయకత్వాన్ని గట్టి నాయకుడిని ఒక ఇమేజ్ ఉన్న వారిని కనుక తెలంగాణా రాజకీయ తెర మీద తెలుగుదేశం ఉంచగలిగితే మాత్రం కచ్చితంగా బలంగా పుంజుకునే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.



## ఎయిరిండియా విమాన ప్రమాదం.. పెరిగిన మృతుల సంఖ్య



**అహ్మదాబాద్- నవభూమి:** అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదం లో మృతుల సంఖ్య పెరిగింది. మరో ఐదుగురు మృతి చెందారు. దీంతో మృతుల సంఖ్య 279కి చేరింది. గాయపడినవారు సివిల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విమాన ప్రమాదంలో 241 ప్రయాణికులు, 38 మంది బిజె మెడికల్ కళాశాల ప్రాంగణంలో మృతి చెందారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం కాలిన గాయాలతో అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో బాధితులు చికిత్స పొందుతున్నారు.మరోవైపు సివిల్ ఆసుపత్రిలో మృతదేహాల అప్పగింత కొనసాగుతోంది. డీఎన్ఏ పరీక్షల ఫలితాల ఆధారంగా ఆదివారం విమాన ప్రమాద ప్రయాణికుల మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు, బంధువులకు అధికారులు అప్పగిస్తున్నారు. కాగా చాలా మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయిన నేపథ్యంలో.. కుటుంబ సభ్యుల డీఎన్ఏతో సరిపోల్చి నిర్ధారించే ప్రక్రియ కొనసాగుతోంది. ఇది పూర్తవగానే మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తారు. ప్రమాదంలో 241 మంది ప్రయాణికులు మరణించినట్లు ఎయిరిండియా ఇప్పటికే ప్రకటించింది. మిగతా వారు వైద్య కళాశాల విద్యార్థులు, వైద్యులు, వారి కుటుంబ సభ్యులు, హాస్టల్ మెస్‌లో పనిచేస్తున్నవారు ఉన్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు, శిథిలాల తొలగింపు ప్రక్రియ కొనసాగుతోంది. ప్రమాద స్థలాన్ని జాతీయ భద్రతాదళం (ఎన్ఎస్‌జీ), జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బృందాలు కూడా క్షుణ్ణంగా పరిశీలించినట్లు సమాచారం.

## స్వేచ్ఛా వేదికలుగా విశ్వవిద్యాలయాలు

విచారణ స్వేచ్ఛకు తాళాలు వేస్తున్న విద్యా సంస్థలు - ప్రశ్నించే హక్కుకు సమాధానాలే నిషిద్ధమవుతున్నాయా?అశోక వర్సిటీ ఘటన ద్వారా బయటపడిన అసహిష్ణుత్వపు గుణగణాలు, లిబరల్ ఆర్ట్స్ విద్యాభ్యాసం చేసే ప్రదేశాల్లోనే వ్యక్తిత్వ విముక్తి ఖాళీ సూత్రమయంగా మారుతోందా?ప్రతి ప్రశ్నకు సమాధానం కోసం మనం ఏఐను ఆశ్రయిస్తున్నప్పుడు సరైన ప్రశ్న అడిగేందుకు ఏఐ సహాయాన్ని పొందలేమా? అశోక విశ్వవిద్యాలయ విద్యా కుటుంబానికి చెందిన బిఖ్‌చందాని లేఖను చదివినప్పుడు నా మనసులో మెదిలిన మొదటి ఆలోచన అది. బిఖ్‌చందాని బహిరంగంగా వ్యక్తం చేస్తున్న అభిప్రాయాలతో నేను విభేదిస్తున్నప్పటికీ ఆయన లేఖను సానుభూతితో చదివాను. ప్రథమ శ్రేణి లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధిపరిచేందుకు, నిజంగా లాభాపేక్ష లేకుండా సకల వసతులు, సదుపాయాలు సమకూర్చిన అశోక విశ్వవిద్యాలయ వ్యవస్థాపకులు ప్రతి ఒక్కరి, ముఖ్యంగా దాని నుంచి తమ పిల్లలు లబ్ధి పొందుతున్న నా లాంటి తల్లిదండ్రుల గౌరవానికి సంపూర్ణంగా అర్హులు. బిఖ్‌చందాని ఒక అస్పష్టమైన, తప్పుడు తార్కికతతో కూడిన ప్రశ్న అడగడం నాకు విచారం కలిగించింది. ‘లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయాలు అన్నీ స్వతస్సిద్ధంగా క్రియాశీలమైనవా? క్రియాశీలత వాటి ముఖ్య కర్తవ్యమా?’ కాదు అనేదే దీనికి ఇవ్వగల సమాధానం. అన్ని విశ్వవిద్యాలయాలు ఒకేలా ఎలా ఉంటాయి? ఇతర విశ్వవిద్యాలయాలు వ్యవహరిస్తున్న తీరుతెన్నులు ‘అశోక’కు ఆదర్శమూ, ప్రమాణమూ ఎలా అవుతాయి? ఏది ఏమైనప్పటికీ ఒక విశ్వవిద్యాలయం స్వాభావిక క్రియాశీలతతో వ్యవహరించడమంటే ఏమిటి? విశ్వవిద్యాలయం ఒక సంస్థగా క్రియాశీల కార్యకర్తగా వ్యవహరించడం హాస్యాస్పదంగా ఉండదూ? బిఖ్‌చందాని ఈ ప్రశ్నను, తాను ధర్మకర్తగా ఉన్న విశ్వవిద్యాలయంలోని వందలాది అధ్యాపకుల%-% దేశంలోనే అత్యుత్తమమైనవారు%-% ను కాకుండా ఒక చాట్ బాక్స్‌ను అడగడం నన్ను విస్మయపరిచింది. బిఖ్‌చందాని అడగవలసిన ప్రశ్నలు: లిబరల్ ఆర్ట్స్ విద్య తన స్వభావ రీత్యా ఏదో ఒక విధమైన క్రియాశీలతను ప్రోత్సహిస్తుందా? అయినప్పుడు లిబరల్ ఆర్ట్స్ విద్యను బోధించే విశ్వవిద్యాలయం ఆ క్రియాశీలతతో ఎలా వ్యవహరించాలి? సమాజాన్ని బాధిస్తున్న సమస్యలను విశ్వవిద్యాలయ పాఠ్యాంశాలు, బోధనా పద్ధతులలో చేర్చడం ద్వారా వాటి పరిష్కారానికి క్రియాశీలంగా పని చేయాలా? అటువంటి నిమగ్నతను కేంపస్ సంస్కృతిలో ప్రోత్సహించాలా? కేంపస్‌లోను, కేంపస్ వెలుపల అటువంటి క్రియాశీల కార్యకలాపాలలో పాల్గొనేందుకు అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బందిని అనుమతించాలా? ఇవన్నీ ఏ సంస్థకు అయినా, ముఖ్యంగా ఏ విద్యా సంస్థకు అయినా సాధారణ ప్రశ్నలే. ఉత్తమ విద్య ఏదైనా విద్యార్థులలో జిజ్ఞాసను పెంచాలి.

గ్రహించిన జ్ఞానాన్ని ప్రశ్నించడాన్ని, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక అధికారాన్ని నిలదీయడాన్ని నేర్పాలి. విద్య స్వతస్సిద్ధంగా విధ్వంసకమైనదని బ్రెజిలియన్ విద్యావేత్త, తత్వవేత్త %ఖుబత్రీశీ ఖీతీవఱతీవ% అన్నారు. ఈ విద్యా ధర్మాన్ని లిబరల్ ఆర్ట్స్ విద్య మరింత ముందుకు తీసుకెళుతుంది. తమ విమర్శనాత్మక ఆలోచనను సొంత జీవితాలకు, సమాజానికి వర్తింపచేసేలా విద్యార్థులను పురిగొల్పుతుంది. అందుకు అవసరమైన శిక్షణనిస్తుంది. తమలోను, తోటివారిలోను ఉన్న దురభిప్రాయాలు, సమాజంలోని ఆధిపత్యవర్గాల ప్రత్యేక హక్కులను ప్రశ్నించేలా చేస్తుంది. ప్రొఫెసర్ అలీఖాన్ మహమూదాబాద్ లాంటి రాజనీతి శాస్త్ర విద్యార్థులు, అధ్యాపకులు ఈ విషయంలో మరింత ముందుంటారు. రాజకీయ అధికార ప్రాబల్య ప్రాభవాలను నిత్యం నిశితంగా ప్రశ్నించడం వారి మేధో కర్తవ్యం కదా. లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం దేనికైనా వేయవలసిన ప్రశ్న ఇది: ‘తన బోధనకు ముందున్న పరిస్థితులు, బోధన పర్యవసానాలతో విశ్వవిద్యాలయం ఎలా వ్యవహరించాలి? ఈ విద్యను బోధించేవారు విమర్శనాత్మకంగా, నిష్పాక్షికంగా, విశాల దృక్పథంతో ఆలోచించగలిగినవారు అయినప్పుడే నాణ్యమైన లిబరల్ ఆర్ట్స్ విద్య సమకూరుతుంది. బోధనా సంస్థ భావాల స్వేచ్ఛా వినిమయాన్ని ప్రోత్సహించడమనేది కూడా చాలా ముఖ్యం. మానవీయ శాస్త్రాల విద్య సొంత నిర్ణయాలు తీసుకోగల సామర్థ్యమున్నవారిని, తమ విశ్వాసాలకు అనుగుణంగా నిజజీవితంలో ప్రవర్తించగల దృఢ వ్యక్తిత్వమున్న వారిని రూపొందించేదిగా ఉండాలి. వ్యక్తుల వాస్తవ జీవితాలు, సమాజ సమష్టి జీవితం సంక్లిష్టమైనవి. అవి విసిరే సమస్యలు, సవాళ్లను క్రియాశీలంగా ఎదుర్కొనేందుకు అనుమతించకుండా, అందుకు దోహదం చేయకుండా ఒక లిబరల్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయంతో సహా ఏ విశ్వవిద్యాలయమైనా తన విద్యా బోధన విధ్యుక్త ధర్మాన్ని పరిపూర్తి చేయగలదా? సమాజ సమస్యల పరిష్కారానికి క్రియాశీల కృషిని పౌర ధర్మంగా గౌరవించాలి. ఇదే క్రియాశీలత అయితే లిబరల్ ఆర్ట్స్ విద్య, క్రియాశీలత మధ్య బొడ్డుతాడు సంబంధమున్నదని గుర్తించాలి, అంగీకరించాలి. ఒక విశ్వవిద్యాలయం ఏదో ఒక తరహా పక్షపాతాన్ని పెంపొందించాలని నేను చెప్పడం లేదు.పోటీ దృక్పథాలు, భావజాలాలకు సమ ప్రాధాన్యం లభించేలా చూడాలి. మహమూదాబాద్ లాంటి అధ్యాపకుల రాజకీయ విశ్వాసాలు చర్చనీయాంశాలుగా ఉన్నంతవరకు అవి విద్యకు ఆటంకం కాబోవు. పక్షపాత దృక్పథంతో సిద్ధాంతాలను విద్యార్థుల మనసుల్లోకి ఎక్కించడం, వాటిని సహజ వివేకంగా ఆమోదించడం సరికాదు, అటువంటి క్రియాశీలతకు నియమ నిబంధనలు ఉండాల్సిన అవసరమున్నది. సంస్థాగత ప్రదేశాలలో ఏ తరహా, ఏ రీతి క్రియాశీలతను అనుమతించాలి, ప్రోత్సహించాలి అనే విషయమై విశ్వవిద్యాలయాలు స్పష్టమైన హద్దులు ఏర్పరచుకోవచ్చు. అయితే విమర్శనాత్మక ఆలోచనను, పౌర చర్య (సివిక్ యాక్షన్)ను వేరుపరచడం వల్ల లిబరల్ ఆర్ట్స్ విద్య పరమ లక్ష్యమే నిష్ఫలమవుతుంది. ప్రత్యామ్నాయ దృక్కోణాలను అన్వేషించే ఈ ప్రాథమిక చర్చ మహమూదాబాద్ కేసులో ప్రశ్నను తప్పించుకోవడానికి ప్రయత్నించకూడదు. ఇంతకూ ఆ ప్రశ్నను బిఖ్‌చందాని పరిగణనలోకి తీసుకోనేలేదు. అధ్యాపకుల లేదా విద్యార్థుల ప్రతి సోషల్ మీడియా పోస్ట్‌కు లేదా వారు రాసిన ఒక పరిశోధనా వ్యాసానికి విశ్వవిద్యాలయం బాధ్యత వహించాలని ఎవరూ అడగడం లేదు. ఇదీ అసలు ప్రశ్న: ఒక విశ్వవిద్యాలయం తన విద్యా కుటుంబంలోని ఒక సభ్యుడు రాజకీయ కారణాలతో వేధింపులకు గురవుతున్నప్పుడు అతడికి బాసటగా ఉండాలా? వివాదం మొదలయీ మొదలవక ముందే అతడిని అతడి కర్మకు వదిలేయాలా? అతడికి న్యాయపరమైన మద్దతు ఇవ్వక పోయినప్పటికీ నైతిక మద్దతు అయినా ఇవ్వకూడదా? కనీసం మౌనంగా ఉండిపోకూడదా? శోచనీయమైన విషయమేమిటంటే సరిగ్గా ఈ విషయంలోనే అశోక వర్సిటీ ప్రతిస్పందన అసంతృప్తికరంగా ఉన్నది. ఆ సంస్థ తాను ప్రవర్తించిన తీరుకు భిన్నంగా వ్యవహరించి

# నాన్న ఎందుకో వెనకబడ్డాడు





నాన్నంటే నమ్మకం.నాన్నంటే భరోసా.నాన్నంటే ధైర్యం.నాన్నంటే బాధ్యత

లిఅంతటి గొప్పతనమున్న నాన్న గురించి మనం మాట్లాడుకునే మాటలు మాత్రం చాలాలి తక్కువ

తల్లి ప్రేమను అందరూ గొప్పగా కొనియాడతారు. కానీలి లినాన్నలి లిప్రేమ గురించి చెప్పడానికి, ఆయనతో అనుబంధాన్నిలి లివ్యక్తపరచడానికి ఎందుకో తడబడతారు అది భయమోలి , లిప్రేమోలి లితెలియని స్థితినాన్న ప్రేమ మాటల్లో కాదు, మౌనంలో వ్యక్తమవుతుంది.నవమాసాలు మోసి కన్న తల్లి రుణం తీర్చుకోలేనిది ,అలాగే జీవితాంతం మన కోసం తన కలల్ని త్యజించి, మన కలల కోసం పోరాడే నాన్న కూడా అంతే గొప్పవాడు అందుకే ప్రతి సంవత్సరం జూన్ మూడవ ఆదివారంఒక స్నేహితుడిగాలి లిమార్గదర్శకుడిగా, లిమన జీవితంలో నిలిచే అద్భుత వ్యక్తికి గుర్తుగాలిలి .లిలిఫాదర్స్ డే ని జరుపుకుంటాం

అమ్మ నిన్ను ఈ లోకానికి పరిచయం చేస్తుంది

నాన్న ఈ లోకాన్ని నీకు పరిచయం చేస్తాడు

నాన్న ప్రేమ మౌనానికి మరో పేరు తల్లి ప్రేమను గుండెతో చూస్తాం.%కానీ నాన్న ప్రేమను మనసుతో అనుభవిస్తాంనాన్న కోపంలో చులకన కాదు బాధ్యత ఉంటుంది.ఆయన మౌనంలో నిర్లక్ష్యం కాదు అపారమైన ప్రేమ దాగి ఉంటుంది.తన కలల్ని పక్కనపెట్టిమన కలల కోసం నిత్యం శ్రమించేవాడు నాన్న అనారోగ్యంతో ఉన్నా పని చేయడం ఆపడు.

బాధలో ఉన్నా బాధ్యతను మరువడు.పనికిసెలవు లేదు, ప్రేమకు అంతు లేదు పిల్లల భవిష్యత్తు కోసం రోజూ పోరాడుతూనే ఉంటాడు.పిల్లల ఎదుగుదలే అతని గమ్యం.వారే అతని ఆశలు, వారే అతని ఆయుష్షు.తన విజయాలకన్నా పిల్లల విజయాలకే ఎక్కువ ఆనందించేవాడు నాన్న.నీ విజయాల వెనుక నిలిచే నిశ్శబ్ద శక్తిపేరు లేని వెలుగు, మాటలేని మౌనం

గుర్తింపు లేకపోయినా,

పురస్కారాలు రాకపోయినానీ జీవితాన్ని నిర్మించిన శిల్పి ఆ య్ ం నే . వే ం్ ం ల ా

కనిపించకుండా,చెట్టు నిలబడేలా చేసే శక్తిలా వుంటాడు నాన్న నాన్న వున్నప్పుడు విలువ తెలియదు, కానీ లేకపోవడం మాత్రం తట్టుకోలేము.

నాన్న వెనకపడలేదు మనమే ముందుకెళ్లి ఆయనను వెనకబడేలా చేసాంఆయన తన త్యాగాల గురించి చెప్పడు.తన ప్రేమను బయటకు చూపడు.కానీ ప్రతిరోజూ మన కలల కోసం కష్టపడతాడు. లినిజమైన హీరో నాన్న.ఆయన మాటల్లో ప్రేమ ఉంటుంది,ఆయన కోపంలో బాధ్యత ఉంటుంది,ఆయన మౌనంలో త్యాగం ఉంటుంది,ఆయన ప్రతి ఆలోచనలో మన భవిష్యత్తు ఉంటుంది. తల్లిదండ్రుల ప్రేమ మానవతకు ప్రతిబింబం తల్లిదండ్రులు చిన్నతనం నుంచి పిల్లలను అల్లారు ముద్దుగా పెంచి, వారి కోసం అన్నిరకాల త్యాగాలు చేస్తారు.వారు కలలు కనేది తమ కోసం కాదు పిల్లల భవిష్యత్తు కోసం.తమ జీవితాన్ని అర్పించిన తల్లిదండ్రులకు, మనం జీవితాంతం ప్రేమతో, గౌరవంతో తోడుగా ఉండటం% బాధ్యత మాత్రమే కాదు అది వారి ఋణం తీర్చుకోవడం కూడా వారిని నిర్లక్ష్యం చేయడం కేవలం నైతిక లోపం మాత్రమే కాదు

అది మనిషితనానికే మాయని మచ్చ.నాన్నంటే గుర్తుచేసుకునే జ్ఞాపకం కాదు ఎల్లప్పుడూలి లిగుర్తుండే గమ్యం, ఆ గమ్యాన్ని చేర్చే మార్గంలి

**హ్యాపీ ఫాదర్స్ డే**

**జి. అజయ్ కుమార్**

# మరో యుద్ధానికి మ్రోగిన గంటలు



వర్షంలా క్షిపణులు... ఇరాన్ గగనంలో మోగిన దుమ్ము ధూళితో కలిసిపోయిన ప్రాణాలు-ఈ దాడులు ఒక యుద్ధానికే కాదు, మానవత్వానికే పగలు చెప్తున్నాయి.

ఇరాన్ గుండెలమీద కొట్టాం అన్నారు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ. అతిశయోక్తి ఏమీ లేదు. ఇజ్రాయెల్ చేతిలో అది నవనాడులూ కుంగిపోయేలా దెబ్బతిన్నది. అనేక దశాబ్దాలుగా ఎన్నడూ చవిచూడని ఘోరపరాభవం ఇది. దిక్కూమొక్కూలేని గాజాలో ఎంతదాష్టీకంతో మానవహననాన్ని సాగిస్తున్నదో, అదే తరహాలో ఇరాన్‌లోనూ ఇజ్రాయెల్ రెచ్చిపోయింది. ఇరానియన్లు గాఢనిద్రలో ఉండగా, ఇజ్రాయెల్‌కు చెందిన రెండువందల యుద్ధవిమానాలు చొరబడి, వేర్వేరు ప్రాంతాల్లోని కనీసం వందచోట్ల వందలాది క్షిపణులను కురిపించాయి. యురేనియం శుద్ధిప్లాంట్లు, సైనికస్థావరాలు, మిసైల్ కేంద్రాలు లక్ష్యంగా దాడులు జరిపానని ఇజ్రాయెల్ చెప్పుకుంది కానీ, నూటయాభైమంది సామాన్యజనం కూడా మరణించారు. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కేంద్రకార్యాలయం మీద దాడిచేసి ఆ సంస్థ అధినేత సహా పలువురు కీలకనాయకులనూ, అణుశాస్త్ర వేత్తలను మట్టుబెట్టడం చిన్న విషయం కాదు. ఇరాన్ ఏకంగా తన సైన్యాధ్యక్షుడినే ఈ దాడుల్లో కోల్పోవడం తీవ్ర అవమానం. నంతాజ్ అణుకేంద్రం సహా అనేక కీలకస్థావరాలమీద పదేపదే విరుచుకుపడి, ఇరాన్ అణుకార్యక్రమాన్ని ఇక అడుగు కూడా కదలనివ్వకుండా చేయగలిగింది ఇజ్రాయెల్. యుద్ధానికి కాలుదువ్విన ఇజ్రాయెల్‌కు గట్టిగుణపాఠం చెబుతానని ఇరాన్ హెచ్చరికలు చేస్తోంది. అది ఎప్పుడో, ఏ స్థాయిలో ఉంటుందో తెలియదు. ఇరాన్ అణుకార్యక్రమం అమితవేగంగా సాగుతోందని, వారాల్లో కాకున్నా, కొద్దినెలల్లోనే అది అణ్వస్త్రాలను తయారుచేయగల స్థాయికి చేరుకుందని ఇటీవల పాశ్చాత్య మీడియానుంచి వరుసకథనాలు వెలువడుతున్నప్పుడే మనకు అసలు కథ అర్థమైంది. ఇరాన్ కట్టుతప్పిందని, నిబంధనలను ఉల్లంఘిస్తోందని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఏఈఏ) గవర్నర్ల బోర్డు గురువారం తీర్మానించడంతో, దాడికి పూర్వరంగం సిద్ధమవుతోందని తెలిసిపోయింది. ఇప్పుడు నెతన్యాహూ కూడా తన ‘ఆపరేషన్ రైజింగ్ లయన్’ లక్ష్యాన్ని నొక్కిచెబుతూ, ఒకటీ రెండూ కాదు, ఏకంగా తొమ్మిది అణుబాంబులు తయారుచేయగలిగే శక్తి ఇరాన్‌కు ఉందన్నారు. శుద్ధిచేసిన యురేనియం ఇరాన్ దగ్గర ఎంతో పోగుపడిందనీ, ఆ దేశాన్ని ఇప్పుడే ఆపకపోతే అణ్వాయుధాలు తయారుచేసి ప్రపంచపటం నుంచి ఇజ్రాయెల్‌ను చెరిపేస్తుందని, ఈ ముందస్తు దాడులు ఆత్మరక్షణకేనని నెతన్యాహూ అంటున్నారు. ఇరాన్ ముప్పు పూర్తిగా తొలగిపోయేంతవరకూ ఈ ముప్పేటదాడి కొనసాగుతూనే ఉంటుందని హెచ్చరిస్తున్నారు. ఇజ్రాయెల్ దాడుల్లో నంతాజ్ అణుకేంద్రం పూర్తిగా ధ్వంసమైందని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఏఈఏ) ప్రకటించింది. ఒకపక్క అమెరికాతో దశలవారీ చర్చలు జరుగుతూండగా, ఇజ్రాయెల్ ఈ దాడులు చేయడం విశేషం.

ఈ చర్యతో తమకు సంబంధం లేదని అమెరికా వెంటనే ప్రకటిస్తూ, ప్రతీకారం పేరిట హద్దులు దాటవద్దని ఇరాన్‌ను హెచ్చరించింది. కానీ, ఇరాన్‌కు ఇది తగిన గుణపాఠమని, మరిన్ని దాడులకు గురికాకుండా ఉండాలంటే దారికొచ్చి, తనతో ఒప్పందం కుదర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు హెచ్చరికలు చేయడం విశేషం. ఇజ్రాయెల్ దాడిలో తన పాత్రేమీలేకున్నా, తనకు చెప్పే ఈ దాడి జరిగిందని అమెరికా తేల్చేసింది. బరాక్ ఒబామా ఏలుబడిలో కుదిరిన ఒక చక్కని అంతర్జాతీయ ఒప్పందాన్ని 2018లో నిలువునా పాతరేసిన ట్రంప్, ఈ విడతలో మళ్ళీ ఒప్పందం కోసం పట్టుబడుతున్న విషయం తెలిసిందే. ఇరాన్ తన యురేనియం శుద్ధికార్యక్రమాన్ని పూర్తిగా నిలిపివేసి, ఇప్పటికే తన దగ్గరున్న 400కేజీల యురేనియంను నాశనం చేయాలని ట్రంప్ ఒత్తిడిచేస్తున్నారని, అందుకు ఇరాన్ అంగీకరించడం లేదని వార్తలు వచ్చాయి. అరవైరోజుల్లో రాజీకి రావాలని అప్పుడే హెచ్చరించాను, ఇవాళ 61వ రోజు అని ఈ దాడుల అనంతరం ట్రంప్ ట్వీట్ చేయడం విశేషం. అప్పట్లో ఒబామా ఆధ్వర్యంలో కుదిరిన ఒప్పందం ఇరాన్‌ను మిగతా ప్రపంచానికి జవాబుదారీని చేసి, పరిధుల్లోనూ, పర్యవేక్షణలోనూ ఉంచింది. అప్పటివరకూ యుద్ధభయంతో ఉన్న ప్రపంచానికి ఎంతో ఉపశమనాన్ని ఇచ్చింది. యుద్ధం తప్ప శాంతి గిట్టని, ఒప్పందాల మాటే నచ్చని నెతన్యాహూ మాత్రం ఆదినుంచీ దానిని వ్యతిరేకిస్తూ ట్రంప్ అధికారంలోకి రాగానే సదరు ఒప్పందాన్ని కాలదన్నేట్టు చేశారు. ఇప్పుడు మళ్ళీ ఒప్పందం పేరిట ఒక కొత్త కథకు ట్రంప్ తెరదీసినా, ఇరువురి అంతిమలక్ష్యం ఇరాన్‌ను నాశనం చేయడమే. ఇజ్రాయెల్ దాడితో ఆదివారం ఒమాన్‌లో జరగాల్సిన మరోవిడత చర్చలకు విఘాతం ఏర్పడింది. సైన్యంతో తప్ప, సామరస్యంగా వ్యవహరించడం గిట్టని నెతన్యాహూ, తనచేతికి మట్టి అంటకుండా ఇరాన్‌ను లొంగదీసుకోవాలని అనుకుంటున్న ట్రంప్ ఈ ప్రపంచాన్ని పెనుప్రమాదంలోకి నెట్టకపోతే అంతేచాలు.

“ఇరాన్ గుండెలమీద కొట్టాం” అన్న ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ వ్యాఖ్యలు కేవలం మాటలు కావు. ఇవి ప్రపంచాన్ని కంపించే దెబ్బల తొలి శబ్దాలే కావచ్చు. రెండు వందల యుద్ధ విమానాలతో ప్రారంభమైన దాడి, ఇరాన్ మీద పడిన వందలాది క్షిపణుల వర్షం, అణుశక్తి కేంద్రాల పునాదుల్ని కదిలించింది. ఇది మామూలు ప్రతీకార చర్య కాదు ఇది మూడవ ప్రపంచ యుద్ధం మంటలు రగిలించేలా ఉన్న ఒక సూత్రదారపు చలనంగా భావించాల్సిన ఘట్టం.

**ఘోరమైన దాడులు కీలక కేంద్రాలే లక్ష్యం**

ఈ దాడులలో నంతాజ్ అణు కేంద్రం, రివల్యూషనరీ గార్డ్స్ హెడ్‌క్వార్టర్స్, మిసైల్ ఉత్పత్తి యూనిట్లు, తదితర కీలక సైనిక, శాస్త్రీయ స్థావరాలే లక్ష్యంగా ఉన్నాయి. అణుశాస్త్రవేత్తలే కాదు, ఇరాన్ సైనికాధ్యక్షుడు కూడా ఈ దాడిలో ప్రాణాలు కోల్పోవడం అరుదైన సంఘటన. అమెరికాలోనే పుట్టిన, ఐఏఈఏ గుర్తించిన అణు ఒప్పందాలను ఉల్లంఘించిందన్న ఆరోపణలపై దాడికి మౌలిక ఆధారాలు సిద్ధమయ్యాయి.

**‘ఆపరేషన్ రైజింగ్ లయన్’ ముందస్తు రక్షణా చర్యా? దౌర్జన్యమా?**

నెతన్యాహూ నాయకత్వంలో “ఆపరేషన్ రైజింగ్ లయన్” పేరుతో సాగిన ఈ దాడులపై మతభేదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ చర్యను నెతన్యాహూ “ఆత్మరక్షణ చర్య”గా చాటి చెప్పినా, గాజా వంటి ప్రాంతాల్లో ఇప్పటికే పాశవికంగా ప్రవర్తించిన ఇజ్రాయెల్‌ను చూసిన ప్రపంచం, ఈ ప్రకటనపై ఆలోచనలలో పడకుండా ఉండలేకపోతున్నది.

ఇరాన్‌లో 150 మందికి పైగా సాధారణ ప్రజల మృతి, వేలాది మందికి గాయాలు, దేశవ్యాప్తంగా భయానక గందరగోళం %-% ఇవన్నీ దాడుల మరొక తిమ్మిరి వైపు చూపిస్తున్నాయి.

అణు ముప్పు నిజమా లేక బానిసమనోమతం?

ఇరాన్ ఇప్పటికే 400 కేజీల శుద్ధ యురేనియాన్ని నిల్వ చేసిందని పాశ్చాత్య నిఘా సంస్థలు పేర్కొన్నాయి. తొమ్మిది అణుబాంబుల తయారీకి ఇది సరిపోతుందని నెతన్యాహూ ప్రకటించడంలో ఒక తీవ్ర హెచ్చరిక దాగి ఉంది. కానీ, ఇది నిజంగా భయపడాల్సిన ముప్పా? లేక అమెరికా-ఇజ్రాయెల్ ద్వయాధికారం ప్రపంచాన్ని తలకిందుల చేసే కుట్రా?

ఐఏఈఏ బోర్డు తీర్మానం వల్ల దాడికి ప్రేరణ లభించినట్లు అనిపించినా, దాని వెనుక ఒప్పందాల వ్యతిరేక రాజకీయ పథకాలు, ఎన్నికల ముందు చతురంగం ఆడే నాయకులు, నైతికత కన్నా ప్రాధాన్యత ఉన్న భవిష్య రాజకీయ లబ్ధులు ఉన్నాయని అనిపించకుండా ఉండదు.

**అమెరికా పాత్ర గుణపాఠమా? గజిబిజి పాఠమా?**

ట్రంప్, ఓపెన్‌గా ఈ దాడులపై స్పందిస్తూ, “ఇది ముందే నేను హెచ్చరించిన రోజు ఇది 61వ రోజు” అని ట్వీట్ చేయడం అనేక సందేహాలకు దారితీస్తుంది. ఒబామా కాలంలో కుదిరిన అణు ఒప్పందాన్ని 2018లో తుంగలో తొక్కినటువంటి ట్రంప్, ఇప్పుడు మళ్లీ ఒప్పందం కోసం ప్రయత్నిస్తున్నారంటే... అది ఒక వ్యూహాత్మక నాటకమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఇరాన్ తన అణుశక్తి వినియోగాన్ని సాంకేతికంగా వినియోగిస్తుందా? లేక ప్రపంచానికి ముప్పు కలిగించేలా మారుతుందా? అనే ప్రశ్నకు సమాధానం ఇచ్చేది ప్రస్తుతం ట్రంప్, నెతన్యాహూ లాంటి వ్యక్తుల ప్రవర్తనలే.

ముందు చర్చలు, ఇప్పుడు చర్చలకు అడ్డుపడే దాడులు ఒమాన్‌లో జరగాల్సిన అమెరికా-ఇరాన్ చర్చలకు ఈ దాడులు విఘాతం కలిగించాయి. ఒకవైపు చర్చలు సాగిస్తూనే, మరోవైపు సైనిక దాడులు చేయడం... ఇది కూటముల అసమర్థతకు ప్రతీక. ఇది మానవతా విలువల పరాజయం కూడా.

చివరగా యుద్ధం గెలుపును కాదు, మానవత్వం కొందర్ని కాపాడుతుంది

ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య మరోసారి తెరపైకి వచ్చిన ఈ ఘర్షణ ప్రపంచ మానవ సమాజానికి తీవ్ర హెచ్చరిక. ఒక అణు ఒప్పందం వల్ల మనకు కనీసం కొన్ని సంవత్సరాల ఉపశమనం లభించింది. అదే ఇప్పుడు పోయింది. అణుయుద్ధం అంటే అనేక దేశాలు తలకిందులయ్యే అవకాశం. ముస్లిం ప్రపంచం, అమెరికా మిత్రదేశాలు - ఇవన్నీ అతి త్వరలో ఈ సంఘర్షణలో భాగమయ్యే ప్రమాదం ఉంది.ఇది ఖచ్చితంగా ఒక దేశానికి చెందిన యుద్ధం కాదు.

ఇది ప్రపంచానికి సిగ్నల్ - అణుయుద్ధం ఇక కాదన్న బలమైన ఒప్పందాలను వెంటనే కుదర్చుకోకపోతే, మానవ చరిత్ర మరో చీకటి పునాది మీద అడుగుపెడుతుంది.

భక్తి

## అంతరంగంతో వినాలి



మంచి ఉపమానాలతో, సామాన్యులకైనా చక్కగా అర్థమయ్యేలా హితవు చెప్పేవాడు ఏసుక్రీస్తు. ఆయన బోధల్లో వెల్లడించే ఎంతటి నిగూఢ సత్యమైనా సులువుగా అవగతమయ్యేది. అలాంటి కథల్లో ఇది ఒకటి. “ఆధ్యాత్మిక విషయాలు మామూలు చెవులతో వింటే గ్రహించడం కష్టం. వాటిని ఆత్మీయమైన అంతరంగంతో వినాలి” అంటూ ఈ కథను ఆయన ప్రారంభించాడు.ఒక రైతు తన భూమిని దున్ని, విత్తనాలు చల్లడానికి సిద్ధమయ్యాడు. అతను విత్తనాలు చల్లుతూ ఉంటే... వాటిలో కొన్ని దారి పక్కన పడిపోయాయి. పక్షులు వచ్చి వాటిని మింగేశాయి. మరి కొన్ని మట్టి ఎక్కువగా లేని రాతి నేలలో పడ్డాయి. అవి ఎండకు మాడి పోయాయి. ఇంకొన్ని ముళ్ళ పొదల్లో పడ్డాయి. ఆ పొదలు వాటిని ఎదగనివ్వకుండా చేశాయి. మిగిలినవి సారవంతమైన నేల మీద పడ్డాయి. అవి ఒక్కొక్కటీ ముప్ఫై మొదలు నూరింతల వరకూ ఫలించాయి.

అలాగే ఒక వ్యక్తి ఎంతోమందికి నీతిసారాన్ని బోధిస్తున్నప్పటికీ... వాటిని గ్రహించే విషయంలో వ్యత్యాసాలు ఉంటాయి. అందరూ వాటిని వింటారు. కానీ కొందరి మనసుల్లో తిష్ట వేసుకొని ఉన్న చెడ్డ బుద్ధి వాటిని పక్కకు నెట్టేస్తుంది. దారి పక్కన పడిన విత్తనాలు అలాంటివే. మరి కొందరి మనసుసుల్లో ఆ మాటలు బాగా నాటుకోవు. అవి రాతి నేల మీద పడిన విత్తనాల్లాంటివి. ఇంకొందరు ఆ బోధలను విన్నప్పటికీ... ఐహిక బంధాలు, ధన వ్యామోహాలు వాటిని అణచివేస్తాయి. ఇవి ముళ్ల పొదల్లో పడిన విత్తనాలు. బోధను చక్కగా విని, వాటిని బాగా అర్థం చేసుకొని, పాటించేవారు కొందరు ఉంటారు. వారు సారవంతమైన నేలలో పడిన విత్తనాల్లా ప్రయోజకులవుతారు. అందరూ ఆ విధంగా కావాలనేది ఏసు ఆకాంక్ష.ఆ రైతు విత్తనాలు చల్లిన విధానం ఒక ఉపమానం మాత్రమే కాదు %-% అది మన జీవితాలపై ఒక దీర్ఘమైన సందేశం. విత్తనం అంటే దైవ బోధ. దానిని ఎవరు ఎలా స్వీకరిస్తున్నారన్నదే అసలు విషయం. పక్కదారి అంటే అసంఖ్యాక వ్యాకులతలతో, ధ్వంసకరమైన ఆలోచనలతో నిండిన మనస్సు. ఆ పక్షుల్లా చిత్తాన్ని ఖాళీ చేసేస్తాయి.రాతి నేలలో పడిన విత్తనం అలా ఎండిపోయినట్టే, కొంతమంది భావోద్వేగంతో వింటారు కానీ ఆ మట్లకు ప్రాణం పోసే స్థిరత్వం ఉండదు. బోధల బీజం అంతరంగాన్ని చేరక ముందే తలతిప్పేస్తారు. ముళ్ల పొదలు మన దైనందిన సమస్యలు, ఆందోళనలు, స్వార్థం, ధన వ్యామోహం. ఇవి ఎంతటి మంచి మాటలైనా అణచేస్తాయి.

కానీ...కొంతమంది మనసులు సారవంతమైన నేలలవంటివి. వారు వినేది హృదయంతో. ఆ మాటలు వారిలో ముల్లలు కాక, మల్లెల్లా విరుస్తాయి. ఒక్కో మాట వారికి మార్గదర్శిగా మారుతుంది. అలాంటి వారు మాత్రమే ఆ బోధకు ప్రతిఫలంగా ముప్పై, అరవై, నూరు రెట్లు ఫలాన్ని ఇస్తారు తమ జీవితాల్లోను, ఇతరుల జీవితాల్లోను.ఇందులో ఉన్న అసలైన సందేశం ఏమిటంటే శ్రవణం సరిపోదు. మనసుతో వినాలి. విచక్షణతో గ్రహించాలి. ఆత్మతో అనుసంధానం కావాలి.

## ఇంకా గుర్తుదొరకని విజయ్ రూపానీ మృతదేహం.. కొనసాగుతున్న గుర్తింపు ప్రక్రియ..!

**అహ్మదాబాద్-నవభూమి:**అహ్మదాబాద్ విమాన ప్రమాదం లో మరణించిన వారి మృతదేహాలను గుర్తించే ప్రక్రియ కొనసాగుతున్నది. ఇప్పటివరకు కేవలం 31 మంది మృతదేహాలను మాత్రమే గుర్తించారు. గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ మృతదేహాన్ని కూడా ఇంకా గుర్తించలేకపోయారు.ఇప్పటికే ఆయన రక్తసంబంధీకుల డీఎన్ఏను సేకరించిన



అధికారులు ఆ డీఎన్ఏతో సరిపోలే శరీర భాగాల కోసం వెతుకుతున్నారు. అదేవిధంగా మిగతావారి మృతదేహాలను కూడా గుర్తించే ప్రక్రియ కొనసాగుతున్నది. గత గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన విమానం టేకాఫ్ అయిన తర్వాత కొన్ని సెకన్‌లలోనే బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కూలిపోయింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 242 మందికిగాను 241 మంది ప్రాణాలు కోల్పోయారు. రమేశ్ విశ్వాస్ అనే ఒక వ్యక్తి మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. అదేవిధంగా హాస్టల్ భవనంలో ఉన్న వైద్యులు, సిబ్బంది కూడా 24 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిలో కూడా మరో 14 మంది మరణించారు. దాంతో ఈ ప్రమాదంలో మొత్తం మృతుల సంఖ్య 279కి చేరింది.

## విజయ్ రూపానీ మృతదేహం గుర్తింపు.. రాజ్‌కోట్‌లో అంత్యక్రియలు..!



**అహ్మదాబాద్-నవభూమి:** అహ్మదాబాద్ లో మూడు రోజుల క్రితం జరిగిన విమాన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ మృతదేహాన్ని గుర్తించారు. రూపానీ రక్తసంబంధీకుల డీఎన్ఏ తో ఘటనా స్థలంలో సేకరించిన శరీర భాగాల డీఎన్ఏ మ్యాచ్ అయ్యింది. ఆదివారం మధ్యాహ్నం 11.10 గంటలకు డీఎన్ఏ టెస్టుకు సంబంధించిన ఫలితాలు వచ్చాయి.

రూపానీ మృతదేహం గుర్తించిన అధికారులు ఆదివారం మధ్యాహ్నం ఆయన కుటుంబసభ్యులకు అప్పగించారు. రాజ్‌కోట్‌లో ఆయన అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో రూపానీ అంత్యక్రియలు జరగనున్నాయి. కాగా గత గురువారం అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన విమానం కొన్ని సెకన్‌లలోనే కుప్పకూలింది.ఈ ప్రమాదంలో విజయ్ రూపానీతోపాటు ఆ విమానంలో ఉన్న 241 మంది ప్రాణాలు కోల్పోయారు. రమేశ్ విశ్వాస్ అనే ఒక్క వ్యక్తి మాత్రమే గాయాలతో బయటపడ్డారు. అదేవిధంగా విమానం బీజే మెడికల్ కాలేజీ హాస్టల్‌పై పడటంతో అందులోని పలువురు వైద్యులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. గాయపడ్డ వారిలో కూడా పరిస్థితి విషమించి కొందరు ప్రాణాలు కోల్పోయారు. దాంతో బీజే హాస్టల్ మృతుల సంఖ్య 38కి పెరిగింది. మొత్తం మృతుల సంఖ్య 279కి చేరింది.

## మోదీ రిటైర్‌మెంట్ ప్రకటించి.. అమిత్‌షాను ప్రధానిని చేయాలి.. కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు



**అహ్మదాబాద్-నవభూమి:**అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ విమాన ప్రమాదానికి బాధ్యత వహిస్తూ పౌరవిమానయాన శాఖ మంత్రిగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విమానయాన శాఖ ఎంతో క్లిష్టమైనదని.. చిన్నవాడైన రామ్మోహన్ నాయుడికి ఏవియేషన్‌పై అవగాహన లేదని అన్నారు. రామ్మోహన్ ఒక్క గంట కూడా విమానయాన రంగం గురించి చదవలేదని పేర్కొన్నారు. అందుకే రామ్మోహన్ నాయుడిని భర్తరఫ్ చేసి, ఏవియేషన్‌పై అనుభవం ఉన్న ఎంపీకి విమానయాన శాఖ బాధ్యతలు అప్పగించాలని ప్రధాని మోదీని కోరారు.రామ్మోహన్ నాయుడితో తనకు వ్యక్తిగత గొడవలు ఏమీ లేవని కేఏ పాల్ స్పష్టం చేశారు. ఆయనకు కేబినెట్‌లో ఇంకా వేరే పదవి రావాలని కోరుకుంటానని అన్నారు. కానీ భారత ప్రతిష్టను దృష్టిలో ఉంచుకుని విమానయాన శాఖ మంత్రి పదవి నుంచి రామ్మోహన్ నాయుడిని తొలగించాలని కోరారు. ప్రధాని మోదీపై అనేక దేశాల నుంచి ఒత్తిడి రాకముందే రామ్మోహన్ నాయుడు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ కూడా రిటైర్‌మెంట్ ప్రకటించాలని.. ప్రధాని బాధ్యతను అమిత్‌షాకు అప్పగించాలని డిమాండ్ చేశారు.

## కిందకెళ్లిపోతోంది బయటికొచ్చిన పైలట్ ఆఖరి సందేశం



**న్యూఢిల్లీ-నవభూమి:** అహ్మదాబాద్‌లో కూలిన ఎయిరిండియా విమానానికి సంబంధించి దాని పైలట్ ఆడియో సందేశం ఒకటి బయటికొచ్చింది. కేవలం ఐదు సెకన్ల వ్యవధి ఉన్న ఆ మెసేజ్‌లో కెప్టెన్ సమిత్ సభ్రావల్ మాట్లాడుతూ 'మేడే.. మేడే.. మేడే.. నో పవర్.. నో థ్రస్ట్.. గోయింగ్ డౌన్(కిందకు వెళ్లి పోతోంది)' అని పేర్కొన్నారు. ఆ వెంటనే విమానం కూలిపోయింది.

**కూలడానికి ముందు ట్రిప్‌లో సాఫీగా ప్రయాణం**

ఎయిర్ ఇండియా డ్రీమ్‌లైనర్ విమానం గురువారం అహ్మదాబాద్‌లో కూలడానికి ముందు అందులో ఎలాంటి సమస్యలు కనిపించలేదని పౌరవిమానయాన శాఖ తెలిపింది. అంతకుముందే అది పారిస్ నుంచి ఢిల్లీకి, అక్కడి నుంచి అహ్మదాబాద్‌కు ప్రయాణించినట్టు పేర్కొంది. విమాన దుర్ఘటన తర్వాత తొలిసారి శనివారం మీడియా సమావేశం నిర్వహించిన పౌర విమానయాన శాఖ ఈ విషయాన్ని వెల్లడించింది. విమానం కూలిపోవడానికి ముందు పైలట్ 'మేడే' కాల్ చేశారని, వెంటనే అప్రమత్తమైన ఏటీసీ పైలట్‌ను సంప్రదించేందుకు ప్రయత్నించగా స్పందించ లేదని విమానయానశాఖ కార్యదర్శి సమీర్‌కుమార్ తెలిపారు. విమానం టేకాఫ్ అయిన నిమిషం తర్వాత రెండు కిలోమీటర్ల దూరంలోని మేఘని నగర్‌లో కూలిపోయినట్టు వివరించారు.

## ఆవిష్కరణకు ముందే పగిలిన ఫలకం ప్రియాంక గాంధీకి చేదు అనుభవం



**వయనాడ్-నవభూమి:** కేరళలోని వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రాకు శనివారం చేదు అనుభవం ఎదురైంది. ఆమె వయ్యంపల్లి, మనంతవాడిలో పురపాలక సంఘ భవనానికి శంకుస్థాపన చేయడానికి వచ్చినప్పుడు ఇది జరిగింది.

ఈ కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన వేదికపై ఉన్న ఓ నామ ఫలకం (నేమ్ ప్లేట్)ను ఆమె ఆవిష్కరించాల్సి ఉంది. కానీ ఆవిష్కరించడానికి ముందే అది హఠాత్తుగా కింద పడిపోయి పగిలిపోయింది. దీంతో ఆమె అవాక్కయ్యారు. ఈ ఘటన పట్ల ఆమె దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ వీడి యో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నది.

# తెలంగాణ, కేంద్రానికి అసదుద్దీన్ ఒవైసీ రిక్వెస్ట్



**హైదరాబాద్ – నవభూమి:**ఇరాన్, ఇజ్రాయేల్ పరస్పర దాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికు చేరుకున్నాయి. దీంతో ఇరాన్‌లోని భారతీయుల భద్రతపై ఆందోళన నెలకుంది. ఈ నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న భారతీయ విద్యార్థులను వీలైనంత త్వరగా స్వదేశానికి తీసుకురావాలని తెలంగాణ, కేంద్ర ప్రభుత్వాలకు హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ రిక్వెస్ట్ చేశారు. ఇరాన్‌లోని టెహ్రాన్ యూనివర్సిటీలో 140 మంది మెడికల్ స్టూడెంట్లు సహా సహా మొత్తం 1,595 మంది విద్యార్థులు, మరో 180 మంది భారతీయ యాత్రికులు ఇరాక్‌లో చిక్కుకున్నారని తెలిపారు. ఇప్పటికే ఇరాన్‌లో భారత దౌత్యవేత్త ఆనంద్ ప్రకాశ్‌ను సంప్రదించి వారి వివరాలను అందజేశానని చెప్పారు. తక్షణమే వారిని అక్కడ నుంచి సురక్షితంగా తీసుకురావాల్సిన అవసరం ఉందని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, తెలంగాణ ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.కాగా, ఇరాన్, ఇజ్రాయేల్ పరిస్థితులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం ఓ కీలక ప్రకటన చేశారు. 'ఇరాన్‌పై జరిగిన దాడికి అమెరికాకు ఎలాంటి సంబంధం లేదు' అని స్పష్టం చేశారు. ఇరాన్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యాలయం, అణు ప్రాజెక్టులను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయేల్ దాడులు చేసినట్లు టెహ్రాన్ ప్రకటించింది.'తమపై దాడికి ప్రయత్నిస్తే అమెరికా సాయుధ దళాల సంపూర్ణ బలం, శక్తి ఇరాన్‌పై ఎప్పుడూ చూడని స్థాయిలో విరుచుకుపడుతుది' అని ట్రంప్ హెచ్చరించారు. 'ఇరాన్‌పై జరిగిన దాడికి అమెరికాకు ఎలాంటి సంబంధం లేదు. కానీ, ఇరాన్ మా మీద ఏ రూపంలో అయినా దాడికి ప్రయత్నిస్తే, అమెరికా సైనిక శక్తి పూర్తిస్థాయిలో స్పందిస్తుంది.. అది మీరు ఎప్పుడూ చూడనిది అయి ఉంటుంది' అని హెచ్చరికలు చేశారు."ఇరాన్, ఇజ్రాయేల్ మధ్య ఒప్పందాన్ని తాను సులభంగా సాధించగలుగుతాను. ఈ రక్తపాతం ముగించేలా జరగడానికి నేను సిద్ధంగా ఉన్నాను" అని పేర్కొన్నారు. అదే సమయంలో, ఒమన్‌లో ఆదివారం జరగాల్సిన అమెరికా-ఇరాన్ అణు చర్చలు రద్దయ్యాయి. ఈ నేపథ్యంలో 'ఇరాన్ ఒక ఒప్పందానికి రావాల్సిందే. లేకపోతే వాళ్లకు ఏమీ మిగలదు' అని ట్రంప్ హెచ్చరించారు.

ఈక్రమంలో ఇజ్రాయేల్ డిఫెన్స్ ఫోర్సెస్ ఆదివారం తెల్లవారుజామున ప్రకటన చేస్తూ.. 'ఇరాన్ అణు ఆయుధ ప్రాజెక్టుతో సంబంధిత టార్గెట్లపై విస్తృతమైన దాడులు పూర్తి చేశాం' అని తెలిపింది. ఇజ్రాయేల్ లక్ష్యాల్లో ఇరాన్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యాలయం, %ఖ్రాచీణ% అణు ప్రాజెక్టు, ఇరాన్ అణ్వాయుధాలు భద్రపరిచిన ప్రదేశం ఉన్నాయి.అటు, ఇరాన్ సైతం మిస్సైళ్లు, డ్రోన్లను ప్రయోగించి, ఇజ్రాయేల్‌లోని ఇంధన మౌలిక సదుపాయాలు, ఫైటర్ జెట్ ఫ్యూయల్ తయారీ కేంద్రాలపై దాడిచేసింది. ఇరాన్ దాడుల్లో కనీసం 7 మంది మృతి చెందారు, వారిలో 10 ఏళ్ల బాలుడు, 20లలో ఉన్న మహిళా ఒకరు ఉన్నారు. దాడుల అనంతరం జెరూసలేం, టెల్ అవీవ్‌లో హెచ్చరిక సైరన్లు మోగించారు.

పశ్చిమాసియాలో సంక్షోభానికి ఇజ్రాయేల్ చేపట్టిన ఆపరేషన్ రైజింగ్ లయన్ కారణం. శుక్రవారం ఈ ఆపరేషన్ ప్రారంభించింది. దీని ప్రధాన లక్ష్యం: ఇరాన్ అణు సామర్థ్యాన్ని దెబ్బతీయడం. 'ఇజ్రాయేల్ మనుగడకే ముప్పుగా మారిన ఇరాన్ ప్రమాదాన్ని తగ్గించేందుకు ప్రారంభించాం... ఈ ముప్పు తొలగించేవరకు ఆపరేషన్ కొనసాగుతుంది' అని స్పష్టం చేశారు. ఈ దాడుల్లో ఇరాన్ అణు కార్యక్రమంలో కీలకంగా ఉన్న శాస్త్రవేత్తలు, ఉన్నతాధికారులు మృతిచెందారు.

### ఎయిరిండియా విమానం కూలిపోవడానికి

# టర్కీ సంస్థే కారణమా?



**న్యూఢిల్లీ-నవభూమి:**గతవారం జరిగిన గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై టర్కీ స్పందించింది. ఆ విమానానికి తమ సంస్థకు చెందిన టర్కిష్ టెక్నిక్ విమాన నిర్వహణ సేవలు అందించలేదని తేల్చి చెప్పింది. సోషల్ మీడియాలో పలువురు పెడుతోన్న పోస్టులు ఇది భారత్-టర్కీ సంబంధాలపై దుష్ప్రచారంగా పేర్కొంది. తాము బోయింగ్ 777 విమానాలకే సేవలు అందిస్తామని, ప్రమాదానికి గురైన డ్రీమ్‌లైనర్‌కు కాదని స్పష్టం చేసింది. ఈ ఘటనపై భారతీయుల బాధను పంచుకుంటున్నామని టర్కీ తెలిపింది.

నాలుగు రోజుల కిందట గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ప్రమాదానికి గురైన ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం రక్షణ సేవల నిర్వహణలో తమ దేశ సంస్థ ప్రమేయం ఉన్నట్టు వచ్చిన ఆరోపణలను టర్కీ ఖండించింది. టర్కీ డైరెక్టరేట్ ఆఫ్ కమ్యూనికేషన్స్‌కు చెందిన డిజ్ఇన్‌ఫర్మేషన్ కౌంటర్ సెంటర్ ప్రకారం.. టర్కిష్ టెక్నిక్ సంస్థ విమానానికి నిర్వహణ సేవలు అందించిందన్న విషయంలో తప్పుడు ప్రచారం జరుగుతోందని స్పష్టం చేసింది. 'ప్రమాదానికి గురైన విమానానికి టర్కిష్ టెక్నిక్ నిర్వహణ చేసిందన్న ఆరోపణలు.. టర్కీ-భారత సంబంధాలపై దుష్ప్రచారంగా భావించాలి' అని ఎక్స్ లో ప్రకటించింది.జూన్ 12 గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన వెంటనే బీజే మెడికల్ కాలేజ్ హాస్టల్ ప్రాంగణంలో కూలిపోయింది. ఈ ప్రమాదంలో విమానంలోని 230 మంది ప్రయాణికులు, గ్రౌండ్ సిబ్బంది సహా 241మంది మరణించారు. ఒక ప్రయాణికుడు మాత్రమే అద్భుతంగా ప్రాణాలతో బయటపడ్డారు. చనిపోయినవారిలో గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపానీ ఉన్నారు.టర్కిష్ టెక్నిక్ తమ ప్రకటనలో '2024, 2025లో ఎయిర్ ఇండియాతో తమ ఒప్పందం ప్రకారం తమ సంస్థ కేవలం 777-రకం వైడ్‌బాడీ విమానాలకే నిర్వహణ సేవలు అందిస్తుందని తెలిపింది. ఈ ప్రమాదానికి గురైన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ ఎయిర్‌క్రాఫ్ట్ ఆ ఒప్పంద పరిధిలోకి రాదు' అని స్పష్టం చేసింది. ప్రస్తుతం టర్కీ టెక్నిక్, ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 రకానికి ఎప్పుడూ నిర్వహణ అందించిన దాఖలాలు లేవని పేర్కొంది. ఎయిరిండియా ప్రమాదం వెనుక టర్కీ హస్తం ఉన్నట్టు వస్తోన్న ఆరోపణలను ఖండించింది.

ప్రమాదానికి గురైన విమానానికి ఇటీవల మెయింటెనెన్స్ నిర్వహించిన విషయం తమకు తెలుసునని పేర్కొన్నా...'ఇది మా పరిధికి సంబంధించింది కాదు.. తదుపరి ఊహాగానాలకు అడ్డుకట్టే వేయడానికి మేము దీనిపై ప్రకటన చేస్తున్నాం' అని తెలిపింది."టర్కీ అంతర్జాతీయ రంగంలో ప్రాతినిధ్యం వహించే మా ప్రముఖ బ్రాండ్ల పరువు కాపాడేందుకు మేము పర్యవేక్షణ కొనసాగిస్తాం... అవసరమైన చర్యలు తీసుకుంటాం..ఈ విషాదకర విమాన ప్రమాదంపై భారతీయుల బాధ, ఆవేదనను మేము టర్కీ ప్రజల తరపున పూర్తిగా పంచుకుంటున్నాం" అని పేర్కొంది.

ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు మద్దతు తెలిపిన టర్కీపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైన సంగతి తెలిసిందే. దీంతో భారతీయులు బాయ్‌కాట్ టర్కీకి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో దేశంలోని ప్రముఖ విమానాశ్రయాల్లో గ్రౌండ్ డ్యూటీ సేవలు నిర్వహించే టర్కీ సంస్థ సెలెబ్‌కు ప్రభుత్వమే మే 15న భద్రతా అనుమతి రద్దు చేసింది. ఈ నిర్ణయం ప్రకటించిన దాదాపు నెల రోజుల్లోనే ఎయిరిండియా విమాన ప్రమాదం జరగడంతో టర్కీ సంస్థపై అనుమానాలు వ్యక్తమయ్యాయి.

# నీట్ యూజీ ఫలితాల్లో భారీ మోసం..

### రూ.90 లక్షలు వసూలు, ఇద్దర్ని అరెస్ట్ చేసిన సీబీఐ



**న్యూఢిల్లీ-నవభూమి:** నీట్ యూజీ స్కోర్ బాగోతం వెలుగు చూసింది. ఈ మోసం వెలుగులోకి రావడంతో సీబీఐ రంగంలోకి దిగింది. నీట్ స్కోర్లను తారుమారు చేస్తామంటూ విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డబ్బులు వసూలు చేసిన ఇద్దరు నిందితులను సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అధికారులతో సంబంధాలు ఉన్నాయని తల్లిదండ్రులను నమ్మించి.. వారి నుంచి రూ.90 లక్షలు వసూలు చేసినట్లు తేలింది. విద్యార్థుల తల్లిదండ్రులుగా నటిస్తూ నిందితులను సీబీఐ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

మహారాష్ట్ర రాజధాని ముంబైలో నీట్ స్కామ్ బయటికి వచ్చింది. నీట్ పరీక్షలకు సంబంధించిన భారీ స్కోర్ బాగోతం వెలుగు చూసింది. నీట్ స్కోర్లను తారుమారు చేస్తామంటూ నీట్ పరీక్షలు రాసిన అభ్యర్థుల తల్లిదండ్రుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరు నిందితులను సీబీఐ అరెస్ట్ చేసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి సీబీఐ అధికారులు దర్యాప్తు చేపట్టారు. అరెస్ట్ అయిన నిందితులు సోలాపూర్‌కు చెందిన సందీప్ షా, నవీ ముంబైకి చెందిన సలీం పాటిల్ అని గుర్తించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)లో తమకు అధికారులతో సంబంధాలు ఉన్నాయని చెప్పి నీట్ అభ్యర్థులను, వారి తల్లిదండ్రులను నిందితులు ఇద్దరూ మోసం చేసినట్లు ఆరోపణలు రావడంతో సీబీఐ అధికారులు రంగంలోకి దిగి.. పక్కా ప్లాన్ వేసి నిందితులను పట్టుకున్నారు.ముఖ్యంగా నీట్ యూజీ 2025 పరీక్షలో తక్కువ స్కోర్ వచ్చిన అభ్యర్థుల మార్కులను తారుమారు చేసి.. ఎక్కువ మార్కులు వేస్తామని చెప్పి వారికి హామీ ఇచ్చి డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు. ఈ క్రమంలోనే ఈ ఇద్దరు తల్లిదండ్రుల నుంచి రూ. 90 లక్షలు వసూలు చేసినట్లు సీబీఐ అధికారుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. సీబీఐ అధికారులు వెల్లడించిన సమాచారం ప్రకారం.. ఈ స్కామ్‌ను ఛేదించడానికి అధికారులు ప్రత్యేక వ్యూహాన్ని అనుసరించారు. నీట్ అభ్యర్థుల తల్లిదండ్రులుగా నటిస్తూ సీబీఐ అధికారులు నిందితుడు సందీప్ షాను ముంబైలోని లోయర్ పరేల్‌లో ఉన్న ఒక ఫైవ్ స్టార్ హోటల్‌లో కలిశారు. ఈ భేటీలో సందీప్ షా పలువురి తల్లిదండ్రుల నుంచి రూ.90 లక్షలు డిమాండ్ చేశాడు. బేరసారాల తర్వాత.. ఒక్కో అభ్యర్థికి రూ.87.5 లక్షలకు డీల్‌ను కుదుర్చుకున్నట్లు వెల్లడించారు.నీట్ యూజీ పరీక్షలో అర్హత సాధించడానికి అవసరమయ్యే స్కోర్‌లను అభ్యర్థులకు వచ్చేలా చూసేందుకు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అధికారుల సహాయంతో తాము ప్రయత్నాలు చేస్తామని.. ఆ అధికారుల్లో తమకు తెలిసిన వారు ఉన్నారని విద్యార్థుల తల్లిదండ్రులను సందీప్ షా నమ్మించాడు. అయితే ఈ భేటీలోనే తల్లిదండ్రుల రూపంలో ఉన్న సీబీఐ అధికారులు సందీప్ షాను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అనంతరం విచారణ జరపగా.. ఈ మోసంలో సలీం పాటిల్, జావేద్ అలీ పాటిల్ అనే మరో ఇద్దరు వ్యక్తుల ప్రమేయం కూడా ఉన్నట్లు తేలింది. ప్రస్తుతం సలీం పాటిల్, సందీప్ షాలను అరెస్ట్ చేసిన సీబీఐ అధికారులు.. ఈ కేసులో మరింత లోతైన దర్యాప్తును కొనసాగిస్తున్నారు.

## జిప్‌లైన్‌పై వేలాడుతూ వెళ్తున్న బాలిక.. తర్వాత ఏం జరిగిందంటే?

**సిమ్లా-నవభూమి:** పదేళ్ల బాలిక జిప్‌లైన్‌పై వేలాడుతూ వెళ్తుండగా బెల్ట్ తెగిపోయింది. దీంతో 30 అడుగుల లోయలో ఆమె పడిపోయింది. తీవ్రంగా గాయపడిన ఆ బాలిక పరిస్థితి విషమంగా ఉన్నది. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన ప్రఫుల్ల బిజ్వే, తన భార్య, కుమార్తెతో కలిసి వేసవి సెలవులకు విహారయాత్రగా హిమాచల్ ప్రదేశ్ వెళ్లారు.కాగా, జూన్ 8న పదేళ్ల త్రిషా బిజ్వే మనాలిలోని జిప్‌లైనింగ్‌పై వేలాడుతూ వెళ్లింది. అయితే ఆమె గాలిలో ఉండగా సేఫ్టీ బెల్ట్ తెలిపోయింది. దీంతో సుమారు 30 అడుగుల లోయలో ఆ బాలిక పడిపోయింది. కాళ్లు విరగడంతోపాటు ఆమె తీవ్రంగా గాయపడింది. త్రిషాకు తొలుత మనాలిలో వైద్య సహాయం అందించారు. ఆ తర్వాత చండీగఢ్‌లోని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె నాగ్‌పూర్‌లోని ఒక ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందున్నది.మరోవైపు తమ కుమార్తె త్రిషా పరిస్థితి విషమంగా ఉన్నదని కుటుంబ సభ్యులు తెలిపారు. జిప్‌లైన్ నిర్వాహకులు తగిన భద్రతా విధానాలు పాటించలేదని ఆరోపించారు. జిప్‌లైన్ ఆపరేటర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత తక్షణ సహాయం అందలేదని విమర్శించారు. కాగా, జిప్‌లైన్ బెల్ట్ తెగడంతో ఆ బాలిక ఎత్తు నుంచి కింద పడిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## విమానం దగ్గర నుంచి వెళ్తుండటంతో వీడియో తీశా.. కానీ ఇంతలో..!



**అహ్మదాబాద్-నవభూమి:**అహ్మదాబాద్ లో గత గురువారం ప్రమాదవశాత్తు విమానం కుప్పకూలిన ఘటనకు సంబంధించిన ఓ వీడియో టీవీల్లో , సోషల్ మీడియాలో మళ్లీమళ్లీ చూపిస్తున్నారు. విమానం కొత్త ఎత్తుకు వెళ్లిన తర్వాత క్రమంగా డౌన్ అవుతూ కూలిపోయిన దృశ్యాలు ఆ వీడియోలో ఉన్నాయి. ఆ వీడియోను అహ్మదాబాద్‌కే చెందిన ఆర్యన్ ఆసరి అనే యువకుడు తీసినట్లు వెల్లడైంది.

%ఇదే విషయమై ఆర్యన్ ఆసరిని మీడియా ప్రశ్నించగా అతను ఆ సందర్భాన్ని వివరించాడు. విమానం చాలా తక్కువ ఎత్తులో తనకు దగ్గర నుంచి వెళ్తుండటంతో నా స్నేహితులకు చూపిద్దామని మొబైల్‌లో వీడియా తీయడం మొదలుపెట్టానని, ఆ తర్వాత కొన్ని సెకన్‌లలోనే విమానం కిందకు దిగుతూ పెద్ద శబ్ధంతో పేలిపోయిందని చెప్పాడు.సమీపంలోనే విమానాశ్రయం ఉండటంతో ఆ విమానం ల్యాండ్ అవుతుందని తాను భావించానని, ప్రమాదవశాత్తు ఆ విమానం పడిపోతున్నదని తాను అనుకోలేదని ఆర్యన్ తెలిపాడు. విమానం కూలిపోగానే ఒక్కసారిగా దట్టంగా మంటలు ఎగిసిపడ్డాయని చెప్పాడు. దాంతో తనకు చాలా భయమేసిందని అన్నాడు. వీడియోను ముందుగా తన సోదరికి, తండ్రికి చూపించానని, ఆ తర్వాత ఒకరి నుంచి ఒకరికి మీడియా దాకా వెళ్లిందని చెప్పాడు.కాగా గత గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం.. టేకాఫ్ అయిన కొన్ని సెకన్‌లలోనే కుప్పకూలింది. ఎయిర్‌పోర్టు సమీపంలోనే ఉన్న బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై పడింది. విమానం కూలుతున్నప్పుడు ఆర్యన్ ప్రత్యక్షంగా చూడటమేగాక, వీడియో తీశాడు.ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది, హాస్టల్‌లోని 38 మంది కలిపి మొత్తం 279 మంది ప్రాణాలు కోల్పోయారు. విమానంలో మొత్తం 242 మంది ఉండగా కేవలం రమేష్ విశ్వాస్ అనే ఒక్క వ్యక్తి మాత్రమే ప్రాణాలతో బయటపడ్డాడు. హాస్టల్‌లో ఉన్న వారిలో 24 మంది ఘటన జరిగినప్పుడే చనిపోగా చికిత్స పొందుతూ మరో 14 మంది ప్రాణాలు కోల్పోయారు.

## కూలిన ఎయిర్ ఇండియా విమానం నిర్వహణలో మా సంస్థకు సంబంధం లేదు: టర్కీ



**అహ్మదాబాద్-నవభూమి:** గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో జూన్ 12న కూలిన ఎయిర్ ఇండియా డ్రీమ్‌లైనర్ విమానం నిర్వహణలో తమ సంస్థకు సంబంధం లేదని టర్కీ తెలిపింది. ఈ అంశంపై వస్తున్న ఆరోపణలను ఆ దేశం ఖండించింది. టేకాఫ్ సమయంలో కూలిన ఎయిర్ ఇండియాకు చెందిన 'బోయింగ్ 787-8 విమానం నిర్వహణను టర్కిష్ టెక్నిక్ సంస్థ చేపట్టినట్లుగా వస్తున్న ఆరోపణలు అబద్ధమని తెలిపింది. టర్కీ, భారత్ మధ్య సంబంధాలపై ప్రజల్లో దురాభిప్రాయం కలిగించే తప్పుడు సమాచారమని ఆరోపించింది.కాగా, ఎయిర్ ఇండియా, టర్కిష్ టెక్నిక్ మధ్య 2024-2025లో జరిగిన ఒప్పందాల ప్రకారం బీ777 వైడ్ బాడీ విమానాలకు ప్రత్యేకంగా నిర్వహణ సేవలు అందిస్తున్నట్లు టర్కీ ప్రభుత్వం తెలిపింది. అయితే ప్రమాదానికి గురైన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ ఈ ఒప్పందం పరిధిలోకి రాదని స్పష్టం చేసింది. 'ఈ రోజు వరకు టర్కిష్ టెక్నిక్ ఈ రకమైన ఏ ఎయిర్ ఇండియా విమానానికి నిర్వహణ బాధ్యత నిర్వహించలేదు' అని పేర్కొంది.మరోవైపు కూలిన ఎయిర్ ఇండియా విమానానికి ఏ కంపెనీ చివరిగా సర్వీస్ చేసిందో అన్నది తమకు తెలుసని టర్కీ తెలిపింది. అయితే విమాన ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతున్న తరుణంలో మరిన్ని ఊహాగానాలను నివారించడానికి ఆ సంస్థ పేరును వెల్లడించడంలేదని టర్కీ చెప్పింది. విషాదకరమైన విమాన ప్రమాదంపై భారత ప్రజల దుఃఖాన్ని టర్కీ ప్రజలు హృదయపూర్వకంగా పంచుకుంటున్నారని పేర్కొంది.

## యుద్ధ విమానం అత్యవసర ల్యాండింగ్.. ఎందుకంటే..!



**న్యూఢిల్లీ-నవభూమి:** బ్రిటన్ నేవీ కి చెందిన ఓ యుద్ధ విమానం అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. భారత్ మీదుగా వెళ్తున్న -35 యుద్ధ విమానాన్ని పైలట్ అత్యవసరంగా తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయం లో ఆ విమానాన్ని ల్యాండ్ చేశారు. ఏటీసీ అధికారుల అనుమతితో ఎయిర్‌పోర్టులో విమానాన్ని దించాడు.విమానంలో ఇంధనం ఖాళీ కావడంవల్లే తిరువనంతపురం అత్యవసరంగా ల్యాండ్ చేయాల్సి వచ్చిందని అధికారులు వెల్లడించారు. ఆ యుద్ధ విమానం ఇంకా ఎయిర్‌పోర్టులోనే ఉన్నది. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.




నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
5
హైదరాబాద్
సోమవారం
16 । జూన్ । 2025

# మేఘాలయ హనీమూన్ మర్డర్‌లో మరో కార్నర్

**మేఘాలయ-న్యూఢిల్లీ-నవభూమి:** హనీమూన్ మర్డర్ కేసులో మరో కొత్త అంశం బయటపడింది. పెళ్లయిన తొమ్మిది రోజులకే భర్తని హనీమూన్ పేరుతో మేఘాలయ తీసుకెళ్లి ప్లాన్ ప్రకారం హత్య చేయించిన నవ వధువు సోనమ్, ఆమె ప్రియుడుగా భావిస్తున్న రాజ్ కుష్వాహ కలిసి దిగిన ఫొటో ఒకటి బయటపడింది. వీరిద్దరూ ఎంతో హ్యాపీగా ఆ ఫొటోకి ఫోజులిచ్చారు. రాజా రఘువంశీ హత్య కేసు దర్యాప్తులో తాజాగా బయటపడ్డ ఈ కొత్త ఫొటో ఇండోర్‌లోని విజయ్ నగర్ ప్రాంతంలో తీశారని పోలీసులు తేల్చారు. మృతుడు రాజా



రఘువంశీ అన్నయ్య సచిన్ రఘువంశీ ఈ ఫొటోపై స్పందించారు. వారిద్దరి మధ్య ఉన్న ప్రేమ.. వాళ్ల అన్ని ఫొటోల్లో స్పష్టంగా కనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇలా ఉండగా, రాజా రఘువంశీ మర్డర్‌ని ప్లాన్ చేసి ఇంప్లిమెంట్ చేసిన నిందితులంతా ప్రస్తుతం పోలీస్ కస్టడీలో ఉన్నారు. ఈ హత్య కేసులో భాగమైన సోనమ్, రాజ్ కుష్వాహ, మరో ముగ్గురి రిమాండ్ వచ్చే బుధవారం ముగియనుంది. దీంతో పోలీసులు కోర్టు నుంచి అదనంగా మరో 3 రోజుల రిమాండ్ కోరవచ్చని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. రాజాని అన్యాయంగా పొట్టనబెట్టుకున్న వీళ్లు, ఎవరో ఒక స్త్రీని హత్య చేసి శరీరాన్ని పూర్తిగా కాల్చి, ఆ డెడ్ బాడీ రాజా భార్య సోనమ్‌దిగా చూపించడానికి ప్లాన్ చేశారని మేఘాలయ పోలీసులు వెల్లడించారు. సోనమ్ కోసం తీవ్రమైన సెర్చ్ ఆపరేషన్ జరుగుతుండటంతో ఈ మర్డర్ ప్లాన్ చేశారు. అయితే, అదృష్టవశాత్తూ మరో అమాయకపు ప్రాణం బలి కాకుండా పోలీసులకు సోనమ్ చిక్కింది.

## జిప్‌లైన్ తెగడంతో 30 అడుగుల ఎత్తు నుంచి కింద పడ్డ బాలిక.. షాకింగ్ వీడియో వైరల్



**న్యూఢిల్లీ-నవభూమి:** జిప్‌లైన్ తెగడంతో ఓ బాలిక కింద పడి తీవ్ర గాయాలపాలైన ఘటన మనాలీలో వెలుగు చూసింది. దాదాపు 30 అడుగుల ఎత్తు నుంచి కింద పడ్డ బాలికకు పలు చోట్ల ఫ్రాక్చర్‌లు అయ్యాయి. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌కు చెందిన బాలిక (12) త్రిష బిజ్వే మనాలీలో విహారయాత్రకు వెళ్లిన సందర్భంగా ఈ ప్రమాదం జరిగింది. జిప్‌లైన్ ద్వారా లోయమీదుగా కిందకు వస్తుండగా ఒక్కసారిగా తాడు తెగింది. దీంతో, చిన్నారి దాదాపు 30 అడుగుల ఎత్తు నుంచి లోయలో పడిపోయింది. చిన్నారిని తీవ్ర గాయాలయ్యాయని కుటుంబసభ్యులు తెలిపారు. శస్త్రచికిత్స కూడా జరిగిందని అన్నారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు బాధిత బాలిక తండ్రి తెలిపారు.

ఇదిలా ఉంటే.. ఆదివారం ఉత్తరాఖండ్‌లో హెలికాప్టర్ కుప్పకూలింది. డెహ్రాడూన్ నుంచి కేదార్‌నాథ్ వెళ్తున్న సమయంలో గౌరికుండ్, త్రిజుగి నారాయణ్ మధ్య హెలికాప్టర్ కూలిపోయింది. ఇది ఆర్యన్ కంపెనీకి చెందిన హెలికాప్టర్ అని తెలుస్తోంది. ఈ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రతికూల వాతావరణమే ప్రమాదానికి కారణంగా సమాచారం. అంతకుముందు మరో హెలికాప్టర్ కూడా ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. ఈ వరుస ప్రమాదాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి సీరియస్ అయ్యారు. హెలీ సర్వీసులపై స్పెషల్ ఆపరేషన్ ప్రొసీజం సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

## మరో ఎయిరిండియా విమానంలో సాంకేతిక లోపం..




**న్యూఢిల్లీ-నవభూమి:** గుజరాత్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలి దగ్ధమైన ఘటనలో దాదాపు 274 మంది మరణించారు. ఈ ఘటన మరువక ముందే మరో ఎయిరిండియా విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో ఈ విమానం ఎయిర్‌పోర్ట్‌లో నిలిచిపోయింది. ఆదివారం ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్ నుంచి కోల్‌కతా వెళ్లవలసిన విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. ఆ క్రమంలో విమానాన్ని అధికారులు ఎయిర్‌పోర్ట్‌లో నిలిపివేశారు. దీంతో ఈ ఎయిర్‌పోర్ట్‌లో ప్రయాణికులు పడిగాపులు పడుతున్నారు. అయితే ఈ విమానం బయలుదేరే ముందే ఈ విషయాన్ని పైలెట్ గుర్తించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపారు. దీంతో విమానంలో సాంకేతిక లోపం ఎక్కడ తలెత్తిందనే అంశాన్ని నిపుణుల బృందం గుర్తించే పనిలో ఉంది. ఈ నేపథ్యంలో ఘజియాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రయాణికులు వేచి ఉన్నారు. ఇక ఈ విమానం ఎప్పుడు బయలుదేరుతుందనే విషయాన్ని మాత్రం అధికారులు స్పష్టమైన ప్రకటన చేయకపోవడంతో వారంతా తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## మరో హెలికాప్టర్ ప్రమాదం

**ఉత్తరాఖండ్-నవభూమి బ్యూరో:** అహ్మదాబాద్ లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన ఘటన విస్మరించకముందే మరో దుర్ఘటన సంభవించింది. ఉత్తరాఖండ్ లో ఓ హెలికాప్టర్ ప్రమాదానికి గురైంది. కుప్పకూలింది. ఈ ఘటనలో ఏడు మంది భక్తులు దుర్మరణం పాలైనట్లు సమాచారం అందుతోంది. వీరందరూ కూడా కేదార్ నాథ్ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడానికి బయలుదేరిన భక్తులుగా అధికారులు వెల్లడించారు. ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్ నుంచి బయలుదేరిన ఈ హెలికాప్టర్ తొలుత మిస్సింగ్ అయింది. గుప్తకాశీ-త్రిజుగి నారాయణ్- గౌరీకుండ్ గగనతలంపై వెళ్తున్నప్పుడు రాడార్ నుంచి అదృశ్యం అయింది. ఆ తరువాత ఈ హెలికాప్టర్ ఘోర ప్రమాదానికి గురైనట్లు సమాచారం

## ఉపరితల ద్రోణి ప్రభావం.. తెలంగాణలో ఐదురోజులు వానలే వానలు..!

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణలో ఈ నెల 19 వరకు వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. దక్షిణ బంగ్లాదేశ్‌ను ఆనుకొని ఉత్తర బంగాళాఖాతం ప్రాంతంపైనున్న ఆవర్తనం ప్రస్తుతం పరిసర ప్రాంతాలు, సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉందని.. ఎత్తుకు వెళ్లేకొద్దీ నైరుతి దిశగా వంగి ఉందని తెలిపింది. ఉత్తరకోస్తాంధ్ర, పశ్చిమ బంగాళాఖాతంపై సముద్రమట్టానికి 5.8 కిలోమీట్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఏర్పడిందని.. ఈ ఆవర్తనం ఉత్తర బంగాళాఖాతంపై ఏర్పడిన ఆవర్తనంలో కలిసిపోయిందని పేర్కొంది. తూర్పు మధ్యప్రదేశ్ నుంచి బంగ్లాదేశ్ వరకు ఛత్తీస్‌గఢ్, జార?ండ్, గంగానది మీదుగా ఓ ద్రోణి.. సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉందని తెలిపింది. మరాఠ్వాడ, పరిసర ప్రాంతాల మీదుగానున్న ఉపరితల ఆవర్తనం నుంచి తెలంగాణ మీదుగా కోస్తాంధ్ర వరకు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి ఉందని తెలిపింది. ఈ క్రమంలో ఆదివారం సిద్దిపేట, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసేందుకు అవకాశాలున్నాయని చెప్పింది. మంగళశారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, వరంగల్, మహబూబాబాద్, హన్మకొండ జిల్లాల్లో వర్షాలు కొనసాగుతాయని వివరించింది.

# బైక్ ట్యాక్సీలు ఇక బంద్.. ఉబర్, ర్యాపిడోలకు బిగ్ షాక్




**న్యూఢిల్లీ-నవభూమి:** మనం ఎక్కడికైనా ప్రయాణించాలంటే ఓలా, ఉబర్, ర్యాపిడో వంటి వాటిలో ట్యాక్సీలు బుక్ చేసుకుంటాం. అయితే ఒక్కరమే ఉంటే.. బైక్ ట్యాక్సీని ఆశ్రయిస్తాం. ఇలా ఒక్కరే ఉన్నపుడు బైక్ ట్యాక్సీల్లో వెళ్తే.. ట్రాఫిక్‌లో సమయం ఆదా కావడమే కాకుండా చాలా తక్కువ ఖర్చుతోనే గమ్యాన్ని చేరుకోవచ్చు. చాలా నగరాల్లో నిత్యం బైక్ ట్యాక్సీల్లో లక్షలాది మంది ప్రయాణాలు చేస్తూ ఉంటారు. అయితే ఇప్పుడు అలాంటి వారికి పెద్ద షాక్ తగలనుంది. బైకులను కమర్షియల్ ట్రాన్స్‌పోర్టు వెహికల్స్‌గా ఉపయోగించవద్దని.. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలె సంచలన నిర్ణయం తీసుకుని.. బైక్ ట్యాక్సీలపై నిషేధం విధించిన సంగతి తెలిసిందే. దీంతో ఉబర్, ర్యాపిడో బైక్ ట్యాక్సీలకు పెద్ద షాక్ తగిలింది. దీంతో బైక్ ట్యాక్సీలు కర్ణాటక హైకోర్టును ఆశ్రయించగా.. అక్కడ కూడా ఎదురుదెబ్బ తగిలింది. కర్ణాటక ప్రభుత్వం విధించిన నిషేధాన్ని హైకోర్టు సమర్థించింది. దీంతో కర్ణాటకలో జూన్ 16 వ తేదీ నుంచి బైక్ ట్యాక్సీలపై పూర్తి నిషేధం అమలు కానుంది. సిద్ధరామయ్య ప్రభుత్వం బైక్ ట్యాక్సీలపై విధించిన ఈ నిషేధాన్ని నిలిపివేయడానికి కర్ణాటక హైకోర్టు నిరాకరించింది. దీంతో రాపిడో, ఉబర్ మోటో వంటి సంస్థలకు పెద్ద దెబ్బ తగిలింది. ప్రస్తుతం ఉన్న రవాణా శాఖ నిబంధనల ప్రకారం.. ద్విచక్ర వాహనాలను వాణిజ్య ప్రయాణికుల రవాణాకు ఉపయోగించడం చట్టవిరుద్ధమని చేసిన వాదనను కోర్టు సమర్థించింది. రూల్స్ ప్రకారం.. బైక్‌లను ప్రయాణికుల రవాణాకు ఉపయోగించడం చట్టవిరుద్ధమని కర్ణాటక రవాణా శాఖ గతంలోనే నోటీసులు జారీ చేసింది. కమర్షియల్‌గా రిజిస్టర్ చేసిన, సరైన అనుమతులు కలిగి ఉన్నన వాహనాలను మాత్రమే ట్యాక్సీలుగా ప్రయాణికులను తరలించడానికి చట్టబద్ధంగా ఉపయోగించవచ్చని రవాణా శాఖ వాదించగా.. ఆ వాదనను హైకోర్టు సమర్థించింది. అయితే కర్ణాటక బైక్ ట్యాక్సీల్లో అతిపెద్ద సంస్థల్లో ఒకటైన రాపిడో.. సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విధించిన ఈ నిషేధ ఉత్తర్వును హైకోర్టులో సవాలు చేసి.. దీనిపై స్టే పొందాలని భావించింది. కనీసం తాత్కాలికంగా ఉపశమనం కల్పించడానికి కూడా హైకోర్టు నిరాకరించడంతో.. జూన్ 16వ తేదీ నుంచి కర్ణాటక వ్యాప్తంగా బైక్ ట్యాక్సీ ఆపరేటర్లు తమ కార్యకలాపాలను నిలిపివేయక తప్పని పరిస్థితి ఏర్పడింది. ఒకవేళ ఈ ఉత్తర్వులను కాదని బైక్ ట్యాక్సీలు నడిపిస్తే.. చట్టపరమైన పరిణామాలను ఎదుర్కోవల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. కర్ణాటక ప్రభుత్వం, హైకోర్టు తీసుకున్న ఈ నిర్ణయంతో ర్యాపిడో, ఉబర్ మోటో వంటి అనేక యాప్ ఆధారిత బైక్ ట్యాక్సీ సేవలపై ప్రభావం పడనుంది. బెంగళూరు వంటి ట్రాఫిక్ ఎక్కువగా ఉండే నగరాల్లో వేగంగా, తక్కువ ధరలో ఒకచోటు నుంచి మరో చోటుకు వెళ్లేందుకు ఈ బైక్ ట్యాక్సీలు నమ్ముకునే లక్షలాది మంది రోజువారీ ప్రయాణాలు చేస్తున్నారు. తాజా నిషేధంతో వారంతా ఇప్పుడు తీవ్ర గందరగోళంలో పడ్డారు.

## పెద్దవాళ్లను దూరం పెడుతున్నారా.. సర్వేలో ఆసక్తికర వివరాలు



**న్యూఢిల్లీ-నవభూమి:** వరల్డ్ ఎల్డర్ అబ్యూస్ అవేర్‌నెస్ డే సందర్భంగా హెల్ప్‌ఏజ్ ఇండియా అనే సంస్థ నిర్వహించిన ఒక సర్వే మన దేశంలో యువత, వృద్ధుల మధ్య సంబంధాలపై పలు కీలక విషయాలను తెలిపింది. యువత, వృద్ధులకు సంబంధించి.. తాజా అధ్యయనంలో ఆసక్తికర వివరాలు వెల్లడయ్యాయి. ఈ సర్వే వెల్లడించిన వివరాల ప్రకారం.. చాలా మంది యువకులు.. వృద్ధులను ఒంటరిగా, ఇతరులపై ఆధారపడిన వారిగా చూస్తున్నప్పటికీ.. వారిని తెలివైన వారిగా, గౌరవించదగిన వారిగా కూడా భావిస్తున్నారని తేలింది. ఈ సందర్భంగా ఈ సర్వే యువత, వృద్ధుల మధ్య సంబంధాలను మరింత మెరుగుపరచేందుకు అవసరమైన కొన్ని కీలక సూచనలను కూడా చేసింది. ఈ సర్వే రిపోర్ట్ తర్వాత హెల్ప్‌ఏజ్ ఇండియా సీఈఓ రోహిత్ ప్రసాద్ మాట్లాడారు. భారతదేశంలో వృద్ధులకు గౌరవం ఇవ్వడం, కుటుంబ సంబంధాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం అనేది ఒక సంప్రదాయమని పేర్కొన్నారు. 86 శాతం మంది వృద్ధులు తమకు కుటుంబంలో విలువ ఉందని భావిస్తున్నారని వెల్లడించారు. అయితే చాలామంది వృద్ధులు.. యువతకు దూరంగా, తమ మాట వినేవారు లేరని, ఒంటరిగా ఉన్నామని భావిస్తున్నారని ఆయన వివరించారు. తమకు ప్లాన్లు చెబుతారు కానీ మమ్మల్ని అడగరు అని యువత అంటున్నారనే మాటలు.. వృద్ధుల నుంచి తరచుగా వినపడుతున్నాయని.. ఇది ఆ రెండు తరాల మధ్య ఉన్న ఖాళీని స్పష్టంగా చూపిస్తుందని తెలిపారు. అయితే ఈ ఖాళీని పూడ్చడం చాలా అవసరమని రోహిత్ ప్రసాద్ సూచించారు. ఈ హెల్ప్‌ఏజ్ ఇండియా అనే సంస్థ నిర్వహించిన ఈ సర్వే దేశ రాజధాని ఢిల్లీతో పాటు ముంబై, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్, అహ్మదాబాద్, కాన్పూర్, నాగ్‌పూర్, మధురై వంటి దేశంలోని 10 కీలక నగరాల్లో నిర్వహించారు. ఈ సర్వేలో మొత్తం 5,798 మంది పాల్గొన్నారు. అందులో 70 శాతం మంది యువకులు (18 నుంచి 30 ఏళ్లు), 30 శాతం మంది వృద్ధులు (60 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయసు) ఉన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద యువ జనాభా భారతదేశంలో ఉందని.. అదే సమయంలో వృద్ధుల సంఖ్య కూడా వేగంగా పెరుగుతోందని రోహిత్ ప్రసాద్ వెల్లడించారు. వయసుతో సంబంధం లేకుండా అందరినీ కలుపుకొనిపోయే సమాజాన్ని మనం నిర్మించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. వృద్ధులకు రక్షణ, డిజిటల్ విద్య, జీవితాంతం నేర్చుకోవడం, వాలంటీర్లుగా పనిచేయడం వంటి విషయాల్లో వారికి సహాయం చేయాలని కోరారు.

హెల్ప్‌ఏజ్ పాలసీ రీసెర్చ్ అండ్ అడ్వకేసీ డిపార్ట్‌మెంట్ సభ్యురాలు అనుపమ దత్తా మాట్లాడుతూ.. ముఖ్యంగా 18 నుంచి 24 ఏళ్ల వయసు ఉన్న యువకులు తమ తాత, అమ్మమ్మ, నానమ్మలతో బలమైన అనుబంధాన్ని కలిగి ఉంటారని తెలిపారు. ఉమ్మడి కుటుంబంగా కలిసి నివసించే యువతకు ఈ అనుబంధం మరింత ఎక్కువగా ఉంటుందని ఆమె వెల్లడించారు. వేరుగా నివసించే యువకులు.. వృద్ధాప్యం గురించి మరింత సానుకూలంగా ఆలోచిస్తారని వివరించారు. తరాల మధ్య వ్యత్యాసాన్ని యువత అంగీకరిస్తున్నారని.. దాన్ని తగ్గించడానికి కూడా వారు సిద్ధంగా ఉన్నారని అనుపమ దత్తా తెలిపారు. వృద్ధాప్యం గురించి అర్థం చేసుకోవడానికి విద్యాసంస్థలు కూడా సహాయం చేయాలని.. వృద్ధ, యువ తరాల మధ్య కార్యక్రమాలు నిర్వహించాలని వారు కోరుకుంటున్నట్లు చెప్పారు.

ఒక నివేదిక ప్రకారం.. భారత్‌లో 60 ఏళ్లు పైబడిన వారు ప్రస్తుతం జనాభాలో 12 శాతం ఉన్నారని.. 2050 నాటికి ఇది 19 శాతానికి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేశారు. ప్రస్తుతం 15 నుంచి 29 ఏళ్ల మధ్య వయసు ఉన్న యువకుల సంఖ్య 36.5 కోట్లకు పైగా ఉందని తెలుస్తోంది. సర్వేలో 68 శాతం మంది వృద్ధులు.. 69 శాతం మంది యువకులు వృద్ధాప్యం అంటే ఒంటరితనం అనే భావనలో ఉన్నారని తేలింది. 88 శాతం మంది యువకులు.. 83 శాతం మంది వృద్ధులు కుటుంబంతో కలిసి ఉండాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. అందుకే యువకులు, వృద్ధుల మధ్య మంచి అవగాహన, సమన్వయం ఉండటం చాలా అవసరమని తేల్చి చెప్పింది. డిజిటల్ పరిజ్ఞానం లేకపోవడం కూడా తరాల మధ్య దూరం పెరగడానికి ఒక కారణమని హెల్ప్‌ఏజ్ సంస్థ గుర్తించింది. 71 శాతం మంది వృద్ధుల వద్ద సాధారణ మొబైల్ ఫోన్లు ఉన్నాయని.. కేవలం 41 శాతం మంది దగ్గర మాత్రమే స్మార్ట్‌ఫోన్లు ఉన్నాయని పేర్కొంది. వీరిలో 13 శాతం మంది మాత్రమే ఇంటర్నెట్ లేదా సోషల్ మీడియాను వాడుతున్నారని తేలింది. టెక్నికల్ నాలెడ్జ్ విషయంలో వృద్ధులు తరచు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారని.. తప్పు చేస్తే ఏమవుతుందోనని భయంలో ఉన్నారని ఈ సర్వేలో వెల్లడైంది. డిజిటల్ పరికరాలు నేర్చుకోవడానికి వృద్ధులు ఆసక్తి చూపడం లేదని యువకులు భావిస్తున్నారని.. అయితే యువకులు తమకు నేర్పించడానికి ఓపికగా ఉండరని వృద్ధులు అనుకుంటున్నారని తెలిపింది. యువకులు బిజీగా ఉండటం వల్ల తమతో మాట్లాడటానికి సమయం ఉండటం లేదని రెండు తరాల వారు అంగీకరించడం గమనార్హం. హెల్ప్‌ఏజ్ ఇండియా చేసిన ఈ సర్వే యువత, వృద్ధుల మధ్య సంబంధాల గురించి లోతైన అవగాహనను అందించింది. వృద్ధులను గౌరవంగా చూసుకోవాలని.. వారితో ప్రేమగా మాట్లాడాలని యువకులకు ఈ సర్వే సూచిస్తోంది. తరాల మధ్య ఉన్న దూరాన్ని తగ్గించడానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని హెల్ప్‌ఏజ్ ఇండియా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసింది.

## మాజీ సీఎం రూపానీని వెంటాడిన దురదృష్టం


### మూడో సారి విమాన బుకింగ్ ప్రయాణంలో మృతి



**అహ్మదాబాద్-నవ భూమి:** అహ్మదాబాద్‌లో జూన్ 12న(గురువారం) జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మరణించిన 241 మందిలో ఒకరైన గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ఆ రోజు ఆ విమానంలో ప్రయాణించాలని ముందుగా భావించలేదు. మే 19న లండన్ బయల్దేరేందుకు మొదట ఆయన ఏఐ171 విమానం టికెట్ బుక్ చేశారు. జూన్ 25న తిరుగు ప్రయాణం టికెట్ కూడా బుక్ చేశారు. అయితే ఆయన తన నిర్ణయాన్ని మార్చుకుని ఆ టికెట్లు రద్దు చేసి జూన్ 5న లండన్ బయల్దేరేందుకు టికెట్ బుక్ చేశారు. ఆ రెండవ టికెట్ కూడా క్యాన్సిల్ చేసి జూన్ 12న ఏఐ 171 విమానంలో ప్రయాణించేందుకు సీట్ నంబర్ 2డీ టికెట్ బుక్ చేశారు. టేకాఫ్ అయిన 32 సెకండ్లకే ఆయన బయల్దేరిన విమానం కూలిపోయి ఆయనతోసహా 241 మంది ప్రయాణికులు అసువులు బాశారు.

అహ్మదాబాద్‌లో గురువారం(జూన్ 12) జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో 68 ఏళ్ల గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీతోసహా 241 మంది ప్రయాణికులు మరణించారు. గతంలో కూడా అనేక విమాన ప్రమాదాలు పలువురు రాజకీయ ప్రముఖులను బలి తీసుకున్నాయి. వారిలో కాంగ్రెస్ నేతలు సంజయ్ గాంధీ, మాధవ్‌రావు సింధియా, వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు లోక్‌సభ మాజీ స్పీకర్, టీడీపీ నేత జీఎంసీ బాలయోగి, పంజాబ్ మాజీ సీఎం గుర్నామ్ సింగ్ తదితరులు ఉన్నారు. 2011లో అప్పటి అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి దోర్జీ ఖండూ హెలికాప్టర్ కూలి మరణించారు. 2005 మార్చి 31న పారిశ్రామికవేత్త, హర్యానా విద్యుత్ మంత్రి ఓపీ జిందాల్, మాజీ కేంద్ర మంత్రి సురేందర్ సింగ్(మాజీ రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ కుమారుడు) ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ఉత్తర్ ప్రదేశ్‌లోని సహరన్‌పూర్‌లో కూలిపోయి వారిద్దరూ మరణించారు.

## 60,244 కొత్త పోలీస్ కానిస్టేబుల్ పోస్టులు



**న్యూఢిల్లీ-నవభూమి:** పోలీస్ యూనిఫాంకు ఒక నియమం ఉందని.. 'మీరు శిక్షణలో ఎంత ఎక్కువ చెమటోడిస్తే, జీవితంలో తక్కువ రక్తం చిందిస్తారు' అని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. రాష్ట్రంలో కొత్తగా నియమితులైన పోలీస్ కానిస్టేబుళ్లను ఉద్దేశించి సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. ఇవాళ (ఆదివారం) కొత్తగా ఎంపికైన 60,244 మంది పోలీసు కానిస్టేబుళ్లకు నియామక పత్రాలను సీఎం అందజేశారు. ఇది రాష్ట్ర భద్రతా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఒక ప్రధాన అడుగు అని సీఎం అభివర్ణించారు. ఈ వేడుక కార్యక్రమంలో ముఖ్యమంత్రి పోలీసు దళానికి కఠినమైన శిక్షణ ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. తమ బాధ్యతల్ని పూర్తి అంకితభావంతో నిర్వర్తించాలని, దేశంలోనే అతిపెద్ద పోలీసు దళంలో భాగం కాబోతున్న వేళ అభినందనలు తెలియచేస్తున్నానని సీఎం అన్నారు.

సీఎం యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని యూపీ రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ చేపట్టి పూర్తి పారదర్శకతతో నియామక ప్రక్రియ చేపట్టింది. భారీ సంఖ్యలో.. ఏకంగా 60వేల 244 మంది కొత్త పోలీస్ కానిస్టేబుళ్లను రిక్రూట్ చేసుకుని వాళ్లందరికీ నియామక పత్రాలను అందించింది. నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సత్కరించారు. ఉద్యోగాలకు ఎంపికైన పోలీసుల్ని ఉద్దేశించి సీఎం యోగి ఆసక్తికర ప్రసంగం చేశారు.

2017 నుంచి రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ఎన్నో చర్యలు తీసుకున్నామని అవన్నీ ఇప్పుడు సత్ఫలితాలనిస్తున్నాయని సీఎం యోగి చెప్పారు. నియామకాల స్థాయి, సమగ్రతను హైలైట్ చేస్తూ ముఖ్యమంత్రి ప్రసంగం కొనసాగింది. ఇవాళ అత్యంత పేద తల్లిదండ్రుల కుమారుడు కూడా పోలీసు నియామకంలో భాగమయ్యాడు. మొత్తం రాష్ట్రానికి భద్రత కల్పించగల ఒక శక్తిగా మారాడు అని సీఎం యోగి చెప్పారు. ఇదే సందర్భంలో యూపీ పోలీసుల పనితీరును ప్రశంసిస్తూ.. మహా కుంభ్‌కు వచ్చిన వారెవరైనా పోలీసుల ప్రవర్తనను ప్రశంసించారన్నారు. ప్రధాని మోదీ మార్గదర్శకత్వంలో ఉత్తరప్రదేశ్ పోలీసులు వారిపై గతంలో ఉన్న అపవాదుని తుడిచివేయడానికి ఎంతో కృషి చేశారని కీర్తించారు.

### లాలూ ప్రసాద్ యాదవ్ కాళ్ల వద్ద అంబేద్కర్ ఫొటో..

## మరో వివాదంలో చిక్కుకున్న బిహార్ మాజీ సీఎం



**బిహార్-నవభూమి:** బిహార్‌లో మరికొన్ని రోజుల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆ రాష్ట్రంలో రాజకీయ వేడి కొనసాగుతోంది. ప్రతిపక్ష ఆర్జేడీ, అధికార జేడీయూ-బీజేపీ కూటమి మధ్య ప్రతీ చిన్న విషయంలో తీవ్ర విమర్శలు, ప్రతి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా ఆర్జేడీ అధినేత, బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. ఇప్పటికే తన పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్‌ను పార్టీ నుంచి 6 ఏళ్ల పాటు బహిష్కరిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్న లాలూ యాదవ్.. ఇప్పుడు బాబాసాహెబ్ అంబేద్కర్ ఫొటో చుట్టూ అలుముకున్న కొత్త వివాదంతో వార్తల్లో హైలైట్‌గా నిలిచారు. ఇటీవల లాలూ ప్రసాద్ యాదవ్ 78వ జన్మదిన వేడుకలకు సంబంధించిన ఒక వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఆ వీడియోలో ఒక ఆర్జేడీ కార్యకర్త అంబేద్కర్ ఫోటోను లాలూ కాళ్ల దగ్గర పెట్టడానికి ప్రయత్నిస్తున్నట్లు కనిపించడం తీవ్ర వివాదానికి దారితీసింది.

ఇక ఈ ఘటనకు సంబంధించిన వీడియోను బీజేపీ నేత, బిహార్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేయడంతో తీవ్ర రాజకీయ దుమారం చెలరేగింది. అంబేద్కర్‌ను కించపరిచేలా లాలూ ప్రసాద్ యాదవ్ వ్యవహరించారని.. దళితులకు కనీసం గౌరవం కూడా ఇవ్వడం లేదని బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. అవసరమైతే దేవుడి చిత్ర పటాన్ని కూడా లాలూ తన పాదాల వద్ద ఉంచుకుంటారని ఆరోపిస్తూ బీజేపీ ఈ వీడియోను షేర్ చేస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది.

ఈ ఘటనపై బీజేపీ నేత, బిహార్ మంత్రి జనక్ రామ్ కూడా తీవ్రంగా మండిపడ్డారు. కార్యకర్త ఫోటోను కాళ్ల దగ్గర పెట్టడానికి వస్తుంటే కనీసం లాలూ ప్రసాద్ అతడిని అడ్డుకునే ప్రయత్నం కూడా చేయలేదని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అనామిక పాశ్వాన్ విమర్శించారు. ఆ ఫోటోను తర్వాత చెత్త బుట్టలో వేశారని ఆరోపించిన ఆమె.. బిహార్‌లోని ప్రజలందరికీ వెంటనే లాలూ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు.. ఈ వ్యవహారంపై బీజేపీ చేస్తున్న ఆరోపణలపై ఆర్జేడీ తీవ్ర స్థాయిలో మండిపడింది. లాలూ ప్రసాద్ యాదవ్ కుమారుడు, ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ ఘాటుగా స్పందించారు. బిహార్ రాష్ట్రంలో ఎన్నో అంబేద్కర్ విగ్రహాలను లాలూ ప్రసాద్ యాదవ్ ఆవిష్కరించారని.. 78 ఏళ్ల వయసులో కూడా రోజుకు 10 గంటలకుపైగా పని చేస్తున్నారని తెలిపారు. ఇదంతా బీజేపీ ఆడుతున్న నాటకాలే అని మండిపడిన తేజస్వీ.. బీజేపీ తమను ఏం చేయలేదని విమర్శించారు. లాలూ బర్త్ డే పార్టీలో అంబేద్కర్ ఫోటో వ్యవహారంతో ఒక్కసారిగా బిహార్ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేగింది. దీంతో ఆర్జేడీ, బీజేపీ మధ్య మాటల యుద్ధం తీవ్రంగా మారింది. లాలూ ఆరోగ్యం బాగాలేదని.. అందుకే ఆయన కుర్చీలో కూర్చున్నారని.. అది కూడా బీజేపీ నేతలకు అర్థం కావడం లేదని ఆర్జేడీ నేతలు ఎదురు దాడి చేస్తున్నారు.

## చార్‌ధామ్ యాత్రకు హెలికాప్టర్ సర్వీసులు రద్దు

**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రతిష్ఠాత్మక చార్‌ధామ్ యాత్ర కు హెలికాప్టర్ సర్వీసుల ను రద్దుచేశారు. రెండు రోజులపాటు హెలికాప్టర్ సర్వీసులను రద్దు చేస్తున్నట్లు సంబంధిత అధికారులు ప్రకటించారు. ఆదివారం ఉదయం గుప్తకాశీ నుంచి కేదార్‌నాథ్ కు వచ్చిన హెలికాప్టర్ తిరిగివెళ్తూ కూలిపోయింది. ఈ ప్రమాదంలో పైలెట్ సహా హెలికాప్టర్‌లో ఉన్న ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో అధికారులు రెండు రోజులపాటు చార్‌ధామ్ యాత్రకు హెలికాప్టర్ సర్వీసులను రద్దు చేయాలని నిర్ణయించారు. ప్రమాదం జరిగిన వెంటనే ఉత్తరాఖండ్ సీఎం పుష్కర సింగ్ ధామి సీనియర్ అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ప్రమాదంపై వారితో చర్చించారు. ప్రతికూల వాతావరణం నేపథ్యంలో పర్యాటకుల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రెండు రోజులపాటు హెలికాప్టర్ సర్వీసులను రద్దు చేయాలని నిర్ణయించారు.

## చెద పురుగులు పట్టాయా



మన ఇంట్లో చెక్క అల్మారాలు, మంచాలు, తలుపులకు చెదపురుగులు పడుతూ ఉంటాయి. ఎంతో ఖరీదైన చెక్కను తెచ్చి ఇష్టంగా చేయించుకున్న అరలతో సహా పుస్తకాలు, దుస్తులను కూడా ఇవి పాడుచేస్తుంటాయి. ఒకసారి చేరితే వీటిని వదిలించుకోవడం చాలా కష్టం. రసాయనాలతో కూడిన స్ప్రేలకు బదులు కొన్ని ఇంటి చిట్కాలు ఉపయోగించి కొంతమేరకు వీటి బెడదను తగ్గించుకోవచ్చు.చెద పురుగులను నివారించడంలో కర్పూరం పొడి ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇవి ఎక్కువగా చేరే మంచాలు, తలుపులు, కిటికీలు, అరల మూలల్లో సందుల్లో కర్పూరం పొడిని చల్లితే రెండు రోజుల్లో మంచి ఫలితం కనిపిస్తుంది.

ముదురు వేపాకులను తెచ్చి ఎండబెట్టి మెత్తని పొడిలా చేయాలి. ఈ పొడిని గది మూలల్లో, అరల్లో, చెక్క సమాన్ల మీద చల్లితే వారం రోజుల్లో చెద పురుగులన్నీ చనిపోతాయి.పుస్తకాలు, దుస్తులు భద్రపరచుకునే చెక్క బీరువాల్లోబీ కంప్యూటర్ టేబుల్, డైనింగ్ టేబుల్ వద్ద కలరా వుండలు ఉంచితే చెద పురుగులు చేరవు.చెదపురుగులు ఉన్నాయన్న అనుమానం వచ్చిన ప్రదేశాల్లో చిటికెడు నల్ల జీలకర్ర ఉంచినా మంచి ఫలితం కనిపిస్తుంది.మంచాలు, సోఫాలు, టేబుళ్లు, కుర్చీల మీద కొద్దిగా వెనిగర్ చిలకరిస్తే ప్రయోజనం ఉంటుంది.ఇంట్లో ఉండే సామాన్లు, పుస్తకాలను ఎక్కువకాలం ఒకేచోట ఉంచకుండా కనీసం ఆర్నెల్లకోసారి కదిలిస్తూ ప్రదేశాలు మారుస్తూ ఉంటే చెదలు చేరవు.



# ఆమె పోరాటం అమూల్యం



అవనిలో సగం.. ఆకాశంలో సగం.. మా జీవితాలపై, మా శరీరాలపై సంపూర్ణాధికారం 'మాదే మాదే మాదే' అంటూ ప్రపంచ మహిళలు గర్జిస్తున్న కాలమిది. అయినా పురుషాధిక్యత అన్ని వర్గాల్లో, అన్ని రంగాల్లో కొనసాగుతూనే ఉంది. స్త్రీ జాతిని విషనాగులా వెంటాడుతూనే ఉంది. సందర్భం వచ్చినప్పుడల్లా అతివ కూడా ప్రతిఘటిస్తూనే ఉంది. ఆ ఘర్షణలో ఉద్భవించిన ఓ వాస్తవ ఘటనకు ప్రతిరూపమే ఈ 'మూల్యం' నాటిక.

జయతి, రాజారావు దంపతులు. వీరిది మధ్య తరగతి కుటుంబం. రాజారావు ప్రైవేటు ఉద్యోగం చేస్తూ ఉంటాడు. మర్యాదస్తుని ముసుగులో జీవిస్తున్న స్వార్థపరుడు, పైగా పురుషహంకారి. జయతి తండ్రి సోమసుందరం అనారోగ్యంతో కూతురు ఇంటికి వస్తాడు. ఆయన్ను ఎలాగైనా వదిలించుకోవాలని రాజారావు ప్రయత్నిస్తాడు. జయతికి తండ్రి అంటే చాలా అభిమానం. సోమసుందరం కొడుకు (జయతి అన్న) కుటుంబం అదే ఊరిలో ఉంటున్నా తండ్రిని సరిగ్గా పట్టించుకోడు. అందుకే సోమసుందరం బిడ్డ దగ్గరికి వస్తాడు. అతని రెండు కిడ్నీలు చెడిపోయాయని, ఎవరైనా కిడ్నీ దానం చేస్తే తప్ప బతకడని వైద్యులు చెబుతారు. తండ్రికి తన కిడ్నీ డొనేట్ చేయాలని నిర్ణయానికి వస్తుంది జయతి. అందుకు ఆమె భర్త కుదరదంటాడు. 'నువ్వు కిడ్నీ దానం చేస్తే, నీకు ఈ ఇంటి తలుపులు మూసుకుపోతాయి' అని బెదిరిస్తాడు. అయినా జయతి తన నిర్ణయానికే కట్టుబడి ఉంటుంది.

కిడ్నీ దానం చేయడం కోసం హాస్పిటల్‌కి వెళ్తారు తండ్రీకూతుళ్లు. జయతి కిడ్నీ ఇవ్వాలంటే ఆమె భర్త సంతకం కావాలని హాస్పిటల్ సిబ్బంది కోరుతారు. ఇక్కడే నాటిక మలుపు తిరుగుతుంది. 'నేను మా నాన్నకు స్వయంగా దానం చేస్తుంటే మధ్యలో మావారి సంతకం ఎందుకండీ?' అని ప్రశ్నిస్తుంది ఆమె. 'మీకేదైనా కాంప్లికేషన్స్ జరిగితే మీవారి నుంచి మాకెలాంటి లీగల్ ప్రాబ్లమ్స్ ఉండకూడదని, ముందు జాగ్రత్త చర్యగా ఈ ఫార్మాలిటీస్' అని డాక్టర్ తేలిగ్గా అంటాడు. తను ఉన్న పరిస్థితుల్లో జయతికి ఆ మాట మింగుడుపడదు. డాక్టర్‌తో వాదనకు దిగుతుంది. 'ఆడా, మగా సమానమని లెక్చర్లు దంచుతూనే, ఈ నాన్సెన్స్ ఫార్మాలిటీస్ ఏమిటీ?' అని ప్రశ్నిస్తుంది. డాక్టర్ 'కుదరదు' అంటే, ఈ విషయంలో న్యాయం కోసం జయతి కోర్టుకు వెళ్తుంది. తన శరీరంపై తనకే సంపూర్ణ హక్కు ఉన్నదో, లేదో తేల్చమని కోర్టును అడుగుతుంది.

కోర్టులో న్యాయ విచారణ మొదలవుతుంది. 'ఫార్మాలిటీస్ పేరుతో హాస్పిటల్ వాళ్లు విధిస్తున్న నిబంధనలు చట్టపరంగా రూపుదాల్చాయా?' అని జడ్జి అడుగుతాడు. 'లేదు యువరానర్! అన్ని హాస్పిటల్స్ పాటించే రూల్సే ఈ దవాఖానలోనూ ఉన్నాయి. 'ప్రాక్టీస్ బికమ్ రూల్'' అంటూ హాస్పిటల్ పక్షాన వకాల్తా పుచ్చుకున్న లాయర్ బ్రహ్మం వాదిస్తాడు. 'తాత్సారం చేసిన కొద్దీ పేషెంట్ ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుంద'ని జయతి తరఫు లాయర్ వేణు హెచ్చరిస్తాడు. 'కిడ్నీ దాత, కిడ్నీ స్వీకర్త ఇక్కడే ఉన్నారు. తీసుకునేవారికీ, ఇచ్చేవారికీ ఏ అభ్యంతరమూ లేదు. పైగా ఇద్దరూ మేజర్లే! మధ్యలో భర్త సంతకం ఎందుకండీ? మరి భర్త విషయంలో భార్యను కూడా మీరిలాగే సంప్రదిస్తున్నారా?' అని జయతి ప్రశ్నిస్తుంది. 'ఈ రెండు నాల్కల ధోరణి వింతగా లేదూ%ొ% మగవారికి వర్తించని రూలు ఆడవారికే ఎందుకు? అలాంటప్పుడు మగవారు స్త్రీలకంటే అధికులమని చెప్పటమే కదా?' అని జయతి కోర్టును ప్రశ్నిస్తుంది.

మధ్యలో కోర్టులో ప్రవేశించిన రాజారావు 'పెళ్లప్పుడు మీ నాన్న నిన్ను నాకు కన్యాదానం చేశాడు. కనుక నీ మీద సర్వాధికారాలు నాకే ఉంటాయి' అంటాడు. 'నేను నీకు యజమానిని, నువ్వు నాకు దాసితో సమానమ'ని సమర్థించుకుంటాడు. వాదనలన్నీ విన్నాక%ొ% 'కిడ్నీ దానానికి జీవిత భాగస్వామి (భర్త) అనుమతి అవసరం లేదు' అని కోర్టు తీర్పు చెబుతుంది. అయితే అప్పటికే తండ్రి సోమసుందరం కుప్పకూలి మరణించడంతో విషాదం అలముకుంటుంది. 'నా శరీరంపై హక్కు నాదే' అని నిరూపించుకోవడానికి 'నేను చెల్లించిన మూల్యం నా కన్నతండ్రి ప్రాణాల'ంటూ జయతి కోర్టులో బావురుమంటుంది.

నాటిక ప్రారంభంలో తండ్రి-కూతుళ్ల సంభాషణల్లో, వివాహ వ్యవస్థ ప్రస్తావన వచ్చినప్పుడు కొంత మెలోడ్రామా తొంగి చూసినప్పటికీ, కోర్టులో వ్యక్తం అయ్యే వాద ప్రతివాదనలే ఈ నాటికకు బలమైన ఆకర్షణ. ఇందులో జయతి బలమైన పాత్ర. నటించే వారికి కూడా ఇలాంటి భావాలు ఉంటేనే నాటకం రక్తి కడుతుంది. గోవాడ క్రియేషన్ ఏడాది కాలంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో పలు వేదికలపై ఈ నాటికను ప్రదర్శిస్తూ వస్తున్నారు. ప్రదర్శించిన ప్రతిచోటా ప్రేక్షకులను ఆలోచింపజేస్తున్నది.

నాటకం పేరు: మూల్యం
రచయిత: సింహప్రసాద్
దర్శకత్వం: డా. వెంకట్ గోవాడ
సంస్థ: గోవాడ క్రియేషన్, హైదరాబాద్
నటీనటులు:
కథాంశం: పురుషుడికి తన శరీరంపై ఎలాగైతే సర్వాధికారాలు ఉంటాయో, స్త్రీకి కూడా ఆమె శరీరంపై అంతే అధికారం ఉండాలని కోరుకునే అతివ కథ ఇది. భర్త ఆక్షేపించినా.. తండ్రికి కిడ్నీ దానం చేయడం కోసం ఓ ఇల్లాలు చేసిన న్యాయపోరాటం ఈ నాటిక.



# బాల్కనీ... డెకరేట్ చేసుకోండిలా





నగరజీవులు ఇంట్లో కాసేపు సేదతీరాలంటే బాల్కనీయే దిక్కు. సాయంకాలం కాఫీ సిప్ చేసేందుకు అది కరెక్ట్ ప్లేస్. రాత్రుళ్లు ప్రశాంతంగా ఒక పుస్తకాన్ని చదువుకోవాలంటే దీనికంటే మంచి ప్రదేశం దొరకదు. మరి అలాంటి బాల్కనీని ఆకర్షణీయంగా తీర్చిదిద్దుకోవాలంటే ప్లానింగ్ ఉండాలి. బాల్కనీ అలంకరణలో నిపుణులు సూచిస్తున్న సలహాలు ఇవి..

పూలకుండీలు, మొక్కలు: బాల్కనీ ఆకర్షణీయంగా కనిపించాలన్నా, కాసేపు సేదతీరేందుకు కూర్చోవాలని అనిపించాలన్నా పూలకుండీలు, మొక్కలతో అలంకరించుకోవాలి. మీ అభిరుచికి తగినవిధంగా పూల మొక్కలను, తీగ మొక్కలను ఎంచుకోవచ్చు. అయితే వాటి అమరిక నీట్‌గా ఉండాలి. బాల్కనీలో ఉన్న కొద్దిపాటి స్థలాన్ని ఆక్రమించేదిగా ఉండకూడదు. స్థలం తక్కువగా ఉంటే కుండీలు వేలాడదీసుకోవచ్చు. షెల్ఫ్‌లు ఏర్పాటు చేసుకుని వాటిలో పూల కుండీలు అమర్చుకోవచ్చు. విస్తీర్ణాన్ని బట్టి స్టాండ్‌ను పెట్టుకోవచ్చు. రాత్రివేళ బాల్కనీ లుక్ ట్రెండీగా కనిపించాలంటే హ్యాంగింగ్ లైట్స్, ఫైరీ లైట్స్ అమర్చుకోవాలి. అయితే ఎక్కువ వెలుతురు ఉండకూడదు. డిమ్ లైటింగ్ ఉండాలి. అలా అమర్చుకుంటే రాత్రుళ్లు కాసేపు సేదతీరడానికి ఇంతకన్నా మంచి ప్రదేశం దొరకదు.

స్థలాన్ని బట్టి: బాల్కనీ విస్తీర్ణం పెద్దగా ఉంటే పర్వాలేదు. కానీ చిన్నగా ఉంటేనే సీటింగ్ ఏర్పాటుకు కాస్త ఇబ్బంది ఉంటుంది. అలాంటప్పుడు ఫోల్డబుల్ కుర్చీలు, టేబుళ్లను సెట్ చేసుకోవాలి. అనవసరమైన వస్తువులకు బాల్కనీలో చోటు ఇవ్వొద్దు. స్థలం ఎక్కువగా ఉంటే సోఫా ఏర్పాటు చేసుకుని రంగురంగుల దిండ్లు పెట్టుకుంటే రిలాక్స్ కావడానికి పర్‌ఫెక్ట్ ప్లేస్‌గా మారుతుంది. చిన్నక్యాబినెట్ పెట్టుకుంటే స్టోరేజ్ ప్లేస్‌గా ఉపయోగపడుతుంది. అదే సమయంలో కూర్చోవడానికి పనికొస్తుంది.

ఆర్ట్ వర్క్, ఫ్రేమ్స్: బాల్కనీ గోడలకు ఆర్ట్ వర్క్‌ని, ఫ్రేమ్స్‌ని వేలాడదీయడం ద్వారా ఆకర్షణీయంగా కనిపించేలా తీర్చిదిద్దుకోవచ్చు. ఆర్ట్ వర్క్ అందుబాటులో లేకపోతే మొజాయిక్ మిర్రర్స్‌ని పెట్టుకోవచ్చు. బాల్కనీ ఫ్లోరింగ్ మార్చుకోవడం ద్వారా న్యూ లుక్‌ను తీసుకురావచ్చు. గ్రాస్ మ్యాట్ ఏర్పాటు చేస్తే గ్రీనరీ లుక్ వస్తుంది. బాల్కనీ ప్రకృతికి దగ్గరగా ఉన్న అనుభూతిని అందించేలా ఉంటే బాగుంటుంది. లివింగ్‌రూమ్‌లో కన్నా బాల్కనీలో ఎక్కువ సమయం గడపటానికి ఇష్టపడే వారైతే ఒక కాఫీ టేబుల్, కొన్ని కుషన్లు, క్యాండిల్స్‌లు లాంటివి ఏర్పాటు చేసుకోవాలి. ఈ అలంకరణ వైబ్స్‌ని క్రియేట్ చేస్తుంది.

బాల్కనీలో ఏర్పాటు చేసుకునే ఫర్నిచర్ వెదర్‌ప్రూఫ్ అయితే బాగుంటుంది. ఆకాశహర్మ్యాల్లో నివసిస్తున్నట్లయితే బాల్కనీలో నుంచి సిటీ వ్యూ చక్కగా ఉంటుంది. ఇలాంటి వారు బాల్కనీలో గ్లాస్ రెయిలింగ్ ఏర్పాటు చేసుకోవాలి. ఫాల్స్ సీలింగ్ ఏర్పాటు చేసుకుంటే ఫ్యాన్, ఫోకస్ లైట్లు అమర్చుకోవచ్చు. వుడెన్ డిజైన్ ఎంచుకుంటే కాంటెంపరరీ లుక్ వస్తుంది. అభిరుచిని బట్టి వాల్ పెయింటింగ్స్‌ను వేసుకోవచ్చు. వేలాడే ఊయలను అమర్చుకున్నా సింప్లీ సూపర్బ్‌గా ఉంటుంది. స్థలం, అవసరాలను బట్టి ప్లానింగ్‌తో డెకరేట్ చేసుకుంటే సేదతీరడానికి పర్‌ఫెక్ట్ ప్లేస్‌గా ఉంటుంది.

## రోజుకు ఎన్నిసార్లు ఫేస్ వాష్ అప్లై చేయాలి.. తరచుగా అప్లై చేస్తే హానికరమా..



ముఖంలోని మురికిని శుభ్రం చేయడానికి చాలా మంది ఫేస్ వాష్‌ని ఉపయోగిస్తారు. దీంతో ముఖంపై అంటుకున్న మురికి తొలగిపోతుంది. అయితే, ఈ మురికిని శుభ్రం చేయడానికి ఫేస్‌వాష్ ఎంత మంచిది ఫేస్ వాష్ వాడడంలో తప్పు లేదు. అయితే, ఫేస్ వాష్ ఉపయోగించే ముందు, మీ చర్మం రకం మీకు తెలుసా అని నిర్ధారించుకోండి. ఎందుకంటే ఫేస్ వాష్ అనేది ప్రతి చర్మ రకం అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడింది. రోజుకు ఎన్నిసార్లు ఫేస్ వాష్ అప్లై చేయాలి? తరచుగా అప్లై చేస్తే హానికరమా? దీని గురించి పూర్తిగా తెలుసుకుందాం..

అవసరమైనప్పుడు ఫేస్ వాష్ ఉపయోగించండి. అంటే, బయట నుండి ఇంటికి రాగానే ముఖంపై పేరుకుపోయిన మురికిని శుభ్రం చేయడానికి ఫేస్ వాష్ ఉపయోగించవచ్చు. రాత్రిపూట మీ ముఖాన్ని ఫేస్ వాష్‌తో కడగాలి, ఎందుకంటే పేరుకుపోయిన మురికి చర్మాన్ని పొడిగా చేస్తుంది. పొడి చర్మం ఉన్నవారు మాయిశ్చరైజర్ ఫేస్ వాష్‌ను ఎంచుకోండి. అదేవిధంగా, జిడ్డు చర్మం ఉన్న వారు ఫోమ్ ఆధారిత ఫేస్ వాష్‌ను ఉపయోగించండి. రోజుకు రెండు సార్లు ఫేస్ వాష్ వాడితే సరిపోతుంది. తరచుగా అప్లై చేస్తే మీ ముఖం పాడయ్యే ప్రమాదం ఉంది.

చాలా మంది ఫేస్ వాష్ ఉపయోగించకుండా సబ్బుతో ముఖాన్ని కడుక్కుంటుంటారు. అలా చేయడం తప్పు.. దీనికి కారణం ఫేస్‌వాష్ చర్మంలాగా రూపొందించబడింది, కానీ సబ్బు కాదు. అంతేకాకుండా, మీరు మీ ముఖాన్ని సబ్బుతో క్రమం తప్పకుండా కడగడం వల్ల, చర్మం నుండి సహజ తేమ పోతుంది. చర్మం గట్టిపడటం ప్రారంభిస్తుంది.

## రోగనిరోధక శక్తి పెంచే రుచులివే!



ఋతువులు మారే క్రమంలో మన శరీరంపై అనేక రకాల బ్యాక్టీరియాలు దాడి చేస్తూ ఉంటాయి. వీటి దాడులను ఎదుర్కోవటానికి శరీరానికి రోగనిరోధక శక్తి అవసరం. ఈ రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో మనం తినే ఆహారం ప్రధాన పాత్ర పోషిస్తుంది. అలాంటి కొన్ని వంటలు ఎలా చేయాలో మనం తెలుసుకుందాం.

: రోగనిరోధక శక్తి పెంచే రుచులివే!

ఓట్స్ ఫ్రూట్స్ సలాడ్

కావాల్సిన పదార్థాలు:

ఓట్స్- రెండు కప్పులు, దాల్చిన చెక్క పొడి- అర స్పూను, యాపిల్ ముక్కలు- ఒక కప్పు, అరటిపండు ముక్కలు- ఒక కప్పు, ద్రాక్ష పళ్లు- పది, తేనె- రెండు చెంచాలు, గుమ్మడి గింజలు- చెంచా, నీళ్లు- తగినన్ని.

**తయారీ విధానం**

ఓట్స్‌ను ఒక గిన్నెలో తీసుకొని తగినన్ని నీళ్లు పోయాలి. ఆరు నుంచి ఎనిమిది గంటల పాటు నాననివ్వాలి. ఒకవేళ త్వరగా కావాలనుకుంటే మామూలు నీళ్లకు బదులుగా వేడి నీళ్లు పోస్తే... మూడు గంటల్లో నానిపోతాయి.

నానిన ఓట్స్‌లో ముందుగా యాపిల్ ముక్కలు, అరటిపండు ముక్కలు, ద్రాక్ష పళ్లు, తేనె, గుమ్మిడి గింజలు కలపాలి.

ఆ మిశ్రమంపై దాల్చిన చెక్క పొడిని చల్లాలి.

**జాగ్రత్తలు**

ఓట్స్‌లో నీళ్లకు బదులుగా పాలు కూడా పోయవచ్చు. దీని వల్ల రుచి మారుతుంది.

కొందరు ఈ సలాడ్‌ను బాగా పలచగా చేస్తారు. అలాంటప్పుడు ఓట్స్‌లో ఎక్కువ నీళ్లు లేదా పాలు పోయాలి.

గుమ్మిడి గింజలతో పాటుగా పొద్దు తిరుగుడు గింజలు, తులసి గింజలను కూడా కలుపుకోవచ్చు.

**అల్లం తులసీ కిచిడీ**

కావాల్సిన పదార్థాలు:బాగా కడిగిన తులసి ఆకులు- రెండు చెంచాలు, తురిమిన అల్లం ముక్కలు: అర చెంచా, బియ్యం- ఒక కప్పు, పెసరపప్పు- అర కప్పు, నెయ్యి- నాలుగు చెంచాలు, కరివేపాకు- రెండు చెంచాలు, జీలకర్ర- అర స్పూను, పసుపు- చిటికెడు, ఉప్పు- తగినంత, నీళ్లు- తగినన్ని.

తయారీ విధానం

ఒక గిన్నెలో బియ్యం, పెసరపప్పు వేసి బాగా కడగాలి. దానిలో నాలుగు కప్పుల నీళ్లు పోయాలి. తులసి ఆకులు, పసుపు వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని కుక్కర్‌లో నాలుగు విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి.

ఒక మూకుడులో నెయ్యిని వేడి చేయాలి. దీనిలో జీలకర్ర, అల్లం ముక్కలు, కరివేపాకు వేసి వేయించాలి.

అన్నం, పెసరపప్పు మిశ్రమంలో వేయించిన జీలకర్ర, అల్లం ముక్కలు, కరివేపాకుతో పాటుగా ఉప్పు వేసి బాగా కలపాలి.

**జాగ్రత్తలు**

తులసి ఆకులను వేయించకూడదు. అన్నంతో పాటుగా ఉడకనివ్వాలి. దీని వల్ల తులసి ఆకుల్లోని సారం అన్నంలో కలుస్తుంది.

దీని వల్ల రోగనిరోధకశక్తి పెరుగుతుంది.

కిమ్చి స్క్రాంబుల్డ్ ఎగ్స్

**కావాల్సిన పదార్థాలు:**

కిమ్చి తయారీకి: సన్నగా తరిగిన క్యాబేజీ- రెండు కప్పులు, ఉప్పు- తగినంత, కారం- చెంచా, వెల్లుల్లి రెబ్బలు- రెండు, అల్లం ముక్కలు- ఒక చెంచా, పంచదార- రెండు **చెంచాలు**

స్క్రాంబుల్డ్ ఎగ్స్ తయారీకి: కోడిగుడ్లు- రెండు, పాలు- పావుకప్పు, బ్రెడ్ ముక్కలు- పావు కప్పు, ఉల్లిపాయ ముక్కలు- రెండు స్పూన్లు, ఉప్పు- చిటికెడు, నూనె లేదా నెయ్యి- ఒక చెంచా.

కిమ్చి తయారీ విధానం:

సన్నగా తరిగిన క్యాబేజీలో ఉప్పు, కారం, వెల్లుల్లి రెబ్బలు, అల్లం ముక్కలు, పంచదార వేసి బాగా కలపాలి. దీనిని ఫ్రిజ్‌లో పెట్టాలి. బాగా ఊరిన తర్వాత బయటకు తీయాలి.

**స్క్రాంబుల్డ్ ఎగ్స్ తయారీ విధానం**

ఒక గిన్నెలో గుడ్లలోని సొనను బాగా కలపాలి. దీనిలో పాలు వేసి మళ్లీ కలపాలి. తర్వాత బ్రెడ్, ఉల్లిపాయ ముక్కలు, ఉప్పు వేసి మిశ్రమంలా చేయాలి.

ఒక మూకుడులో నూనె లేదా నెయ్యిని వేసి వేడి చేయాలి.

దానిలో ఈ మిశ్రమాన్ని వేయాలి. అది వేడికి దగ్గరపడిన తర్వాత ఒక గరిటెతో చిన్న చిన్న ముక్కలుగా చేయాలి. దానిని ఒక గిన్నెలోకి తీసుకోవాలి.

ఆ గిన్నెలోనే కిమ్చి వేసి కలపాలి.

**జాగ్రత్తలు**

సొనలో పాలు పోస్తే అదనపు రుచి వస్తుంది. పాలు వేయక పోయినా పర్వాలేదు.

## వావ్, హెూమ్ లోన్ వడ్డీ రేట్లను తగ్గించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా... జూన్ 15 నుంచి అమలు



**న్యూఢిల్లీ- నవభూమి:**ఇల్లు కలగానే కాదు, నిజం కావాలంటే అప్పు అవసరమే. అలాంటి అవసరాన్ని తీర్చే వారిలో ముందుంటుంది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. తాజాగా, ఈ ప్రభుత్వ రంగ బ్యాంక్ తమ హెూమ్ లోన్ వడ్డీ రేట్లను తగ్గించనుంది. ఈ మార్పులు జూన్ 15, 2025 నుంచి అమలులోకి రానున్నాయి. తక్కువ వడ్డీతో ఇల్లు కొనాలనుకునే వారి కలలు సాకారం అయ్యే అవకాశం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల ప్రకటించిన పునఃసామర్థ్య రేటు (రెపో రేట్) తగ్గింపును అనుసరించి ఎస్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది.కొత్త మరియు ఉన్న కస్టమర్లకు ప్రయోజనం ఈ నిర్ణయం వల్ల కొత్తగా హెూమ్ లోన్ తీసుకునే వారికి మాత్రమే కాకుండా, ఇప్పటికే రుణం తీసుకున్నవారికి కూడా లాభం కలుగుతుంది. ముఖ్యంగా నెలవారీ చెల్లింపుల భారం కొంత తగ్గుతుంది. తమ ఇంటి కలను నిజం చేసుకోవాలనుకునే వారికి ఇది మంచి అవకాశం.ఇప్పటికే బ్యాంక్ ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్, యూసీఓ బ్యాంక్ వంటివి తమ వడ్డీ రేట్లను తగ్గించాయి. ప్రస్తుతం హెచ్డీఎఫ్సీ, ఐసీఐసీఐ వంటి ప్రైవేట్ బ్యాంకులు మాత్రం తమ రేట్లను ఇంకా తగ్గించలేదు.తాజా వడ్డీ రేట్లు %-% ఎస్బీఐ హెూమ్ లోన్స్ బెంచ్మార్క్ రేటు (ఈబీఎల్ఆర్): 8.65% నుండి 8.15%కి తగ్గింపుహెూమ్ లోన్ వడ్డీ రేటు పరిధి: 7.50% నుండి 8.45% వరకు %-% ఇది రుణ పరిమాణం, క్రెడిట్ స్కోర్ ఆధారంగా మారుతుంది

## నెలాఖరులో అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ పెళ్లి.. వ్యతిరేకిస్తున్న వెనిస్ నగర పౌరులు..!




**అమెరికా-నవభూమి:**ప్రపంచ కుబేరుల్లో ఒకరు, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ త్వరలోనే పెళ్లి పీటలెక్కనున్నారు. మాజీ టీవీ జర్నలిస్ట్ లారెన్ సాంచెజ్‌ను పెళ్లి చేసుకోనున్న విషయం తెలిసిందే. జూన్ చివరి వారంలో పెళ్లికి ముహూర్తం ఫిక్స్ చేసినట్లు సమాచారం. జూన్ నుంచి 24 నుంచి 26 వరకు వెనిస్‌లో వివాహం జరుగున్నట్లు తెలుస్తున్నది. వివాహం తేదీ, వేదికను గోప్యంగా ఉంచినా.. ఇటలీలోని వెనిస్‌లో పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. దాంతో జెఫ్ బెజోస్ పెళ్లి ఏర్పాట్లేనని తేలింది.

కానీ, వెనిస్‌లోని స్థానికులు పెళ్లికి భారీ ఏర్పాట్లు చేస్తుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హై ప్రొఫైల్ వివాహం ఇప్పటికే రద్దీగా, పర్యాటకులు ఇబ్బంది పడుతున్న నగరంలో మరింత రద్దీ పెరుగుతుందని పేర్కొంటున్నారు. ఈ సందర్భంలో స్థానికులు నో స్పేస్ ఫర్ జెబోస్ పేరుతూ నిరసనలు ప్రారంభించారు. శాన్ జార్జియో ద్వీపంలోని చర్చి స్టీపుల్‌పై నో స్పేస్ ఫర్ జెజోస్ అనే బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. లా మిసెరికార్డియా అనే ఈవెంట్ హాల్‌లో వివాహం జరగవచ్చని నిరసన నిర్వాహకురాలు ఫెడెరికా టోనినెల్లో పేర్కొన్నారు.జెబోస్ అక్కడికి చేరుకోలేరంటూ ఆమె హెచ్చరించారు. తాము తమ శవాలతో రోడ్లను.. పడవలు, లైఫ్‌సేవర్స్‌తో కాలువలను దిగ్బందిస్తామన్నారు. మరో నిరసనకారుడు నా హబీ స్టెల్లా ఫే మాట్లాడుతూ.. 10 మిలియన్ డాలర్ల వివాహాన్ని ఆపేందుకు అవకాశం ఉందని.. దాన్ని అడ్డుకోవాల్సిందేనన్నారు. అయితే, వెనిస్‌కు చెందిన ప్రతిపక్ష నేత గియోవన్నీ ఆండ్రియా మార్టిని మాట్లాడుతూ.. ఈ వివాహం వెనిస్ 'డిస్నీఫికేషన్'కు ఉదాహరణ.. ఇది సాధారణ వెనీషియన్లకు ప్రయోజనం చేకూర్చదన్నారు. అసౌకర్యం కలుగుతుందన్నారు. తీవ్రమవుతున్న నిరసనల మధ్య, వెనిస్ మేయర్ లుయిగి బ్రుగ్నారో బెజోస్‌కు మద్దతుగా నిలిచారు.నిరసనలు సిగ్గుచేటుగా అభివర్ణించారు. ఈ వివాహం నగరానికి ఎలాంటి హాని ఉండదన్నారు. 200 మంది అతిథులను మాత్రమే ఆహ్వానిస్తారని, కాబట్టి నగర వ్యవస్థపై ఎలాంటి ప్రభావం ఉండదని ఆయన అన్నారు. జెఫ్ బెజోస్ 1993లో మెకెంజీ స్కాట్‌ను వివాహం చేసుకున్నారు. దాదాపు 25 సంవత్సరాల వైవాహిక జీవితానికి ముగింపు పలికారు. 2019లో విడాకులు తీసుకొని విడిపోయారు. బెజోస్, మెకెంజీకి నలుగురు పిల్లలు ఉన్నారు. బెజోస్ లారెన్ సాంచెజ్‌ను వివాహం చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. వెనిస్‌లో జరగనున్న ఈ గ్రాండ్ వివాహానికి భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి.

## ఐటీసీ చేతికి శ్రేష్ట నేచురల్




**న్యూఢిల్లీ-నవభూమి:** పలు వ్యాపారాలు నిర్వహిస్తున్న ఐటీసీ.. 24 మంత్రా ఆర్గానిక్ బ్రాండ్‌కు చెందిన శ్రేష్ట నేచురల్ బయోప్రొడక్ట్‌ను హస్తగతం చేసుకున్నది. పూర్తిగా నగదు రూపంలో జరిగిన ఈ ఒప్పందం విలువ రూ.472.50 కోట్లుగా నిర్ణయించింది. అత్యధిక వృద్ధిని నమోదు చేసుకుంటున్న ఆర్గానిక్ ఫుడ్ ప్రొడక్ట్ విభాగాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ ఒప్పందం ఐటీసీకి దన్నుగా నిలువనున్నది. ఎస్ఎన్‌బీపీఎల్‌లో 100 శాతం వాటాను శుక్రవారం కొనుగోలు చేసినట్టు సంస్థ బీఎస్ఈకి సమాచారం ఇచ్చింది.

భారత్‌తోపాటు విదేశాల్లో ఆర్గానిక్ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని రెండు నెలల క్రితమే శ్రేష్టలో మెజార్టీ వాటాను కొనుగోలు చేస్తున్నట్లు ఐటీసీ ప్రకటించింది. దీనికి అనుగుణంగా ఈ వాటాను 100 శాతానికి పెంచుకున్నది. ప్రస్తుతం ఎస్ఎన్‌బీపీఎల్..100 రకాల ఆర్గానిక్ ఉత్పత్తులు, బ్రాండెడ్ కిరాణా సామాగ్రి, సుగంధ ద్రవ్యాలు, మసాల దినుసులు, వంటనూనెలు, పానీయాలు, ఇతర వస్తువులను విక్రయిస్తున్నది. 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను శ్రేష్ట రూ.306.1 కోట్ల ఆదాయాన్ని గడించింది. 27 వేల మంది రైతులు, 1.4 లక్షల ఎకరాల సర్టిఫైడ్ ఆర్గానిక్ భూమి, 10 రాష్ట్రాల్లో 71 క్లస్టర్లను కలిగివున్నది సంస్థ.

స్పైస్‌జెట్ లాభం మూడింతలు చౌక విమానయాన సంస్థ స్పైస్‌జెట్ అంచనాలకుమించి రాణించింది. మార్చితో ముగిసిన మూడునెలల కాలానికిగాను సంస్థ రూ.324.87 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.119 కోట్ల లాభంతో పోలిస్తే మూడింతల వరకు అధికమైంది.

## స్పైస్‌జెట్ లాభం మూడింతలు



**ముంబై-నవభూమి:** చౌక విమానయాన సంస్థ స్పైస్‌జెట్ అంచనాలకుమించి రాణించింది. మార్చితో ముగిసిన మూడునెలల కాలానికిగాను సంస్థ రూ.324.87 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.119 కోట్ల లాభంతో పోలిస్తే మూడింతల వరకు అధికమైంది.

కానీ, ఆదాయం మాత్రం ఏడాది ప్రాతిపదికన 16 శాతం తగ్గి రూ.1,446.37 కోట్లకు పరిమితమైంది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో సంస్థ రూ.1,719.3 కోట్ల ఆదాయాన్ని గడించింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.5,284 కోట్ల ఆదాయంపై రూ.580.74 కోట్ల లాభాన్ని గడించింది.

# రూ.లక్ష పెట్టుబడి..నాలుగేళ్లలో 16 లక్షల లాభం, ఎలాగో తెలుసా



**న్యూఢిల్లీ-నవభూమి:**మీరు ఎప్పుడైనా మల్టీ బ్యాగర్ స్టాక్ గురించి విన్నారా. ఇది ఓ సాధారణ స్టాక్ కాకుండా, పెట్టుబడిపై అనేక రెట్ల లాభాన్ని అందించే మాయాజాలం లాంటిది. దీనిపై పెట్టుబడి చిన్నదైనా కూడా భవిష్యత్తులో పెద్ద లాభాలను అందిస్తుంది. ఒక సాధారణ వ్యక్తిని కూడా లక్షాధికారిగా మార్చగల శక్తి వీటికి ఉంటుంది. ఇక్కడ పదమ్ కాటన్ యార్న్స్ లిమిటెడ్ స్టాక్ విషయంలో అలాగే జరిగింది. ఆగస్టు 5, 2021న పదమ్ కాటన్ యార్న్స్ లిమిటెడ్ షేర్ ధర కేవలం రూ.2.49 వద్ద ఉంది. కానీ నాలుగేళ్ల తర్వాత, 2025 జూన్ 15 నాటికి, ఈ కంపెనీ షేర్ ధర రూ.42.50కి చేరుకుంది.నాలుగేళ్లలోనే..ఈ అద్భుతమైన పెరుగుదల 1178 శాతం రాబడిని సూచిస్తుంది. దీంతో ఈ కంపెనీలో పెట్టుబడి చేసిన ఇన్వెస్టర్ల సంపద భారీగా పెరిగింది. ఈ కంపెనీ షేర్లలో లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టిన వారు, ఆ రోజుల్లో సుమారు 40,000 షేర్లు కొనుగోలు చేసి ఉంటే, ఇప్పుడు వారి పెట్టుబడి విలువ దాదాపు రూ.17 లక్షలకు చేరుకుంది. ఉదాహరణకు, ఒక ఇన్వెస్టర్ 2021లో రూ.1,00,000 పెట్టుబడి పెట్టి, సుమారు 40,000 షేర్లు కొనుగోలు చేసి ఉంటే, ఆ షేర్ల విలువ ఇప్పుడు రూ.17,00,000 (40,000 షేర్లు x రూ.42.50)కి చేరుకుంది. ఇది దీర్ఘకాలిక పెట్టుబడుల శక్తి, సరైన కంపెనీలలో పెట్టుబడి పెట్టడం ప్రాముఖ్యతను స్పష్టంగా చూపిస్తుంది.

పదమ్ కాటన్ యార్న్స్ లిమిటెడ్

పదమ్ కాటన్ యార్న్స్ లిమిటెడ్, భారతదేశంలోని టెక్స్‌టైల్ రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న సంస్థ (%ఎబశ్రీఅఘెష్ఠస్రవతీ ర్శీఏఎం ×అఎఱు%). కాటన్ యార్న్ తయారీ, సరఫరాలో మంచి స్థానాన్ని కలిగి ఉంది. ఈ కంపెనీ దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తూ, టెక్స్‌టైల్ రంగంలో తన పట్టును బలోపేతం చేసుకుంది. గత కొన్నేళ్లుగా, ఈ సంస్థ సమర్థవంతమైన నిర్వహణ, వ్యూహాత్మక విస్తరణ, మార్కెట్ డిమాండ్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం ద్వారా గణనీయమైన వృద్ధిని సాధించింది.

**ఈ విజయానికి కారణాలు**

పదమ్ కాటన్ యార్న్స్ లిమిటెడ్ కంపెనీ షేర్ అద్భుతమైన వృద్ధి వెనుక అనేక కీలక కారణాలు ఉన్నాయి. భారతదేశంలో టెక్స్‌టైల్ రంగం గత కొన్నేళ్లుగా గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో నాణ్యమైన కాటన్ యార్న్‌కు డిమాండ్ పెరగడం ఈ కంపెనీకి కలిసొచ్చింది. కంపెనీ నిర్వహణ బృందం మార్కెట్ ఒడిదొడుకులను సమర్థవంతంగా ఎదుర్కొని, వ్యాపార విస్తరణ, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంది. భారతదేశం టెక్స్‌టైల్ ఎగుమతులలో ముందుండటం వల్ల పదమ్ కాటన్ యార్న్స్ లిమిటెడ్ అంతర్జాతీయ మార్కెట్లలో తన స్థానాన్ని బలోపేతం చేసుకుంది.

## వచ్చే వారంలో 6 కొత్త కంపెనీల ఐపీఓ, మరో 5 కంపెనీల ఎంట్రీ..




**న్యూఢిల్లీ-నవభూమి:**దేశీయ స్టాక్ మార్కెట్లో ఐపీఓల పండుగ వచ్చింది. జూన్ 16 నుంచి ప్రారంభమయ్యే వారంలో మార్కెట్ చాలా చురుగ్గా కొనసాగనుంది. ఎందుకంటే ఈసారి కొత్తగా ఆరు ఐపీఓలతోపాటు మరో ఐదు కంపెనీలు కూడా మార్కెట్లోకి రానున్నాయి. ఆ విశేషాలేంటో ఇప్పుడు చూద్దాం.

జూన్ 16 నుంచి ప్రారంభమయ్యే వారంలో కొత్తగా ప్రారంభమయ్యే ఐపీఓలు:

సమే ప్రాజెక్ట్ సర్వీసెస్ ఐపీఓ:

రూ. 14.69 కోట్ల ఈ ఇష్యూ జూన్ 16న ప్రారంభమై, జూన్ 18న ముగుస్తుంది. ఈ కంపెనీ షేర్లను జూన్ 23న ఎన్ఎస్ఈ ఎస్ఎంఈలో లిస్ట్ చేయనున్నారు. ఒక్కో షేరుకు రూ. 32%-%34 ధర, 4000 షేర్ల లాట్‌లో బిడ్ చేయవచ్చు.

పాటిల్ ఆటోమేషన్ ఐపీఓ:

రూ. 69.61 కోట్ల ఈ ఇష్యూ జూన్ 16న ప్రారంభమై, జూన్ 18న ముగుస్తుంది. ధరల శ్రేణి ఒక్కో షేరుకు రూ. 114%-%120. లాట్ సైజు: 1200 షేర్లు. కేటాయింపు జూన్ 19న, లిస్టింగ్ జూన్ 23న ఎన్ఎస్ఈ ఎస్ఎంఈలో.

ఎప్పల్టోన్ ఇంజనీర్స్ ఐపీఓ:

జూన్ 17%-%19 మధ్య షేరుకు రూ. 125%-%128 ధరతో బిడ్ చేయవచ్చు. మొత్తం రూ. 43.96 కోట్లు సేకరించాలనుకుంటోంది. లాట్ సైజు: 1000 షేర్లు. కేటాయింపు జూన్ 20న, లిస్టింగ్ జూన్ 24న ఎన్ఎస్ఈ ఎస్ఎంఈలో.

అరిసిన్ఫ్రా సొల్యూషన్స్ ఐపీఓ:

జూన్ 18న ప్రారంభమై, జూన్ 20న ముగుస్తుంది. రూ. 499.60 కోట్లు సేకరించనుంది. ధర రూ. 210%-%222, లాట్ సైజు: 67 షేర్లు. కేటాయింపు జూన్ 23న, లిస్టింగ్ జూన్ 25న బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో.

ఇన్‌ఫ్లక్స్ హెల్త్‌టెక్ ఐపీఓ:

జూన్ 18%-%20 మధ్య జరగుతుంది. మొత్తం ఇష్యూ విలువ రూ. 58.57 కోట్లు. ధర రూ. 91%-%96, లాట్ సైజు: 1200 షేర్లు. కేటాయింపు జూన్ 23న, లిస్టింగ్ జూన్ 25న ఎన్ఎస్ఈ ఎస్ఎంఈలో.

మాయాషీల్ వెంచర్స్ ఐపీఓ:

రూ. 27.28 కోట్ల పరిమాణంతో జూన్ 20న ప్రారంభమై, జూన్ 24న ముగుస్తుంది. ధర రూ. 44%-%47, లాట్ సైజు: 3000 షేర్లు. కేటాయింపు జూన్ 25న, లిస్టింగ్ జూన్ 27న ఎన్ఎస్ఈ ఎస్ఎంఈలో.

లిస్టింగ్ కానున్న కంపెనీలు:

సచీరోమ్: జూన్ 16 - ఎన్ఎస్ఈ ఎస్ఎంఈ


జైనిక్ పవర్ అండ్ కేబుల్స్: జూన్ 17 - ఎన్ఎస్ఈ ఎస్ఎంఈ

మోనోలిథిష్ ఇండియా: జూన్ 19 -ఎన్ఎస్ఈ ఎస్ఎంఈ

అటెన్ పేపర్స్ - ఫోమ్: జూన్ 20 - బీఎస్ఈ ఎస్ఎంఈ

ఓస్వాల్ పంప్స్: జూన్ 20 - బీఎస్ఈ, ఎన్ఎస్ఈ (మెయిన్ బోర్డ్)

## పసిడి ప్రియులకు అలర్ట్.. స్థిరంగా బంగారం, వెండి ధరలు



**న్యూఢిల్లీ-నవభూమి:**బంగారం ధరలకు మరో సారి రెక్కలు వచ్చాయి. తగ్గుతోంది కదా అని సంతోషపడేలోపు.. ఊహించని షాక్ ఇచ్చాయి. స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం ధర మళ్లీ లక్ష దాటింది. పది రోజుల క్రితం 96 నుంచి 97 వేల రూపాయల మధ్య ట్రేడ్ అయింది. రెండు, మూడు రోజుల్లో సీన్ మొత్తం మారిపోయింది. ఒక్కసారిగాపైకి ఎగబాకింది. బంగారం కొనాలనుకునే వారికి మళ్లీ కష్టాలు మొదలయ్యాయి. 22 క్యారెట్ల బంగారం కూడా 90 వేల రూపాయల పైన ట్రేడ్ అవుతోంది. ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది.

హైదరాబాద్‌లో బంగారం ధరలు ఇలా..భాగ్య నగరంలో నిన్న 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 93,200 రూపాయల దగ్గర..10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,01,680 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 76,260 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. ఇక, ఈ రోజు బంగారం ధరలు పెరగలేదు.. తగ్గలేదు. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 1,01,680 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 93,200 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర .. 76,260 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది.

నగరంలో వెండి ధరలు ..నెల రోజుల క్రితం వరకు బంగారం ధరలతో సంబంధం లేకుండా వెండి ధరలు ప్రతీ రోజు ఎంతో కొంత తగ్గుతూ వచ్చాయి. కానీ, గత 10 రోజుల నుంచి వెండి ధరలు కూడా అనుకోని షాక్ ఇస్తున్నాయి. పెరుగుతూ పోతున్నాయి. నిన్న హైదరాబాద్ నగరంలో 100 గ్రాముల వెండి ధర 12,000 దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,20,000 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు వెండి ధరలు పెరగలేదు. తగ్గలేదు. 100 గ్రాముల వెండి ధర నేడు 12,000 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ వెండి ధర 1,20,000 దగ్గర ట్రేడ్ అవుతోంది.

# ఎలక్ట్రిక్ కారు కొనాలా?




**న్యూఢిల్లీ-నవభూమి:**పస్తుతం ఎలక్ట్రిక్ కార్లకు మంచి ఆదరణ లభిస్తోంది. పెట్రోల్, డీజిల్ కార్లను పక్కన పెట్టి విద్యుత్ కార్లను కొనుగోలు చేస్తున్నారు. దీంతో భారత మార్కెట్లోకి చాలా కంపెనీలు ఎలక్ట్రిక్ కార్లను లాంచ్ చేశాయి. ఈ క్రమంలోనే మల్టీనేషనల్ కంపెనీ ఎంజీ మోటార్ సైతం భారత్ మార్కెట్లోకి వివిధ ఎలక్ట్రిక్ కార్ల మోడళ్లను తీసుకొచ్చింది. ఈ సంస్థ కార్లకు మంచి ఆదరణ సైతం లభిస్తోంది. అయితే ధర కాస్త ఎక్కువగా ఉంటుందని చెప్పవచ్చు. అయితే, ఇప్పుడు ఎంజీ మోటార్ సంస్థ ఓ బంపర్ ఆఫర్ ప్రకటించింది. ఈవీ కార్లపై భారీ డిస్కౌంట్ ప్రకటించింది. గరిష్ఠంగా రూ.4.40 లక్షల వరకు తగ్గింపు అందిస్తోంది.

5 లక్షల కి.మీ., 24 ఏళ్లు.. కొడుకు కోసం ఓ తండ్రి అసాధారణ పోరాటం.. అదీ నాన్నంటే..! భారత మార్కెట్లోకి ప్రవేశించి ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వివిధ కారు మోడళ్లపై ప్రత్యేక డిస్కౌంట్ ఆఫర్ ప్రకటించింది. తమ తొలి ఎలక్ట్రిక్ వాహనం జెడ్ఎస్ కారుపై ఏకంగా రూ.4 .40 లక్షలు డిస్కౌంట్ ప్రకటించింది. అయితే, ఇది పరిమిత కాలం ఆఫర్ మాత్రమేనని తెలిపింది. ఆఫర్ ముగిసేలోపు బుక్ చేసుకున్న వారికి మాత్రమే ఈ తగ్గింపు లభిస్తుంది. అలాగే వివిధ మోడళ్లపై రూ.13 వేల నుంచి రూ.4 లక్షల వరకు రాయితీ ఇస్తోంది ఆ లిస్ట్ ఇప్పుడు చూద్దాం.జెడ్ ఎస్ ఎస్‌యూవీ ఎగ్జిక్యూటివ్ వేరియంట్ పై రూ.13 వేల రాయితీ ఇస్తోంది. దీంతో ఈ కారు ధర రూ.16.88 లక్షలు (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.16.75 లక్షలకు తగ్గింది.

ఎక్సైట్ ప్రో వేరియంట్ కారుపై రూ.48 వేలు తగ్గించింది. దీంతో ఈ కారు ధర రూ.18.97 లక్షలు (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.18.49 లక్షలకు తగ్గింది.

ఎక్స్ క్లూజివ్ ప్లస్ వేరియంట్ కారుపై రూ.4.15 వేల వరకు రాయితీ ఇస్తోంది. దీంతో రూ.23.94 లక్షలు ఉన్న ఈ కారును రూ.19.49 లక్షలకే కొనుగోలు చేయవచ్చు.

టాప్ ఎండ్ ఎసెన్స్ వేరియంట్ కారుపై అత్యధిక డిస్కౌంట్ ఇస్తోంది. ఈ కారు ధర రూ.24.93 లక్షలుగా ఉండగా ఆఫర్‌లో రూ.20.49 లక్షలకే అందిస్తోంది. అంటే ఈ కారుపై ఏకంగా రూ.4.44 లక్షలు తగ్గింపు లభిస్తుంది.ఎంజీ మోటార్ కంపెనీ భారత్ మార్కెట్లోకి తొలిసారి ఎంజీ జెడ్ ఎస్ మోడల్‌ను లాంచ్ చేసింది. టాటా కర్వ్ ఈవీ, హ్యుందాయ్ క్రెటా ఎలక్ట్రిక్, మహీంద్రా బీఈ6 వంటి కార్లకు పోటీగా భారత్ మార్కెట్లోకి తెచ్చింది. ఈ కారులో 50.3 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఉంటుంది. సింగ్ ఛార్జింగ్ తో 461 కిలోమీటర్లు మేర వెళ్తుంది.

## స్టాక్ మార్కెట్లో అణు కంపం

**ముంబై-నవభూమి:** ఇరాన్ అణు కేంద్రాలు, సైనిక స్థావరాలప్కై ఇజ్రాయెల్ దాడుల ప్రకంపనలు ప్రపంచ మార్కెట్లతోపాటు దలాల్‌స్ట్రీట్‌నూ తాకాయి. దాంతో ఈ వారాంతం ట్రేడింగ్ మన సూచీలకు బ్లాక్ ఫ్రైడేగా పరిణమించింది. ఆరంభ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 1,337.39 పాయింట్లు పతనమై 80,354.59 వద్ద ఇంట్రాడే కనిష్ఠాన్ని నమోదు చేసింది. ఆ తర్వాత క్రమంగా కోలుకున్న సూచీ చివరికి 573.38 పాయింట్ల నష్టంతో 81,118.60 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 169.60 పాయింట్లు కోల్పోయి 24,718.60 వద్ద ముగిసింది. సూచీలు నష్టపోవడం వరుసగా ఇది రెండో రోజు. ఫలితంగా రెండు రోజుల్లో బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.8.35 లక్షల కోట్లకు పైగా తగ్గి రూ.447.21 లక్షల కోట్లకు (5.19 లక్షల కోట్ల డాలర్లు) పడిపోయింది. సెన్సెక్స్‌లోని 30 కంపెనీల్లో 26 నష్టపోయాయి. అదానీ పోర్ట్స్ షేరు 2.71 శాతం క్షీణించి సూచీ టాప్ లూజర్‌గా మిగిలింది. బీఎస్ఈ స్మాల్, మిడ్‌క్యాప్ సూచీలు 0.32 శాతం వరకు నష్టపోయాయి.విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు (ఎఫ్ఐఐ) మన మార్కెట్ నుంచి గురువారం నికరంగా రూ.3,831.42 కోట్ల పెట్టుబడులను ఉపసంహించుకున్నారు. వారాంతం ట్రేడింగ్‌లో మరో రూ.1,263.52 కోట్ల నికర విక్రయాలు జరిపారు.

## వ్యక్తిగత రుణం తీసుకుంటున్నారా

**న్యూఢిల్లీ-నవభూమి:**ప్రస్తుత ప్రపంచంలో ఎక్కువ మంది అప్పుల అప్పారావులే. ఖర్చులు ఆదాయాన్ని మించిపోయినప్పుడు ఎవరైనా అప్పులు చేయక తప్పదు. ఆరోగ్య బీమా లేకుండా ఆరోగ్యం దెబ్బతిన్నప్పుడు, ఇంటి రిపేర్లు, లేదా ఇతర అత్యవసర ఖర్చుల కోసం అప్పులు చేయక తప్పదు. ఈ రోజుల్లో చేబదులు ఇచ్చే వాళ్లు తక్కువ. అప్పుడు వ్యక్తిగత రుణాలే గతి.బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల (ఎన్‌బీఎఫసీ) నుంచి వ్యక్తిగత (పర్సనల్) రుణాలు తీసుకునే వారి సంఖ్య రోజురోజుకీ పెరిగి పోతోంది. కొద్దిగా రిస్క్ ఉన్నా వడ్డీ రేటు కొద్దిగా ఎక్కువగా ఉండడంతో బ్యాంకులు, ఎన్‌బీఎఫసీలు కూడా ఈ రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. ప్రస్తుతం బ్యాంకు రుణాల్లో దాదాపు 36 శాతం ఈ రుణాలే. దీన్ని బట్టి బ్యాంకులు కూడా ఈ రుణాలపై ఎంత ఆసక్తితో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. కాకపోతే కొన్ని అర్హతలకు లోబడి మాత్రమే బ్యాంకులు, ఎన్‌బీఎఫసీలు ఈ రుణాలు ఇస్తాయి. ఆ అర్హతలు ఏమిటో తెలుసుకుందాం.రుణ అర్హతలు: వ్యక్తిగత రుణాల మంజూరుకు ప్రతి బ్యాంకు, ఎన్‌బీఎఫసీ కొన్ని నిబంధనలు పాటిస్తుంది. ఈ అర్హతలు ఆయా సంస్థలను బట్టి వేరు వేరుగా ఉంటాయి. అయితే అన్ని సంస్థలు రుణం తీసుకునే వ్యక్తి కనీస ఆదాయం, క్రెడిట్ స్కోరు, వయసు, చేస్తున్న ఉద్యోగం, తీసుకునే రుణాన్ని ఎంత కాలంలో చెల్లిస్తాడు? అనే విషయాలను తప్పనిసరిగా చూస్తాయి. పై విషయాల ఆదారంగా వ్యక్తిగత రుణం తీసుకున్న వ్యకికి ఎంత రుణం మంజూరు చేయవచ్చు? ఆ రుణం తీసుకున్న వ్యక్తి ఆ రుణాన్ని సకాలంలో తిరిగి చెల్లించగలడా? లేదా? అనే అంశంపై బ్యాంకులు ఒక అవగాహనకు వస్తాయి. ప్రస్తుతం చాలా బ్యాంకులు, ఎన్‌బీఎఫసీలు ఈ రుణాల మంజూరు ప్రక్రియను ఆన్‌లైన్ చేశాయి. ఆయా బ్యాంకుల వెబ్‌సైట్‌లోకి వెళ్లి మీ కేవైసీ వివరాలు, కావాల్సిన ఈఎంఐ ప్లాన్ ఎంటర్ చేస్తే వ్యక్తిగత రుణ మంజూరుకు మీకు అర్హత ఉన్నదీ, లేనిదీ బ్యాంకులు వీలైనంత త్వరగా తెలియజేస్తాయి. ఈ రుణాల కనీస వడ్డీ 10.5 శాతం నుంచి ప్రారంభమవుతుంది.

ప్రధాన అర్హతలు:21 నుంచి 50 సంవత్సరాల మధ్య వయస్కులై ఉండాలి.కనీస క్రెడిట్ స్కోర్ 700 పైన ఉండాలి

ఉంటున్న నగరాన్ని బట్టి కనీస నెలవారీ ఆదాయం

ఎన్నాళ్ల నుంచి ఆయా సంస్థల్లో పని చేస్తున్నారు

స్వయం ఉపాధా లేక ఉద్యోగమా?ఇతర రుణాల చెల్లింపు భారమేమైనా ఉందా లేదా అనే అంశంతెలుసుకోవడం ఎలా?వ్యక్తిగత రుణాలకు మనకు అర్హత ఉందా? లేదా? అనే విషయం తెలుసుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. ఇందుకు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో అనేక ఫ్రీ టూల్స్ ఉన్నాయి. ఆ వెబ్‌సైట్లలోకి లాగిన్ అయి మీ వయసు, ఆదాయం, ఉద్యోగం, ఇప్పటికే ఉన్న అప్పుల వంటి వివరాలు నమోదు చేస్తే చాలు. మీరు ఎంత వ్యక్తిగత రుణానికి అర్హులో వెంటనే తెలిసిపోతుంది.

## క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తిలో భారీ మెరుగుదల

### ఫ్యూచర్ మిడ్‌క్యాప్ యులిప్ ఫండ్ - ఐదు సంవత్సరాలలో 33 శాతం సీఏజీఆర్

**ముంబై-నవభూమి:**ఫ్యూచర్ జనరలి ఇండియా లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ 2024-25 ఆర్థిక సంవత్సరానికి తన వ్యాపార, ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. 2023-24లో మొత్తం వ్యాపార ప్రీమియంగా రూ. ఆరు వందల తొమ్మిది కోట్లు నమోదు చేసిన సంస్థ, 2024-25లో అది రెట్టింపై రూ. ఒకటి వేలు ఒక వంద తొంభై రెండు కోట్లకు చేరుకుంది.వాటిలో వ్యక్తిగత కొత్త వ్యాపార ప్రీమియం 2023-24లో రూ. మూడు వందల తొంభై ఎనిమిది కోట్లు కాగా, 2024-25లో పది తొమ్మిది శాతం వృద్ధితో రూ. నాలుగు వందల డెబ్బై ఆరు కోట్లకు చేరుకుంది. గ్రూప్ కొత్త వ్యాపార ప్రీమియం రూ. రెండు వందల పదకొండు కోట్ల నుంచి రూ. ఏడు వందల పదహారు కోట్లకు దూసుకెళ్లింది ు అంటే రెండువందల నలభై శాతం పెరిగింది.

కంపెనీ స్థూల వ్రాతపూర్వక ప్రీమియం రూ. రెండు వేలు ఐదు వందల పదకొండు కోట్ల నుంచి రూ. రెండు వేలు అయిదు వందల పదకొండు కోట్లకు పెరిగింది ు అంటే ముప్పై తొమ్మిది శాతం వృద్ధి. బ్రేక్ఈవెన్‌కు సమీపంగా చేరిన సంస్థ, 2024-25లో కేవలం రూ. ఆరు దశాంశ నాలుగు కోట్ల నష్టాన్ని మాత్రమే నివేదించింది. ఇదే గడిచిన సంవత్సరం రూ. ఒకటి వంద పదమూడు దశాంశ తొమ్మిది కోట్లు ఉండేది అంటే తొంభై నాలుగు శాతం తగ్గుదల.

అంతేకాకుండా, పాలసీదారుల సంతృప్తి ఆర్థిక భద్రత పట్ల నిబద్ధతను బలోపేతం చేస్తూ, వ్యక్తిగత వ్యాపారం క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి 96.08 శాతం నుంచి 98.08 శాతానికి పెరిగింది. గ్రూప్ వ్యాపారం నిష్పత్తి కూడా 99.18 శాతం నుంచి 99.78 శాతానికి పెరిగింది.రిన్యూవల్ ప్రీమియంలు సంవత్సరానికి పది శాతం వృద్ధితో రూ. ఒకటి వేలు మూడు వందల పదమూడు కోట్ల నుంచి రూ. ఒకటి వేలు మూడు వందల పదినాలు కోట్లకు చేరుకున్నాయి ు ఇది కంపెనీ పాలసీదారుల నిలుపుదల బలాన్ని సూచిస్తుంది.2024%-%25లో సంస్థ యాజమాన్యంలో ఉన్న ఆస్తుల మొత్తం విలువ (ఏ యు ఎం) రూ. ఎనిమిది వేలు ఏడువందల ఎనభై నాలుగు కోట్లకు పెరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో ఇది రూ. ఏడువందల తొమ్మిది వందల యాభై ఎనిమిది కోట్లు మాత్రమే.ఫ్యూచర్ మిడ్‌క్యాప్ ఫండ్ అనే ఫ్లాగ్‌షిప్ ఈక్విటీ యులిప్ ఫండ్ గత ఐదేళ్లలో ముప్పై మూడు శాతం సంవత్సరానుసారం సమగ్ర వృద్ధి (సీ ఏ జీ ఆర్) సాధించి, మార్నింగ్‌స్టార్ సంస్థ నుండి నాలుగు నక్షత్రాల రేటింగ్‌ను పొందింది. 2018 నవంబర్‌లో ప్రారంభమైనప్పటి నుంచి, ఈ ఫండ్ తన బెంచ్‌మార్క్‌ను రెండు దశాంశ తొమ్మిది శాతం అధిగమించింది.

